కొరవడిన నిఘా..!

- రెచ్చిపోతున్న అక్రమార్కులు
- పక్కదారి పడుతున్న పేదల బియ్యం, కిరోసిన్
- ఇల్లెందు నుంచి వివిధ ప్రాంతాలకు అడ్డదారుల్లో రవాణా

11



ఇల్లెందు పోలీసులు స్వాధీనం చేసుకున్న బియ్యం లారీ(ఫైల్)

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
భద్రాద్రి
కొత్తగూడెం
16
శుక్రవారం 11 ఆగస్టు 2017



ప్రక్షాళనకు సమాయత్తం



- రెవెన్యూ గ్రామాల వారీగా సమగ్ర భూసర్వేకు కసరత్తు
- ఒక్కో రెవెన్యూ అధికారికి మూడేసి గ్రామాల బాధ్యత
- జిల్లాలో 165మంది అధికారులతో ప్రక్రియ
- పూర్తయితే 'నకిలీ'లకు చెక్ పడినట్టేనా..?
- క్రయవిక్రయాలపై ప్రభావం పడుతుందని ఏజెన్సీ రైతుల్లో ఆందోళన



ఎన్నో ఏళ్లుగా వీడని 'రెవెన్యూ' చిక్కుముడులను విప్పేదిశగా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. గ్రామాల్లో జటిలంగా మారిన భూ సమస్యలకు భూ సమగ్ర సర్వేతో శాశ్వత పరిష్కారం చూపేలా అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా ఒక్కో రెవెన్యూ అధికారికి మూడు గ్రామాల్లో సర్వే బాధ్యతలు అప్పగించేలా ప్రణాళికలు రూపొందిస్తోంది. మొత్తంగా జిల్లాలో 165మంది అధికారులతో ఈ ప్రక్రియను పూర్తి చేయాలని భావిస్తోంది. ఈ సర్వే పూర్తయితే నకిలీ పాస్‌పుస్తకాలు, పహాణీల మాయాజాలానికి చరమగీతం పాడొచ్చని అధికారులు పేర్కొంటున్నారు. అయితే ఈ సర్వేతో పూర్తి ఏజెన్సీ ప్రాంతమైన తమ జిల్లాలో భూముల క్రయవిక్రయాలకు ఇబ్బందులు ఎదురవుతాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

-ఆంధ్రజ్యోతి, కొత్తగూడెం

11

ఆళ్లపల్లిలోనూ నకిలీలలు

నకిలీ పాస్‌పుస్తకాలతో రుణాలు

ఆర్డీవో సంతకం ఫోర్జరీ! 3

విచారణలో జాప్యం వద్దు



నేర సమీక్షలో మాట్లాడుతున్న ఎస్పీ అంబర్ కిషోర్ ఝా

- పెండింగ్ కేసులను త్వరితగతిన ఛేదించండి
- పోలీసు వ్యవస్థపై నమ్మకం మరింత పెరిగేలా పనిచేయాలి
- నేర సమీక్షలో ఎస్పీ అంబర్ కిషోర్ ఝా

3

సామాజిక తెలంగాణ కోసం ఉద్యమిస్తాం

- ప్రజాయుద్ధనౌక గద్దర్
- ఖమ్మంలో టీ మాస్ ఫోరం సదస్సు
- పాల్గొన్న రాష్ట్ర నేతలు విమలక్క తమ్మినేని వీరభద్రం

16



సదస్సులో ప్రసంగిస్తున్న గద్దర్



'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన వరుస కథనాలు

గోదావరి కాలుష్యంపై..

సమగ్ర నివేదిక ఇవ్వండి

పీసీబీ ఈఈకి కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు ఆదేశం

11

ఆంధ్రజ్యోతి కథనాలకు స్పందన



పవిత్ర ఘటంతో ప్రారంభమయ్యే బోనం



ఖమ్మం సాంస్కృతికం: హిందూ సంప్రదాయంలో పసుపు, కుంకుమలకు సమాన ప్రాధాన్యం ఉంది. అమ్మవారికి పసుపు, కుంకుమలు అంటే ఇష్టమని భక్తుల విశ్వాసం. వీటినీ భక్తులకు బండారుగా ఇస్తారు. వాటిని ఒక చోట కలిపి బోనాల పండుగకు వచ్చిన వారందరికీ ఇస్తారు. దీన్ని తిలకంగా భక్తులు పెడతారు. బోనాల పండుగకు శ్రీకారం ఆలయ పూజారి తలకెత్తుకునే బోనంతోనే. పండుగ నాడు ముందుగా ఆలయ పూజారి రాగి బిందె లేదా కొత్త మట్టి కుండకు పసుపు రాసి దానిపై అమ్మవారి కళ్లు, ముక్కు, నోరు తీర్చిదిద్దుతారు. వేప మండలు చుట్టి గ్రామంలో ఊరేగించి ఆలయ ప్రదక్షణ చేసి ఆలయంలో ఉంచుతారు. దీన్ని ఘటం అంటారు. బోనాల పండుగ ముగింపునకు గుర్తుగా ఆ ఘటాన్ని చివరి రోజున నీటిలో నిమజ్జనం చేస్తారు.

జీవో-5తో ప్రమోషన్లలో రిజర్వేషన్



తల్లాడ: జీవోనెంబర్ 5ద్వారా ప్రమోషన్లలో ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్ సౌకర్యం కల్పించబడింది. ఒకే కేడర్‌లోని పోస్టుల సంఖ్య ఐదుకంటే ఎక్కువగా ఉన్నప్పుడు ప్రమోషన్‌లో ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్ వర్తిస్తుంది. సీనియార్టీ పాటించటం వల్ల గానీ సీనియార్టీతో సంబంధం లేకుండా రిజర్వుడ్ రోస్టర్‌పాయింట్ల వద్దకు సర్దుబాటు చేయడం వల్ల గానీ రిజర్వేషన్ శాతం పూర్తయితే ఆతర్వాత ఉన్న పాయింట్లకు రిజర్వేషన్ వర్తించదు. రిజర్వేషన్ శాతం ప్రకారం పోస్టుల సంఖ్యను నిర్ణయించినప్పుడు భాగఫలం 0.5గానీ అంతకు మించిగానీ ఉంటే తదుపరి సంఖ్యకు సవరిస్తారు. దివ్యాంగులకు జీవోనెంబర్ 42ద్వారా ప్రమోషన్లలో రిజర్వేషన్ కల్పిస్తారు. 6, 31, 56 రోస్టర్ పాయింట్లు వర్తిస్తాయి. పై నిబంధనలు వీటికి కూడా వర్తిస్తాయి.

అమ్మా, నాన్న ఆశీర్వాదంతోనే ఉన్నతి

అజ్మీర జగ్గులాల్, మండల పశువైద్యాధికారి
తిరుమలాయపాలెం, ఖమ్మం జిల్లా



ఇంటర్వ్యూ Interview

చిన్నపాటి వ్యవసాయ కుటుంబం. అమ్మానాన్నల ప్రోత్సాహంతోచదువుకున్నా. ఎన్నో ఒడిదొడుకులను ఎదుర్కొని అనేక కష్టాలను అధిగమించాను. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబం కావడంతో ఆటుపోట్లు తప్పలేదు. అయినా తల్లిదండ్రుల ప్రోత్సాహం, అమ్మ ఇచ్చిన ధైర్యంతోనే చదువులో జీవితంలోనూ రాణించానంటూ తన జీవిత విశేషాలను 'ఆంధ్రజ్యోతి'కి వివరించారు. తిరుమలాయపాలెం పశువైద్యాధికారి జగ్గులాల్.

-తిరుమలాయపాలెం

నేనే పెద్దోడిని..

చాలా వెనుకబడిన కుటుంబ మాది. ఖమ్మంజిల్లా ఏన్కూరు మండలం గార్లొడ్డు. నాన్న అజ్మీర సోమ్లా వ్యవసాయ చేస్తుంటారు. అమ్మసోని ఇంటిపనులను చక్కబెట్టేది. ఇద్దరం అన్నదమ్ములం. చెల్లి దేవి. నేనే కుటుంబానికి పెద్ద.

పల్లెలోనే చదువు

బాల్యం అంతా గ్రామంలోనే... సర్కారు బడిలోనే చదివా. ఐదో తరగతి వరకు గార్లొడ్డు, తర్వాత పది వరకు కాకినాడ ఏపీఆర్ఎస్‌డబ్ల్యూఎస్, ఇంటర్ అన్నపురెడ్డిపల్లిలో చదివా. 1998లో బీవీఎస్సీ హైదరాబాదులో పూర్తిచేశా. చదువు కునేందుకు అప్పట్లో అనేక ఇబ్బందులు గురయ్యాను. ఒక పాడిగేదెను, నాలుగు మేకలు అమ్ముకుని కాలేజీ ఫీజు కట్టి చదువు సాగించాను. 2005లో పశువైద్యాధికారిగా వాజేడులో మొదటి పోస్టింగ్ పొందాను. 2005-07వరకు వాజేడు, వెంకటాపురం పశువైద్యాధికారిగా పనిచేశాను. 2011 నుంచి 17వరకు తిరుమలాయపాలెంలో ఉన్నా.

చిన్న కుటుంబం

2007లో ఖమ్మం జిల్లా కారేపల్లికి చెందిన భూక్యా సరిత (ప్రస్తుతం ఏడీ)తో వివాహమైంది. ఇద్దరు పిల్లలున్నారు. ఇంటి పనులను పంచుకుని చేసుకుంటాం. అందులో చాలా ఆనందం ఉంది.

అందరూ ఉద్యోగులే..

ఉద్యోగస్థులమే., తల్లిదండ్రులు కష్టపడి ముగ్గురిని చదివించారు. వారి ప్రోత్సాహంతో ఉన్నతస్థానంలో ఉన్నాం. సోదరుడు గిరిబాబు స్పెషల్‌బెటాలియన్‌లో పనిచేస్తున్నాడు. చెల్లి దేవి కొత్తగూడెం ఏరియా ఆసుపత్రిలో స్టాఫ్‌నర్సుగా పనిచేస్తోంది. అమ్మప్రోత్సాహంతోనే ఇంతటి వాడినయ్యా.



మీరాను అభినందిస్తున్న మాజీ ఎమ్మెల్యే కూనంనేని

కుట్టు మిషన్‌పై చక చకా దుస్తులు కుట్టడమే కాదు.. ఘంటసాల గొంతును అనుకరిస్తూ గానామృతాన్ని పంచడం కూడా మీరాకు తెలుసు. ఆయన గొంతు సవరించుకున్నారంటే పాటల హరివిల్లు విరియాల్సిందే. మహాగాయకుడి పాటలు పాడుతూ శ్రోతలను ఆకట్టుకుంటున్నారు. వృత్తిరీత్యా దర్జీ పనిచేస్తూ దర్జాగా ఆయన పాడే పాటలతో చాలా మంది అభిమానిస్తున్నారు.



ఉత్తమ గాయకుడిగా అవార్డు అందుకుంటున్న మీరా

మీరా నోట ఘంటసాల పాట..

- **టైలరింగ్ వృత్తి.. గీతాలాపన ప్రవృత్తి**
- **శ్రోతలను పరవశింపజేస్తున్న పాల్వంచవాసి**

పాల్వంచ: దశాబ్ద కాలంగా దివంగత గాయకులు ఘంటసాల వెంకటేశ్వరరావు కంఠాన్ని అనుకరిస్తూ పాటలు పాడుతున్నారు పాల్వంచకు చెందిన మీరా. పట్టణంలోని బాపూజీనగర్‌లో నివాసముంటున్న షేక్‌మీరా 2000సంవత్సరం నుంచి ఘంటసాల పాటలు పాడుతూ సంగీత ప్రియులను ఓలలాడిస్తున్నారు. ఘంటసాల కళాసేవా సమితిని స్థాపించి ప్రతీ సంవత్సరం ఘంటసాల జయంతి, వర్ధంతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. జిల్లాస్థాయిలో పాటలపోటీలు నిర్వహిస్తూ కళాకారులను ప్రొత్సహిస్తున్నారు. ఘంటసాల కంఠంనుంచి జాలువారిన అనేక గీతాలను అలవోకగా పాడుతూ ప్రేక్షకుల హృదయాల్లో స్థానం సంపాదించుకున్నారు. మార్కెట్ ఏరియాలోని పోస్టాఫీస్‌రోడ్డులో టైలరింగ్ వృత్తి నిర్వహిస్తూ వచ్చిన దానిలోనే తనకు నచ్చిన కళకు కొంత వెచ్చిస్తుంటారు. చిన్నప్పటి నుంచి పాటలు అంటే ప్రాణంగా భావించే షేక్‌మీరా జిల్లాలోని అనేక ప్రాంతాల్లో నిర్వహించిన పాటల పోటీలకు హాజరై అనేక బహుమతులు సాధించారు. పాల్వంచలో జూనియర్ ఘంటసాలగా గుర్తింపు పొందిన మీరాను 2012వసంవత్సరంలో అప్పటి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సన్మానించారు. ప్రభుత్వం కళాకారులను ప్రోత్సహిస్తామని చెబుతుందని తనలాంటి పేద కళాకారులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని మీరా కోరుతున్నారు.



టైలరింగ్ చేస్తున్న 'ఘంటసాల' మీరా

గజ్జె కడితే..చప్పట్లే..

గిరిజన కళకు జీవం పోస్తున్న ముత్తయ్య
నాలుగు దశాబ్దాలుగా కళాకారుడిగా గుర్తింపు



రాజభటుడి వేషధారణలో..

పాల్వంచ: గని కార్మికుడుగా ప్రస్థానం ప్రారంభించిన గిరిజన కళాకారుడు వంశపార్య కళకు జీవం పోస్తున్నారు. ఐదు దశాబ్దాలుగా గిరిజనుల సంస్కృతి సంప్రదాయాలను కాపాడుతూ సమాజానికి వెలుగులు ప్రసరిస్తున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యక్రమాల్లో తనదైన శైలిలో గిరిజన నృత్యాలను ప్రదర్శిస్తూ పలువురు ప్రముఖుల చేత ప్రశంసలు అందుకుంటున్నారు. ఇల్లెందులోని బొగ్గుబావుల్లో కార్మికుడిగా పనిచేస్తున్న కాలంలోనే ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి కళాకారుడిగా అనేక కార్యక్రమాలు రూపొందించారు. కోల్‌ఇండియా స్థాయిలో వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన సాంస్కృతిక పోటీలకు హాజరైన ముత్తయ్యకు పదుల సంఖ్యలో బహుమతులు వచ్చాయి. ఐదు దశాబ్దాల కాలంలో ఎంతో మంది ఉన్నతాధికారుల రాష్ట్రమంత్రులు, ఎమ్మెల్యేల చేతుల మీదుగా ప్రశంసలు అందుకున్న ముత్తయ్య ఇటీవల నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లోనూ జిల్లా ఉత్తమ కళాకారుడుగా రూ.25వేలనగదుతోపాటు అవార్డును అందుకున్నారు. రామాలయ భజనమందిరంలో మూడురోజుల పాటు నిర్వహించిన తెలంగాణ సంబరాల్లో ఆదిమవాసి నాటకంలో వేటగాడి పాత్రవేసిన ముత్తయ్యకు బహుమతి లభించింది. 2015 తెలంగాణ తొలి వార్షిక సంబరాల్లో అప్పటి కలెక్టర్ ఇలంబరితి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. 2015ఆవిర్భావ వేడుకల్లోనూ జాలరి నృత్యప్రదర్శనకు పురస్కారం లభించింది. జాతీయ తెలంగాణ బాలోత్సవ్‌లో పాయం ముత్తయ్య నిర్వహించిన తెలంగాణ సూత్రదారి ఏకపాత్ర అభినయంలో బహుమతిని సాధించారు.



కళాకారుడు ముత్తయ్య



నృత్యం చేస్తూ..

మినీ లోకం



కేసుల విచారణలో జాప్యం వద్దు

పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి

పోలీసులపై నమ్మకం మరింత పెంచేలా పనిచేయాలి

నేరసమీక్ష సమావేశంలో ఎస్పీ అంబర్ కిషోర్ ఝూ

ఆంధ్రజ్యోతి,కొత్తగూడెం: జిల్లాలో కేసుల విచారణలో ఎలాంటి జాప్యం ఉండకూడదని, వీలైనంత త్వరగా పెండింగ్ కేసులన్నింటినీ పరిష్కరించాలని ఎస్పీ అంబర్ కిషోర్ ఝూ పోలీసు అధికారులను ఆదేశించారు. గురువారం కొత్తగూడెంలోని ఎస్పీ కార్యాలయంలో జిల్లా పోలీసు నేర సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. హరితహారంలో పోలీసు శాఖకు ఇచ్చిన లక్ష్యాన్ని సాధించాలని, మొక్కలను నాటడమే కాకుండా, ప్రతీ మొక్కను పరిరక్షించాలన్నారు. భవిష్యత్తులో మానవాళి మనుగడ దెబ్బతినకుండా మొక్కలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. పోలీసు ఆధ్వర్యంలో నిర్వహించే ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ సొంత పనిలా భావించాలని, ప్రజలకు చేరువయ్యే క్రమంలో మరిన్ని మంచి కార్యక్రమాలను చేపట్టాలన్నారు. సాంకేతికంగా పోలీసుశాఖకు అవసరమైన సదుపాయాలను ఏర్పాటు చేసుకుందామని అధికారులతో ఎస్పీ తెలిపారు. జిల్లాలో నకిలీవిత్తనాలను నియంత్రించే క్రమంలో వ్యవసాయశాఖ అధికారులతో సమన్వయం పాటించాలని, కల్తీమద్యం అరికట్టే విషయంలో ఎక్సైజ్‌శాఖ అధికారులతో లైజనింగ్ మెయింటనెన్స్ చేయాలని సూచించారు. ప్రతి ఒక్క రూ సమష్టిగా విధులు నిర్వర్తించాలని ఎస్పీ అంబర్ కిషోర్ ఝూ చెప్పారు. ఈసమావేశంలో భద్రాచలం ఏఎస్పీ సునీల్ దత్, పాల్వంచ, ఇల్లెందు, మణుగూరు డీఎస్పీలు శ్రీనివాసులు, ప్రకాశరావు, అశోక్ కుమార్, జిల్లా స్పెషల్ బ్రాంచీ సీఐ సీహెచ్. సుబ్బారావుతోపాటు జిల్లాలోని సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.



సమీక్ష సమావేశానికి హాజరైన జిల్లా పోలీసులు

అదుపుతప్పిన పాఠశాల బస్సు

డ్రైవర్ అప్రమత్తతతో తప్పిన ప్రమాదం



అదుపు తప్పిన స్కూల్ బస్సు

మణుగూరు రూరల్ : సమితిసింగారం పంచాయతీ పరిధిలోని కాలనీ రైల్వే గేటు సమీపంలో గురువారం సింగరేణి స్కూల్ బస్సు అదుపు తప్పింది. డ్రైవర్ అప్రమత్తతో వ్యవహరించడంతో పెను ప్రమాదం తప్పింది. కూనవరం రైల్వేగేటు నుంచి కాలనీ రైల్వేగేటు మీదుగా పీవీ కాలనీ సింగరేణి పాఠశాల బస్సు ఉదయం విద్యార్థులను తీసుకుని బయల్దేరింది. కాలనీ రైల్వేగేటు సమీపంలోకి రాగానే ఎదురుగా భారీ వాహనం వస్తోంది. దారి ఇచ్చేందుకు రోడ్డు పక్కకు వాహనాన్ని తీసుకెళ్లగా అదుపు తప్పి అడలోకి వెళ్లింది. బస్సులో పరిమితికి మించి విద్యార్థులుండటంతో అధిక బరువు కారణంగా అదుపు తప్పిందని ప్రత్యక్ష సాక్షులు అంటున్నారు.

నులిపురుగుల నివారణతో సంపూర్ణ ఆరోగ్యం

కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు

పిల్లలకు ఆల్‌బెండాజోల్ మాత్రల పంపిణీ

ఆంధ్రజ్యోతి,కొత్తగూడెం: నులి పురుగుల నివారణతో పిల్లలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని, వారికి చిన్నతనంలో ఏర్పడే రుగ్మతలన్ని దూరమవుతాయని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు పేర్కొన్నారు. గురువారం రామవరంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఆల్‌బెండజోల్ మాత్రలను పిల్లలకు పంపిణీ చేశారు. ఈటాబ్లెట్ శరీరంలో నులిపురుగులను సంహరించి ఆకలి పెరగడానికి దోహదపడుతుందన్నారు.వేలిగోళ్లు పెరిగిన వెంటనే కత్తిరించు కోవాలని, ఆహారం తీసుకునే ముందు, మలవిసర్జన తర్వాత సబ్బుతో చేతులు శుభ్రంగా కడుక్కోవాలని సూచించారు. దాదాపు 3.60 లక్షల పైచిలుకు 1-19 సంవత్సరాల పిల్లలకు ఆల్ బెండజోల్ టాబ్లెట్లను పంపిణీ చేయాలని కోరారు.



ఆల్‌బెండ జోల్ టాబ్లెట్‌ను తినిపిస్తున్న కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు

అనంతరం అక్కడ ఓ మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ కే.దయానంద స్వామి, జిల్లా కో-ఆర్డినేటర్ డాక్టర్ పి.వినోద్, డీఈఓ హయగ్రీవాచారి, కౌన్సిలర్ మోరె భాస్కర్, డిప్యూటీ డీఎంహెచ్ఓ భాస్కర్‌నాయక్, పాల్గొన్నారు.


వివాహేతర సంబంధం నేపథ్యంలో హత్యాయత్నం

కొత్తగూడెంక్రైం: వివాహేతర సంబంధం నేపథ్యంలో ఓ వ్యక్తిపై హత్యాయత్నం జరిగింది. ఈ ఘటనకొత్తగూడెం పట్టణంలో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. సింగరేణి సంస్థలో కొప్పుల సదానందం కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్నాడు. ఆయన స్థానిక గాజులరాజంబస్తీకి చెందిన ఓ వివాహితతో వివాహేతర సంబంధం కలిగి ఉన్నాడనే కారణంతో ఆమె పెద్ద కుమారుడు ఇనుపసుత్తితో దాడి చేశాడు. తీవ్రంగా గాయపడిన సందానందాన్ని తొలుత కొత్తగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స నిర్వహించారు. పరిస్థితి విషమంగా మారడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించారు. ప్రస్తుతం సదానందం పరిస్థితి విషమంగానే ఉన్నట్లు తెలుస్తోంది. సదానందం భార్య భాగ్యలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు త్రీ టౌన్ ఎస్ఐ అంజయ్య కేసు నమోదు చేశారు.

ఆళ్లపల్లిలోనూ నకిలీలలు

- నకిలీ పాస్ పుస్తకాలతో రుణాలు
- ఆర్‌డీవో సంతకం ఫోర్జరీ
- తేదీ వేయకుండానే పట్టాల పంపిణీ
- కాచనపల్లిలో మరి కొన్ని

గుండాల/ఆళ్లపల్లి: నకిలీపాస్ పుస్తకాల అక్రమాలు ఆళ్లపల్లిలోనూ వెలుగు చూస్తున్నాయి. ఇప్పటికే సత్తుపల్లిలో ఈ రుణ అక్రమాలు వెలుగు చూడగా, అందులో దమ్మపేట మండలవాసులు అధిక సంఖ్యలో ఉన్నారు. ఈ నేపథ్యంలో ప్రత్యేక విచారణ బృందాన్ని ఉన్నతాధికారులు ఏర్పాటు చేశారు. విచారణ కొనసాగుతోంది. తాజాగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లి మండలంలోనూ నకిలీ పాస్‌పుస్తకాలతో రుణాలు పొందారు. ఆంధ్రాబ్యాంకులో అధికారులు తనిఖీలు చేయగా వెలుగులోకి వచ్చింది ఒక్కటే. గుండాల ఆళ్లపల్లి మండలాల్లో వందకు పైగా నకిలి భూ పట్టాలు ఉన్నట్లు తెలుస్తోంది.కాచనపల్లిలోని ఎస్‌బీఐ, గుండాలలోని సహకార బ్యాంకులో తాకట్టు పెట్టిన భూములు, నకిలి పట్టాలే. అధికారులు క్షుణ్ణంగా తనిఖీలు చేయక పోవడంతో, నకిలీలు ఆనంద పడుతున్నారు. ఆళ్లపల్లిలోని నిట్టా రవికి 2012లో అప్పటి తహసీల్దార్ 316, 317 సర్వే నెంబర్లలో నాలుగు ఎకరాలకు పట్టా సృష్టించి, కాసులు దండుకున్నారు. భూమి ఎక్కడుందో పట్టాదారుకు సైతం తెలియక పోవడం గమనార్హం. 2012లో అప్పటి తహసీల్దార్ 317/1, 317/2లో గిరిజనేతరులకు పట్టా ఇచ్చారు. పెసా చట్టం, 1/70 చట్టం ప్రకారం గిరిజనేతరులకు పట్టాలు ఇచ్చే అధికారం, భూములు కొనే అధికారం లేదు. నిబంధనలను తుంగలో తొక్కి పట్టాలు ఇచ్చారు. అదే భూమిపై ఎస్సీ వర్గానికి చెందిన నిట్టా రవికి మరో పట్టా ఇచ్చారు. గుండాల మండలంలోని జగ్గతండాకు చెందిన బంజారాలకు నాలుగు విడతలుగా 2004 నుంచి, 2009 వరకు భూపంపిణీలో అడ్డగోలుగా పట్టాలు ఇచ్చారు. అడవులను నరికి పోడు చేసుకుంటున్న బంజారాలకు, అటవీశాఖాధికారులు, రెవిన్యూ అధికారులు జాయింట్ సర్వే చేసి, పట్టాలు ఇవ్వాల్సి ఉండగా, రెవెన్యూ అధికారులు భూ పంపిణీలో పట్టాలను పంపిణీ చేశారు. మామకన్ను గ్రామానికి చెందిన 20 మంది రైతులకు పోడు భూములకు అటవీశాఖాధికారులు, రెవెన్యూ అధికారుల జాయింట్ సర్వే చేయకుండానే, 50 ఎకరాల పోడు భూములకు పట్టాలు ఇచ్చారు. గుండాల సహకార బ్యాంకులో భూములు లేని వారు వ్యవసాయ రుణాలు తీసుకున్నారు.చేతి పహానీలతో రుణమాఫీని సైతం వర్తింపంచేశారు.



ఆళ్లపల్లిలో 2012లో గిరిజనేతరులకు ఇచ్చిన పట్టా ఇది

చర్యలు తీసుకుంటాం

బి.హరిచంద్, తహసీల్దార్

అడ్డగోలుగా పట్టాలు పొంది, బ్యాంకుల్లో రుణాలు తీసుకున్న వారిపై చర్యలు తీసుకుంటాం. ఆళ్లపల్లికి చెందిన నిట్టా రవిపై పోలీస్ కేసు నమోదు చేయిస్తాం. నకిలీ భూ పట్టాలు తీసుకున్న వారిపై చర్యలు తీసుకుని, వారిపై కేసులు నమోదు చేస్తాం.

'నూరుశాతం మరుగుదొడ్ల నిర్మాణానికి కృషి చేయాలి'

అశ్వాపురం: నూరు శాతం మరుగుదొడ్ల నిర్మాణానికి స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు కృషి చేయాలని ఎంపీడీవో జి.శ్రీదేవి అన్నారు. స్వచ్ఛభారత్ వారోత్సవాల్లో భాగంగా మొండికుంట గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో ఈవోఆర్డీ ఈదయ్య, సర్పంచ్ ప్రభ, ఎంపీటీసీ సావిత్రి, ఉపసర్పంచ్ వసంతరావు, ఐకేపీ ఏపీఎం సత్యనారాయణ, సీసీ రాధారెడ్డి, ఈజీఎస్ ఏపీవో దీప్తి పాల్గొన్నారు.

సినిమాలు

మణుగూరు

- సత్యభాస్కర — నక్షత్రం
- సీతారామ — ఫిదా

మణుగూరు మండల అధికారుల సమాచారం

తహసీల్దార్	9849 906092
ఎంపీడీవో	9440 906948
ఎంఈవో	9440 890114
వ్యవసాయాధికారి	7288 894259
డీఎస్పీ	9440 795326
సీఐ	9440 795327
ఎక్సైజ్ సీఐ	9440 902685
విద్యుత్ ఏడీఈ	9440 811536
విద్యుత్ ఏఈ	9440 811555
ఇరిగేషన్ ఏఈ	9701 362564
పీఆర్ ఏఈ	9492 960748
టెలికం ఏఈ	9440 326999
వైద్యాధికారి	9550 791319
పశువైద్యాధికారి	9866 341589
ఆర్టీసీ డీఎం	7382 825963
ఐకేపీ ఏపీఎం	9704 789728

మణుగూరులో భారీ వర్షం

- గంటన్నరకు పైగా కుండపోత
- రహదారులపై నిలిచిన వరద నీరు
- శ్రీశ్రీ నగర్ పాఠశాలను చుట్టుముట్టిన వరద
- నిర్మానుష్యమైన ప్రధానరహదారి

మణుగూరు రూరల్: మణుగూరు పట్టణంలో గురువారం మధ్యాహ్నం భారీవర్షం కురిసింది. ఏకధాటిగా గంటన్నరకు పైగా కుండపోత వర్షం కురవడంతో ప్రధాన రహదారి ఒక్కసారిగా నిర్మానుష్యంగా మారింది. రహదారులపై వరదనీరు ఉరకలేసింది. టీడీపీ సెంటర్, అశోక్‌నగర్, సమితిసింగారం పంచాయతీలోని పలువీధుల్లో వరదనీరు నిలిచి కుంటలను తలపించాయి. సమితిసింగారం - కూనవవరం రహదారిపై ఉన్న గుంతల్లో నీరు నిలిచి పాదచారులకు, వాహనచోదకులకు ఆటంకంగా మారింది. శ్రీశ్రీ నగర్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో నీరు చేరడంతో విద్యార్థులు అవస్థలు పడ్డారు.


వర్షం పడుతున్న దృశ్యం


రోడ్డుపై నిలిచిన వర్షపు నీరు


పాఠశాలలో వరద...

99 శాతం వ్యక్తిగత మరుగుదొడ్లు పూర్తి

- ప్రత్యేకాధికారి సతీష్‌కుమార్


మాట్లాడుతున్న సతీష్‌కుమార్

మణుగూరు: మునిసిపాలిటీలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంలో నిర్ధేశించిన లక్ష్యంలో 99 శాతం ఇప్పటికే పూర్తయ్యాయని ఓడీఎఫ్ ప్రత్యేకాధికారి జె.సతీష్‌కుమార్ తెలిపారు. గురువారం మణుగూరు మునిసిపల్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ప్రాంతంలో మరుగుదొడ్ల నిర్మాణానికి ఇసుక సమస్యాత్మకంగా కాగా మునిసిపల్ అధికారులు చొరవ తీసుకొని ఆ లోటును తీర్చారన్నారు. ఇదిలావుండగా మణుగూరు మునిసిపాలిటీని గురువారం నుంచి ప్రాథమిక బహిరంగ మల మూత్ర విసర్జన రహిత పట్టణంగా ప్రకటిస్తున్నామని కమిషనర్ నర్సింహారావు తెలిపారు. దీనిపై అభ్యంతారాలు, ఆక్షేపణలు, సూచనలు చేయదలిచిన వారుఈ నెల 26 లోపు రాత పూర్వకంగా కార్యాలయంలో అందచేయాలని కోరారు. అభ్యంతారాలను పరిశీలించిన తరువాత పూర్తిస్థాయి చర్యలు తీసుకుంటామన్నారు.

వైద్యులు స్థానికంగా ఉండాలి: డీఎంహెచ్‌వో


సిబ్బందితో మాట్లాడుతున్నడీఎంహెచ్‌వో

గుండాల: వైద్యులు స్థానికంగా ఉండి సీజనల్ వ్యాధుల నివారణపై దృష్టి సారించాలని జిల్లా వైద్యాధికారి దయానందస్వామి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పీహెచ్‌సీని ఆయన తనిఖీ చేశారు. గ్రామాల్లో రూబెల్లా, నులి పురుగుల మందు పంపిణీ వివరాలను తెలుసుకున్నారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైద్యులు నిత్యం రోగులకు అందుబాటులో ఉండాలన్నారు. వర్షాకాలంలో వాగులు వంకలు దాటలేక ఇబ్బందులు పడే గర్భిణులను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లోని ఆశా వర్కర్లు రోగుల వివరాలను సేకరించి.. సమగ్రంగా పీహెచ్‌సీకి సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు నాగశశి, సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన



ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థినులు

మణుగూరు: హైదరాబాద్ ఎల్‌బీ నగర్ నారాయణ కళాశాలలో ఇంటర్ చదువుతున్న విద్యార్థిని ఆత్మహత్యకు కారకులైన వారిపై కఠిన చర్యలు తీలుకోవాలని కోరుతూ.. టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. శ్రావ్య ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం టీఎన్ఎస్ఎఫ్ నేత తులసీరామ్ మాట్లాడారు. కార్పోరేట్ కళాశాలలు విద్యార్థులను మానసికంగా వత్తిడికి గురిచేస్తున్నాయన్నారు. మార్కుల పేరుతో విద్యార్థులపై ఒత్తిడి పెంచుతున్నారన్నారు. దీనిని నిరసిస్తున్నామన్నారు. కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ సంఘీభావం తెలిపింది. కార్య క్రమంలో టీఎన్ఎస్ఎఫ్ నాయకులు ఎస్‌కె ఇజాజ్, రాకేష్, సాయిరెడ్డి, జితేందర్, శ్రీకాంత్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

'పట్టాల మార్పిడి పారదర్శకంగా చేపట్టండి'

సారపాక: ఏజెన్సీలో రైతుల పట్టాల మార్పిడి పారదర్శకంగా చేపట్టాలని సారపాక సర్పంచ్ దరావత్ చందునాయక్ అధికారులకు సూచించారు. గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో జరిగిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. సారపాక పంచాయతీ 1/70 చట్టం పరిధలోనిదని గిరిజనేతరుల రైతులు వ్యవసాయ రుణాలు పొందాలన్నా పహణీలు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ గ్రామసభలో డిప్యూటీ తహసీల్దార్ భరణి బాబు, వైస్ ఎంపీపీ కొనకంచి బసంతీదేవి, ఎంపీటీసీ మాలతి, వారాల రామకృష్ణ, సిరిపురం రమేష్, భీమా పాల్గొన్నారు.

'విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వమే నిర్వహించాలి'

కరకగూడెం: తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు చందా సంతోష్‌కుమార్ కోరారు. ఈ మేరకు గురువారం తహసీల్దారు ఖాదర్ బాబాకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. 1948, సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం నిజాం నిరంకుశ పాలన నుంచి విముక్తి అయిందని అందుకనే ఆ రోజును విమోచన దినంగా ప్రభుత్వమే నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు చిరంజీవి పాల్గొన్నారు.

పాఠశాలల్లో నులిపురుగుల నివారణ దినోత్సవం


మాత్రలను పంపిణీ చేస్తున్న ఎంపీడీవో


పాఠశాలలో విద్యార్థులకు మందులు అందజేస్తున్న దృశ్యం

మణుగూరు: మండలంలో ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులకు నులి పురుగుల మందులను పం పిణీ చేశారు. ఎంపీడీవో పురుషోత్తం రామానుజవరం, కొండాయిగూడెం, సాంబాయిగూడెం ఉన్నత పాఠశాలలు, దమ్మక్కపేట ప్రాథమిక పాఠశాల, సాంబాయిగూడెం ప్రాథమిక పాఠశాలలో జరిగిన నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమాల్లో పాల్గొని విద్యార్థులకు టాబ్లెట్‌లను పంపిణీ చేశారు. వీటితో పాటు సమితిసింగారం పంచాయతీలోని కూనవరం ప్రాథమికోన్నత పాఠశాలలో జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నివారణ మాత్రలు పంపిణీ చేశారు. మునిసిపాలిటీ పరిధిలోని శివలింగాపురం ప్రభుత్వ పాఠశాలలోను విద్యార్థులకు నులి పురుగుల నివారణ మాత్రలను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. పరిసరాల పరిశుభ్రత పాటించాలని, తద్వారా రోగాలను నివారించుకోవచ్చునని సూచించారు. కార్యక్రమాల్లో ఏపీఎం అహ్మదుల్లా, ఈవోఆర్డీ వెంకటేశ్వరరావు, ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, హెల్త్ అసిస్టెంట్ పూలకుమారి, ఆరోగ్య కార్యకర్త నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ గిరిజన క్రీడల్లో డిగ్రీ విద్యార్థుల ప్రతిభ

భద్రాచలంటౌన్: జాతీయ గిరిజన క్రీడా విభాగంలో న్యూఢిల్లీలో నిర్వహించిన జాతీయవిలువిద్య పోటీలో భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ, పీజీ డిగ్రీ కళాశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. కళాశాలలో బీఏ ద్వితీయ, తృతీయ సంవత్సరాల్లో విద్యను అభ్యసిస్తున్న బి. రవీందర్‌కు స్వర్ణ పతకం, పి. కల్యాణ్, బి.బుచ్చిరాజు రజక పతకాలు సాధించారు. ఈ సందర్భంగా గురువారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నంద్రు గోపి వారిని అభినందించారు.

సినిమాలు

భద్రాచలం

- ఉదయభాస్కర్ ఫిదా
- విజయభాస్కర్ మాయామాల్
- గోపాలకృష్ణ గౌతమ్ నంద
- శివం (సారపాక) ఫిదా

దుమ్ముగూడెం అధికారుల సమాచారం

తహసీల్దార్	: 7680026361
ఎంపీడీఓ	: 9440906956
ఎస్ఐ	: 9440795307
ఎంఈఓ	: 9912170410
రేంజిఅధికారి	: 9440810347
విద్యుత్‌శాఖ ఏఈ	: 9440811554
మండల ఏఓ	: 7288894265
పీఆర్ జేఈ	: 9440564966
ఈఓఆర్డీ	: 9492091891
ఎక్సైజు సీఐ	: 9440902683
వెటర్నరీ వైద్యుడు	: 9704068729
దుమ్ముగూడెం పీహెచ్‌సీ	: 9989027131
నరసాపురం పీహెచ్‌సీ	: 8977425496
పర్ణశాల పీహెచ్‌సీ	: 9963300896
తాలిపేరు డీఈ	: 7075238444
ఇరిగేషన్ ఏఈ	: 9100040649
టెలికాం ఏఈ	: 9441558855

ఇదేం.. రహ'దారి'

- అధ్వానంగా పాతచర్ల రహదారి
- చిన్నపాటి వర్షానికే చెరువును తలపిస్తున్న వైనం
- పట్టించుకోని అధికారులు


బురదమయంగా రహదారి

చర్ల: పాత చర్ల ప్రధాన రహదారి ప్రమాదకరంగా మారింది. ఈ రోడ్డుపై వాహనదారులు, పాదచారులు ప్రతీ రోజు ప్రమాదాలకు గురౌతున్నారు. వర్షం పడితే.. ప్రయాణం ప్రమాదమే. మూడు సంవత్సరాలుగా మండల వాసులు ఈ రహదారితో పడరాని పాట్లు పడుతున్నారు. పంచాయతీ అధికారులు తాత్కాలిక పనులు చేస్తున్నారు తప్ప.. శాశ్వత పరిష్కారం చూపడం లేదని ప్రజలు వాపోతున్నారు.

ఎక్కడ చూసినా గుంతలే..

పాత చర్ల నుంచి పోలీస్ స్టేషన్ వరకు గతంలో బీటీ రోడ్డుని నిర్మించారు. కాగా నాలుగు సంవత్సరాల క్రితం బీటీ రోడ్డు అధ్వానంగా తయారవడంతో మరమ్మతులు


రహదారిపై నిలిచిన వరదనీరు

చేశారు. కాగా పనుల్లో నాణ్యత లేక పోవడంతో రోడ్డు మరమ్మతులకు గురైంది. గుంతలు పడ్డాయి. బీటీ పూర్తిగా లేచి పోయింది. మురికి నీరు రోడ్డుపైనే నిలిచి ఉంటోంది. పంచాయతీ అధికారులు గుంతలు పూడ్చుతున్నా ప్రతి ఫలం లేకుండా పోతోంది. మూడు సంవత్సరాలుగా ఈ రోడ్డు ఇలానే ఉంటోందని ప్రజలు వాపోతున్నారు. ఇక్కడ నడవాలంటేనే ఇబ్బందికరంగా ఉందని వాపోతున్నారు. ప్రమాదాలు అనేకం జరిగాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అధ్వాన రహదారి ఇదే..

చర్ల మండలంలో మారుమూల ప్రాంత రహదారులు కూడా అద్భుతంగా ఉన్నాయి. బీటీ, సీసీ రోడ్లతో కళకల లాడుతున్నాయి, కానీ మండల కేంద్రంలోని ముఖ్యమైన ఈ పాత చర్ల రహదారే అధ్వానంగా తయారైంది. ప్రతీ రోజు ఈ రోడ్డు పై అనేక మంది అవస్థలు పడుతూనే రాకపోకలు సాగిస్తున్నారు. రహదారి ఇంత అధ్వానంగా ఉంటే అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వం ఏం చేస్తోందని స్థానికులు మండి పడుతున్నారు. పంచాయతీ అధికారులు కళ్లముందే ఇంత అధ్వాన రహదారి కనిపిస్తున్నా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ఎన్ని సార్లు చెప్పినా.. స్పందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పంచాయితీ అధి కారులు పటిష్ఠ చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

నులిపురుగుల నివారణ మందు పంపిణీ


మందు వేస్తున్న సర్పంచ్ జోతిర్మయి

చర్ల: చర్ల మండలంలో గురువారం నులిపురుగులనివారణ మందుని పంపిణీచేశారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల్లోని విద్యార్థులకు, 19 సంవత్సరాల వయస్సువారికి ఈ మందును అందించారు. మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో చర్ల సర్పంచి పున్నం జోతిర్మయి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులకు నులిపురుగు మందు వేశారు. చర్ల ప్రభుత్వ వైద్యశాల పరిధిలో 5088 మందికి మందుని వేయాల్సి ఉండగా 4500 వేశారు. సత్యనారాయణపురం వైద్యశాల్లో డాక్టర్ మణి కంఠారెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. చర్ల వైద్యులు డాక్టర్ జానకి రాం పాల్గొన్నారు.

ఆశ్రమపాఠశాలల్లో..

దుమ్ముగూడెం: జాతీయ నులిపురుగుల నివారణ దినం సందర్భంగా మండలంలోని మంగువాయిబాడవ, గౌరారం గిరిజన బాలికల ఆశ్రమపాఠశాలల్లో మాత్రలను అందజేశారు. నులిపురుగుల నివారణ ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. ఆరోగ్య పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో పర్ణశాల పీహెచ్‌సీ వైద్యాధికారి డానరేష్‌కుమార్, దుమ్ముగూడెం పీహెచ్‌సీ వైద్యాధికారి డాపవన్‌కుమార్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

14న వేంకటేశ్వర స్వామి కల్యాణం

చర్ల: చర్ల మండలం కేంద్రంలోని గ్రంథాలయం ఆవరణలో ఈ నెల 14 తిరుమల తిరుపతి దేవస్థానం ఆద్వర్యంలో వేంకటేశ్వర స్వామి వారి కల్యాణం నిర్వహించనున్నారు. ఈ కల్యాణ మహోత్సవానికి సంబంధించిన కరపత్రాలను చర్ల ఎంపీడీవో శ్రీనివాస రావు, మేజర్ పంచాయితీ కార్యదర్శి ఆదిత్య, ఉత్సవ కమిటీ సభ్యులు గురువారం విడుదల చేశారు. కల్యాణానికి ప్రతీ ఒక్కరూ తరలి రావాలని కోరారు. తద్వారా స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు నీలి ప్రసాద్, నల్లపు దుర్గా ప్రసాద్, పున్నం రామకృష్ణ, ఎడారి భూపతి, జవ్వాది రవికుమార్, పెండుర్తి ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

'చెక్‌డ్యాంకు నిధులు కేటాయించాలి'

చర్ల: వద్దిపేట చెక్‌డ్యామ్ నిర్మాణానికి మిషన్ కాకతీయ నిధులు కేటాయించాలని సీపీఎం మండల కార్యదర్శి రాయపూడి ఏసురత్నం డిమాండ్ చేశారు. స్థానిక బీయస్ రామయ్య భవన్‌లో గురువారం జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. వద్దిపేట చెక్‌డ్యామ్ నిర్మాణం పూర్తి అయితే 24 గిరిజన గ్రామాల్లోని ఎనిమిది వేల ఎకరాల పంట సాగులోకి వస్తుందని అన్నారు. ప్రభుత్వం ఆ విధంగా ఆలోచన చేయాలని కోరారు. గత ప్రభుత్వాలు అనేక సార్లు సర్వేలు చేసినా పనులు మాత్రం చేపట్టలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో లంకా వెంకట్, కారం నరేష్, ముత్యాలరావు, రాజారావు, లంక రాజు, చుక్కయ్య, రాంపండు, నాగరత్నం పాల్గొన్నారు.

కేసీఆర్ వన్నీ మాయమాటలే: రేగా

దుమ్ముగూడెం: పరిపాలనపై ప్రశ్నించే గొంతుకలను మాయమాటలతో మభ్యపెట్టడంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నిష్ణాతులని తెలంగాణా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదరి రేగా కాంతారావు విమర్శించారు. లక్ష్మీనగరంలో గురువారం విలేకరులతో మాట్లాడారు. జీఎస్టీ అమలుపై కేసీఆర్ రెండు నాల్కల ధోరణితో రాష్ట్ర ప్రజలకు ఎంతోనష్టం జరుగుతుందని అన్నారు. పలు ఇసుక రీచ్‌లున్న డివిజన్‌లో స్థానికంగా ఇసుక లభించక గృహనిర్మాణ కార్మికులు ఇతర ప్రాంతాలకు వలసపోతున్నారని విమర్శించారు. సమావేశంలో బ్లాక్ అధ్యక్షుడు ఎన్‌దుర్గాప్రసాద్, మండల అధ్యక్షుడు శ్రీనివాసరావు నాయకులు సాంబశివరావు, వేమనరెడ్డి, కుమారి, నాగమ్మ పాల్గొన్నారు.

ఉచిత కళ్లజోళ్ల పంపిణీ అభినందనీయం: ఆర్డీవో


కళ్లజోళ్లు అందజేస్తున్న ఆర్డీవో

భద్రాచలంటౌన్: ఉచితంగా 400 మందికి కళ్లజోళ్ల పంపిణీ చేయడం అభినందనీయమని భద్రాచలం ఆర్డీవో శివనారాయణరెడ్డి అన్నారు. గురువారం భద్రాచలంలోని మారుతి పారా మెడికల్ నర్సింగ్ కళాశాలలో ఉచితంగా కళ్లజోళ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ కళ్ల సమస్యతో ఇబ్బంది పడుతున్న వారికి సేవలందించడం అభినందనీయమన్నారు. లయన్స్ క్లబ్, అవోపా, ఐఎంఐ, ఐఆర్‌సీఎస్, వికాస తరంగిణి, ఖమ్మం మమత ఆసుపత్రి నిర్వాహకులు ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని నిర్వహించి పేదలను ఆదుకోవాలని అన్నారు. నిరుపేదలను ఆదుకోవడానికి వారు చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. వీటిని కొనసాగించాలని కోరారు. ఈ సందర్భంగా కళ్లజోళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలోభద్రాచలం సీఐ బి.శ్రీనివాసులు, మారుతి పారామెడికల్ నర్సింగ్ కళాశాల కరస్పాండెంట్ డా. ఎస్.ఎల్. కాంతారావు, డా. రాయల నారాయణ, జీఎస్ శంకర్‌రావు, జనార్దన్‌భట్టార్, చారుగుళ్ల శ్రీనివాస్, మాధవరెడ్డి, భూపతిరావు పాల్గొన్నారు.

ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకోండి

చర్ల: ఉపకార వేతనాల కోసం మండలంలోని నిరుపేద విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రతి స్పందన సేవా ఎడ్యుకేషన్ సొసైటీ సభ్యులు కోరారు. గురువారం ప్రతి స్పందన సేవా ఎడ్యుకేషనల్ సొసైటీ 11 వ వార్షికోత్సవం సందర్భంగా చర్ల మండల కేంద్రంలో కమిటీ సభ్యులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రతీ ఏడాది లానే పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు ఇవ్వనున్నామని అన్నారు. వేతనాల కోసం వచ్చే నెల 12 వరకు ధరఖాస్తు చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాల కోసం ప్రతి స్పందన సేవా ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి నీలి ప్రసాద్‌ను సంప్రదించాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సాయిమందిరంలో పోలవరం ఎస్‌డీసీ పూజలు


పూజల్లో పాల్గొన్న ఎస్‌డీసీ

భద్రాచలం: భద్రాచలంలోని సాయి బాబా మందిరంలో శ్రావణమాసం సందర్భంగా బాబాకు ప్రత్యేకంగా పాలు, పళ్ల రసాలతో అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక అర్చనలో పోలవరం ప్రాజెక్టు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (ఎస్‌డీసీ) భాను ప్రకాష్ పాల్గొన్నారు. ఆయనను ఆలయ సభ్యులు మాగంటి ప్రసాద్ స్వాగతం పలికి శాలువ, పూలమాలతో సత్కరించి తీర్ద ప్రసాదాలు అందజేశారు. గురువారం మధ్యాహ్నం అన్న ప్రసాదం ఏర్పాటు చేసామని అధ్యక్షుడు మాగంటి సూర్యం తెలిపారు.

రెండోరోజూ కొనసాగిన తనిఖీలు

దుమ్ముగూడెం: మండల పరిధిలోని దుమ్ముగూడెం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు శాఖలో భూమి పట్టాపాసు పుస్తకాలను తహసీల్దార్ లక్ష్మణస్వామి గురువారం పరిశీలించారు. రెండు రోజులుగా నిర్వహిస్తున్న తనిఖీల్లో ఎటువంటి నకిలీ పత్రాలు బైటపడలేదని తెలిపారు. డీసీసీబీ, నరసాపురం ఏపీజీవీబీ శాఖల్లో తనిఖీలు కొనసాగుతాయని అన్నారు.

రోడ్డుప్రమాదంలో తండ్రీకూతుళ్ల దుర్మరణం

ఖమ్మం జిల్లా ఏన్కూరు మండలం

గార్లొడ్డు సమీపంలో ఘటన

ఏన్కూరు: కుమార్తెను దించేందుకు వెళుతుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో తండ్రీ కూతురు మృతి చెందారు. ఈ దుర్ఘటన ఖమ్మం జిల్లా ఏన్కూరు మండల పరిధి లోని గార్లొడ్డు సమీపంలో శుక్రవారం సాయంత్రం జరిగింది. తల్లాడ మండలం గోపాలపేటకు చెందిన పాలెపు శ్రీను(55), కుమార్తె నందినిని(35) ట్రాలీ ఆటోలో ఏన్కూరు వైపు వస్తున్నారు. కొత్తగూడెం నుంచి తల్లాడ వైపు వెళ్తున్న మినీ వ్యాన్ గార్లొడ్డు సమీపంలో ఢీకొన్నాయి. ఈ సంఘటనలో ట్రాలీ ఆటోలో ప్రయాణిస్తున్నవీరు తీవ్రంగా గాయపడ్డారు. శ్రీను అక్కడిక్కడే మృతి చెందగా, నందిని 108లో ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆమె మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. నందిని ఏన్కూరులో కొంతకాలం నుంచి చిన్నహోటల్ పెట్టుకొని జీవనం సాగిస్తోంది. ఆమె తల్లాడరాగా తండ్రి ఏన్కూరులో దించేందుకు ట్రాలీ ఆటోలో తీసుకెళుతుండగా ఈఘటన జరిగింది. తండ్రికూతుళ్ల మృతిచెందటంతో బాలపేటలో విషాదం అలుముకుంది. సంఘటనాస్థలాన్ని ఎస్ఐ తోట నాగరాజు పరిశీలించి కేసు నమోదు చేశారు.



వ్యాన్, ఆటో ఢీకొన్న దృశ్యం

ఎమ్మెల్యే పరామర్శ

తల్లాడ: ఖమ్మం జిల్లా తల్లాడ మండలంలో మృతుల కుటుంబాలను సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పరామర్శించారు. వెంగన్నపేటలో దూళిపాళ్ల వీరభద్రరావు, కలకొడిమలో నరుకుళ్ల వెంకటేశ్వర్లు, కుర్నవల్లిలో అయిలూరి నారాయణరెడ్డి కుటుంబాలను పరామర్శించారు. దూళిపాళ్ల వీరభద్రరావు, నరుకుళ్ల వెంకటేశ్వర్లు పెద్ద కర్మ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఎమ్మెల్యే నివాళులర్పించారు.



శ్రీను, కుమార్తె నందిని (ఫైల్)

వేడుక.. అంతలోనే విషాదం

అన్నప్రాశన జరిగిన

నిమిషాల వ్యవధిలోనే దుర్ఘటన

తల్లాడ: ఆనందోత్సాహాలతో అన్నప్రాశన వేడుక జరిగింది. బంధుమిత్రులతో కళకళలాడిన ఆ ఇంట్లో నిమిషాల వ్యవధిలోనే విషాదం అలుముకుంది. ఈ వేడుకలో ఉత్సాహంగా పాల్గొన్న తండ్రి కూతురు దుర్మరణం పాలవటంతో కుటుంబ సభ్యులు బోరున విలపిస్తున్నారు. తల్లాడ మండలం బాలపేట గ్రామంలో విషాదం మిన్నంటింది. అన్నప్రాసన వేడుకకు వచ్చిన కూతురును తిరిగి పంపేందుకు ఆటోలో బయల్దేరిన తండ్రి కూతురు విధి వక్రీకరించి రోడ్డు ప్రమాదరూపంలో దుర్మరణంపాలయ్యారు. ఏన్కూరు మండలం గార్లొడ్డు గ్రామం వద్ద ఆటోను మినీ డీసీఎం వ్యాన్ ఢీకొన్న ప్రమాదంలో తల్లాడ మండలం బాలపేట గ్రామానికి చెందిన పాలెపు శ్రీను(55), ఏన్కూరులో నివాసముంటున్న ఆయన కుమార్తె యన్నం నందిని(35) మృతిచెందారు. పాలెపు శ్రీను(కుమారుడి కొడుకు) మనుమడు అనుదీప్ అన్నప్రాసన వేడుకలు నిర్వహించారు. ఈ వేడుక కార్యక్రమానికి నందిని హాజరైంది. బంధుమిత్రులతో శ్రీను, కుమార్తె నందిని ఎంతో ఉత్సాహంగా గడిపారు. విందు అనంతరం ఆమె తిరిగి ఏన్కూరు వెళ్లేందుకు బైలుదేరింది. తండ్రి శ్రీను తన ఆటోలో నందినిని ఎక్కించుకొని మధ్యాహ్నం మూడుగంటల సమయంలో ఏన్కూరు బయల్దేరారు. పదినిమిషాల వ్యవధిలోనే ప్రమాదం జరిగింది. శ్రీను అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. కూతురు నందిని ఖమ్మం తరలించగా మృతిచెందింది. తండ్రికూతురు మృతిచెందటంతో వేడుకకు హాజరైన బంధుమిత్రుల రోదనలతో ఆ ఇంట విషాదం మిన్నంటింది.



మనుమడు అనుదీప్‌కు అన్నప్రాశన చేస్తున్న శ్రీను

గుడ్‌బై మిస్టర్ శాడిస్ట్!

- సుసైడ్ నోట్‌రాసి వివాహిత ఆత్మహత్య
- బంగారుతల్లీ అన్యాయం చేశానని కుమార్తెకు లేఖ
- అత్తింటివారి వేధింపులతో మనస్తాపం
- మధిరలో ఘటన

మధిర: కుటుంబ కలహాల కారణంగా ఓ వివాహిత ఆత్మహత్యకు పాల్పడింది. భర్త వేధింపులు తట్టుకోలేక గుడ్ బై మిస్టర్ శాడిస్ట్ అంటూ ఓ సుదీర్ఘ లేఖ రాసింది. ఆత్మహత్య చేసుకుని కూతురుకు అన్యాయం చేస్తున్నాని ఆ లేఖలో ఆవేదన చెందింది. ఈ ఘటన ఖమ్మం జిల్లా మధిర పట్టణంలోని గురువారం జరిగింది. వికలాంగులశాఖ విభాగంలో ఫిజియోథెరఫీగా పనిచేస్తున్న రేమల్లె మురళీకృష్ణ భార్య కృష్ణవేణి(34) గురువారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. భర్త మురళీకృష్ణ ఖమ్మం వెళ్లగా ఎనిమిది సంవత్సరాల కూతురు స్కూల్‌కు వెళ్లింది. మధ్యాహ్నం స్కూల్ నుంచి వచ్చిన కూతురు తలుపు కొట్టగా ఎంతకూ తీయలేదు. దీంతో ఆమె వెనుకాలే ఉంటున్న కృష్ణవేణికి వరుసకు తమ్ముడు కిరణ్ ఇంటికి వెళ్లి విషయం చెప్పింది. వాళ్లు వచ్చి ఎంత పిలిచినా తలుపులు తీయలేదు. అనుమానం వచ్చి పక్కసందులో ఉన్న కిటికీలోనుంచి చూడగా ఉరేసుకుని కనిపించింది. టౌన్ ఎస్ఐ తిరుపతిరెడ్డి సంఘటనాస్థలానికి చేరుకున్నారు. ఆమె సొంతంగా కూతురు పేరుమీద రాసిన రెండు పేజీల లేఖను ఎస్ఐ స్వాధీనం చేసుకొని కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అమ్మానాన్నలే దహన సంస్కారాలు చేయాలి

కృష్ణవేణి చనిపోతూ కూతురుకు ఓ లేఖ రాసింది. బంగారుతల్లి నీకు అన్యాయం చేసి చనిపోతున్నా, నన్ను ఎవరూ చంపలేదు నేనే చనిపోతున్నాను. ఏడవద్దు ఎవరినీ ఏడిపించవద్దని రాసింది. తన దేహాన్ని అత్తవారింటివారు ఎవరూ తాకొద్దని, అమ్మానాన్నలే దహన సంస్కారాలు చేయాలని ఇదే తన చివరి కోరిక అంటూ పేర్కొంది. చివర్లో గుడ్‌బై మిస్టర్ శాడిస్ట్ అని భర్తను సంబోదిస్తూ రాయటం భార్యాభర్తల మధ్య ఉన్న గొడవలను వివరించింది. ఆమె సమీప తమ్ముడు వరసైన కిరణ్‌ను ఎస్ఐ కుటుంబ కలహాల విషయమ్మై విచారించారు. తల్లిదండ్రులు ఇతర కుటుంబసభ్యులను విచారించి కేసు దర్యాప్తు చేస్తామని ఎస్ఐ తెలిపారు.

రోడ్డుప్రమాదంలో వృద్ధురాలి మృతి

ముదిగొండ: రోడ్డుదాటుతున్న ఓ వృద్ధురాలిని లారీ ఢీకొట్టటంతో అక్కడిక్కడే మృతి చెందింది. ఈ ఘటన ఖమ్మం జిల్లా ముదిగొండ పోలీస్‌స్టేషన్ సమీపంలో జరిగింది. మండల పరిధిలోని ముత్తారం గ్రామానికి చెందిన నాగపొంగు సత్తెమ్మ(85) గురువారం ఉదయం పించన్ కోసం బ్యాంకుకు వచ్చింది. దాహం కావడంతో పోలీస్‌స్టేషన్ సమీపంలో హోటల్‌కు వెళ్లింది. తిరిగి బ్యాంకుకు వస్తున్న క్రమంలో రోడ్డు దాటే సమయంలో ఖమ్మం నుంచి కోదాడ వైపు వెళ్లే లారీ ఢీకొట్టింది. సత్తెమ్మ కాళ్లపైనుంచి లారీ చక్రాలు వెళ్లటంతో కాళ్లు నుజ్జునుజ్జు అవ్వడంతో వెంటనే 108వాహనంలో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతిచెందింది. ఎస్ఐ లవణకుమార్ కేసు నమోదు చేశారు.

రైలెక్కుతూ ప్రయాణికుడి మృతి

భార్యకోసం వెళుతుండగా ప్రమాదం

బోనకల్ రైల్వేస్టేషన్‌లో ఘటన

బోనకల్: భార్యకోసం కుటుంబ సభ్యులతో వెళ్తున్నాడు. రైలుకోసం ప్లాట్ ఫాంపై వేచి ఉన్నాడు. కొద్దిసేటికి రైలు రావడంతో ఎక్కేందుకు వెళుతుండగా అదే రైలుకిందపడి మృతి చెందాడు. ఈ ఘటన ఖమ్మం జిల్లా బోనకల్ రైల్వేస్టేషన్‌లో గురువారం జరిగింది. కృష్ణా జిల్లా వత్సవాయి గ్రామానికి చెందిన చల్లా నర్సింహారావు(28) కూలీ పనులు చేసు కుంటూ జీవనం సాగిస్తున్నాడు. మూడు సంవత్సరాల క్రితం అదే జిల్లా చెరువు మాదరానికి చెందిన మహిళతో వివాహం జరిగింది. వారికి ఒక కుమారుడు ఉన్నారు. భార్యను తీసుకొచ్చే క్రమంలో నర్సింహారావు కుటుంబ సభ్యులతో కలసి బోనకల్ రైల్వే స్టేషన్‌కు గురువారం ఉదయం వచ్చారు. చెరువుమాధారం టికెట్ తీసుకోని ప్లాట్ ఫాంపై రైలు కోసం చూస్తున్నారు. ప్యాసింజర్ ఎక్కే క్రమంలో కాలుజారి దాని కిందపడ్డాడు. రెండు కాళ్లు విరిగి తీవ్రంగా గాయపడ్డాడు. ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందా డు. ఈ ఘటనతో ప్యాసింజర్ రైలు గంట పాటు బోనకల్‌లోనే నిలిచిపోయింది. ఈ సంఘటనపై రైల్వే ఎస్ఐ రవికూమార్ కేసు నమోదు చేశారు.



బోనకల్ స్టేషన్‌లో తీవ్రంగా గాయపడిన నరసింహారావు

270 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం

కల్లూరులో రైస్‌మిల్

యాజమాని, మరోనలుగురిపై కేసు

కల్లూరు: ఖమ్మం జిల్లా కల్లూరులోని శ్రీవేణుగోపాల రైస్‌మిపై గురువారం తెల్లవారుజామున పోలీసులు దాడులు నిర్వహించి 270 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. రేషన్ బియ్యం తరలింపులో నిందితులైన నలుగురితో పాటుగా రైస్‌మిల్ యాజమానిపై కేసు నమోదు చేశారు. రవాణాకు వినియోగించిన బోలేరో వాహనం, ట్రాక్టరును స్వాధీనం చేసుకొన్నారు. కల్లూరు ఎస్ఐ పవన్ కుమార్, సత్తుపల్లి సివిల్ సప్లై ఇన్‌చార్జ్ డీటీ డి.మురళీకృష్ణ వివరాలు ప్రకారం.. మండలంలోని వాత్సానాయక్ తండా నుంచి బొలేరో వాహనం, ట్రాక్టరులో 270 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని కల్లూరులోని శ్రీవేణుగోపాల రైస్‌మిల్‌కు తరలిస్తున్నారనే సమాచారంతో కల్లూరు ఎస్ఐ పవన్‌కుమార్, సిబ్బందితో తనిఖీ చేశారు. మిల్లులో నిల్వ ఉన్న 270 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ బియ్యాన్ని మిల్లులో రీసైక్లింగ్ చేయడానికి తీసుకువచ్చారని తెలిపారు. కృష్ణా జిల్లా మునుకూళ్ల గ్రామానికి చెందిన శీలం రామ్మోహన్ రెడ్డి, చిట్యాల రమా కనకాచారి, వాత్సానాయక్ తండాకు చెందిన చందు, బోలేరో వాహన యజమాని మాచర్ల రాంబాబు బియ్యాన్ని మిల్లుకు తీసకువచ్చారు. స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని సివిల్ సప్లై అధికారులకు అప్పగించారు. సత్తుపల్లి, ఖమ్మం అర్బన్, మధిరకు చెందిన సివిల్ సప్లయీస్ డీటీలు డి.మురళీకృష్ణ, సునీల్ రెడ్డి, రంజిత్ కుమార్, సివిల్ సప్లయీస్ తనిఖీ ఇన్‌స్పెపెక్టర్ లింగమూర్తి, కల్లూరు ఆర్ఐ రవికుమార్ బియ్యాన్ని పరిశీలించారు.



రేషన్ బియ్యం స్వాధీనం చేసుకున్న అధికారులు

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 2, 6


మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): పిల్లల విద్యా విషయాల్లో శుభపరిణామాలు సంభవం. విదేశీ ప్రయాణాల కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రియతముల నుంచి ముఖ్యమైన సమాచారం అందుకుంటారు.


వృషభరాశి: (ఏప్రిల్21-మే20): గృహరుణాలు మంజూరవుతాయి. సమావేశాలు, శుభకార్యాలకు ఏర్పాట్లు చేస్తారు. బంధుమిత్రుల కలయికతో ఇల్లు సందడిగా వుంటుంది. ఆర్థిక విషయాల్లో కుటుంబ సభ్యుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.



మిథునరాశి: (మే21-జూన్21): ప్రభుత్వ ఉద్యోగులు, రాజకీయ రంగానికి చెందిన వారికి ముఖ్య సమాచారం అందుతుంది. ప్రముఖుల సహకారంతో విద్యా సంస్థల్లో ప్రవేశం అందుకుంటారు. ఇంటర్వ్యూలలో నిరాశ తప్పకపోవచ్చు.


కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ప్రణాళిక లోపించడం వల్ల ఆర్థిక విషయాల్లో అంచనాలు తప్పుతాయి. విద్య, కళలు, న్యాయ, బోధన, రక్షణ రంగాల వారికి కొంత వరకు ఆర్థికంగా ప్రోత్సాహకరం. చర్చలు, ప్రయాణాలకు అనుకూలం.



సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): ఆస్పత్రి ఖర్చులు అంచనాలు మించుతాయి. బీమా, గ్రాట్యుటీ, పింఛన్, మ్యూచువల్ ఫండ్ వ్యవహారాలపై దృష్టి సారిస్తారు. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. గతం నెమరవేసుకుంటారు.


కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సమావేశాలు, వేడుకల్లో ప్రముఖులను కలుసుకుంటారు. శ్రీవారు, శ్రీమతితో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. ప్రత్యర్థులపై ఒక కన్నేసి ఉంచాలి. భాగస్వామి వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.


తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఆస్పత్రులు, హోటల్, కేటరింగ్ రంగాలకు చెందిన వారు ఆర్థిక విషయాల్లో నిదానం పాటించాలి. సహోద్యోగులతో ఆర్థిక విషయాలో చర్చకు వస్తాయి. వృత్తిపరమైన సమావేశాలు, శిక్షణా కార్యక్రమాల్లో పాల్గొంటారు.


వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి విద్యా కోర్సుల్లో చేరేందుకు పెద్దల సహకారం అందుకుంటారు. ఆర్థిక విషయాల్లో లక్ష్యాలు సాధిస్తారు. సృజనాత్మక ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. చిన్నారులు, ప్రియతముల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.


ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): కుటుంబ వ్యవహారాల్లో అంచనాలు తప్పే అవకాశం వుంది. బదిలీలు, మార్పుల కోసం చేసే ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతాయి. కుటుంబ సభ్యుల వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. సమావేశాలు ఫలిస్తాయి.


మకరరాశి(డిసెంబర్22-జనవరి21): విలువైన పత్రాలు అందుకుంటారు. నిధుల సర్దుబాటుకు సంబంధించిన చర్చలు, ప్రయాణాలు ఫలిస్తాయి.ఆర్థిక విషయాల్లో సోదరీసోదరుల సహకారం అందుకుంటారు. సన్నిహితుల ఆరోగ్యం కలవరపెడుతుంది.


కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పందాలు, పోటీలు, స్పెక్యులేషన్లలో ఆచితూచి వ్యవహరించాలి. శ్రీవారు, శ్రీమతి కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. బంధుమిత్రుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు.


మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఆస్పత్రులు, పరిశ్రమలు, వ్యవసాయ రంగాల వారు లక్ష్య సాధన కోసం అధికంగా శ్రమించాలి. ఆహార నియమాలు పాటిస్తారు. వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యసాధనపై దృష్టి కేంద్రీకరిస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఆలయ సమాచారం..

● జమలాపురం వెంకన్న



కాటేజీ/సదనం	మొత్తం	ఖాళీలు
టీటీడీ సత్రం	12	00
సీహెచ్ఎన్ఎస్	10	04




సంప్రదించాల్సిన ఫోన్ నెం: 08749-279855
ఈవో రమణమూర్తి: 94910 00705
ప్రధాన అర్చకుడు ఉప్పల శ్రీనివాసశర్మ : 99895 07300

- తెల్లవారుజామున 4.30గంటలకు ఆలయాన్ని తెరుస్తారు.
- 5గంటలకు తీర్థబిందెలు తెచ్చే కార్యక్రమం.
- 6.30కి మంగళహారతి, మంత్రపుష్పం సమర్పణ.
- ఉదయం 7.00గంటలకు బాలభోగ నివేదన.
- 7.10 నుంచి 12గంటల వరకు సర్వదర్శనం, ఆర్జిత సేవలు.
- 10.30 గంటలకు స్వామివారి నిత్య కల్యాణం.
- సాయంత్రం 3గంటల నుంచి తిరిగి ఆర్జిత సేవలు.

● భద్రాచలం రామయ్య

కాటేజీ/సదనం	మొత్తం	ఖాళీలు
కాటేజీలు	26	13
వందగదుల సదనం	62	48
శ్రీరామ సదనం	18	12
టీటీడీ సదనం	26	11
సౌమిత్రి సదనం	30	19



తెల్లవారుజామున 4.30 నుంచి 5.30 వరకు, ఉదయం 7 గంటల నుంచి 1గంట వరకు, మధ్యాహ్నం 3 నుంచి 8.30 వరకు సర్వదర్శనం.

సంప్రదించండి..



దేవస్థానం కేంద్రీయ విచారణ కార్యాలయం : 08743-232467, 7660007671

ప్రత్యేక దర్శనం టిక్కెట్టు ధర ఒక్కరికి : రూ.20

నిత్య సేవలు ఇలా..

- తెల్లవారుజామున 4.30కి సుప్రభాతసేవ.
- 5.30 నుంచి 7గంటల వరకు బాలభోగం, నివేదన సేవాకాలం.
- ఉదయం 8.30 గంటల నుంచి 9.30 గంటల వరకు సహస్రనామార్చన.
- 8.30 నుంచి 11.30 వరకు, 12.30 నుంచి 1గంట వరకు, 3 నుంచి 8 గంటల వరకు మూల వరుల వద్ద అర్చన.
- 9.30 నుంచి మధ్యాహ్నం 11.30 వరకు నిత్య కల్యాణం.
- 11.30 నుంచి 12గంటల వరకు రాజభోగం.
- మధ్యాహ్నం 1 గంట నుంచి 3 గంటల వరకు ఆలయ తలుపులు మూస్తారు.
- రాత్రి 7గంటల నుంచి 8 వరకు దర్బారు సేవ.
- 8.30 నుంచి 9 గంటల వరకు నివేద భోగం అనంతరం పవళింపు సేవ. ఆ తర్వాత ఆలయం తలుపులు మూస్తారు.

ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో పంటల ధరలు (క్వింటాలుకు రూపాయల్లో)

పంట	కనిష్ఠం	నమూనా	గరిష్ఠం
పత్తి	4,300	4,750	5,050
మిర్చి	2,100	3,400	4,400
మిర్చి (తాలు)	1,000	1,200	1,500
కందులు	3,875	3,950	4,045
పెసలు	3,800	4,100	4,300
మొక్కజొన్న	-	-	-
బొబ్బర్లు	-	-	-
మినుములు	-	-	-
వేరుశనగ	-	-	-





- ఖమ్మం స్పోర్ట్స్



ఉష్ణోగ్రత వివరాలు సెల్సియస్ డిగ్రీల్లో..

	కనిష్ఠం	గరిష్ఠం
ఖమ్మం	26	33
కొత్తగూడెం	25	33

టీటీడీ ఆధ్వర్యంలో నేడు గార్లొడ్డులో శ్రీనివాసకల్యాణం

ఏన్కూరు: ఖమ్మం జిల్లా ఏన్కూరు మండల పరిధలోని గార్లొడ్డ శ్రీలక్ష్మీ నర్సింహస్వామి దేవాలయ ప్రాంగణంలో శుక్రవారం సాయంత్రం జరుగనున్న శ్రీనివాస కళ్యాణమహోత్సవానికి ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. తిరుమల, తిరుపతి దేవస్థానం శ్రీనివాస కళ్యాణం ప్రాజెక్టు వారి ఆధ్వర్యంలో ఈ కళ్యాణ మహోత్సవం జరుగనున్నది. కళ్యాణాన్ని తిరుమలలో చూడలేని భక్తుల కోసం ఇక్కడ నిర్వహిస్తున్నారు. కన్నులపండుగగా సాగుతూ దివ్యానుగ్రహ ఫలాలను ఇచ్చే శ్రీనివాస కళ్యాణాన్ని గ్రామాల్లో, పట్టణాల్లో, దేశంలోనే ప్రసిద్ధిచెందిన సాంస్కృతిక, ఆధ్యాత్మిక క్షేత్రాల్లో ఈ శ్రీనివాస కళ్యాణాన్ని ప్రతియేటా నిర్వహిస్తుంటారు. దీనిలో భాగంగా ఖమ్మంజిల్లాలోని ఒక్క గార్లొడ్డ దేవాలయంలోనే ఈ కళ్యాణ మహోత్సవాన్ని జరుపనున్నారు. శుక్రవారం సాయంత్రం నాలుగు గంటల నుంచి ఐదుగంటల వరకు అన్నమాచార్య కళాబృందంచే సంగీత కార్యక్రమాలు, ఐదుగంటల నుంచి ఆరుగంటల వరకు హరికథ, ఆరుగంటల నుంచి సంగీత కార్యక్రమాలతో కూడిన శ్రీనివాస కళ్యాణం జరుగుతుందని టీటీడీ ధార్మిక పరిషత్ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, ఆలయ మేనేజర్ సూర్యప్రకాశరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారి కళ్యాణాన్ని తిలకించాలని వారు కోరారు.


గార్లొడ్డు లక్ష్మీనరసింహ ఆలయం


ప్రచారం నిర్వహిస్తున్న టీటీడీ ప్రచార రథం

నిరుద్యోగులు అవకాశాలను
సద్వినియోగం చేసుకోవాలి

ఎంపీ పొంగులేటి ● 'మీ అకాడమి' ఆధ్వర్యంలో ఉచిత పర్సనాలిటీ డెవలప్‌మెంట్ క్లాస్

ఖమ్మం ఎడ్యుకేషన్: నిరుద్యోగులు ప్రతీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఖమ్మం ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఖమ్మంలోని భక్తరామదాసు కళాక్షేత్రంలో 'మీ అకాడమి' ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉచిత పర్సనాలిటీ డెవలప్ మెంట్, మోటివేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎంపీ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం శాంతిసభ సీడీని ఆవిష్కరించారు. ప్రముఖ గోల్డ్ మెడలిస్ట్ బీఆర్ షఫీ, షిరాజ్ ఉర్‌రహమన్, యువతకు వ్యక్తిత్వ వికాసం ఎంతో ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు బానోతు మోతీలాల్, మీటునాయక్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీ పొంగులేటి

రేపు జిల్లా పరిషత్
సమావేశం

● జడ్పీ సీఈవో నగేష్

ఖమ్మం కలెక్టరేట్: జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని శనివారం జడ్పీలో నిర్వహించనున్నట్లు సీఈవో మారుపాక నాగేష్ తెలిపారు. చైర్‌పర్సన్ గడిపల్లి కవిత అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, భూపాలపల్లి జిల్లాల నుంచి అధికారులు, జడ్పీ సభ్యులు, ఎంపీపీలు సకాలంలో హాజరుకావాలని ఆయన కోరారు.






ఇల్లెందులో నేటికి చెక్కు చెదరని ఆంగ్లేయుల కాలంనాటి జీఎం ఆండ్రూస్ నివాస బంగ్లా

సింగరేణి మ్యూజియం.. ఏదీ.. ఎక్కడ..?

- ఇప్పటికీ కార్యరూపం దాల్చని సీఎం హామీ
- సిరులవేణి పురిటిగడ్డ ఇల్లెందుకు ఆ ఘనత దక్కేనా..?



సింగరేణికి మణిహారంగా వెలుగొందుతున్న కేవోసీ ప్రాజెక్టు



ఆంగ్లేయుల కాలంలో రూపుదిద్దుకున్న ఇల్లెందులపాడు చెరువు

ఇల్లెందు: సిరులవేణి సింగరేణిది శతాధిక వసంతాల వైభవం.. ఈ సుదీర్ఘ ప్రస్థానంలో ఎన్నో మైలురాళ్లు.. వాటిని భావితరాలకు అందించాలంటే గతకాలపు గుర్తులను భద్రంగా భద్రపరచాల్సిందే. ఇందుకు సరైన వేదిక మ్యూజియం. అలాంటి మ్యూజియాన్ని తప్పక ఏర్పాటు చేస్తామని, సింగరేణి ఘన చరిత్రను భద్రపరుస్తామని ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు హామీ ఇచ్చారు. సింగరేణికి జన్మనిచ్చిన ఇల్లెందు ఏరియాలోనే మ్యూజియం ఏర్పాటు చేస్తామని శాసన సభలో ప్రకటించారు. కానీ.. ఇప్పటి వరకూ ఉలుకూ పలుకూ లేకపోవడంతో హామీ నెరవేరుతుందా..? లేదా..? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

140 ఏళ్లక్రితం అన్వేషణ..!

భద్రాచలం వెళుతున్న శ్రీరామ భక్తులు గుర్తించి, అందించిన సమాచారంతో ఆంగ్లేయ అధికారులు భూగర్భ పరిశోధనాధికారి డాక్టర్ విలియంకింగ్ ద్వారా 1871లో బొగ్గు అన్వేషణ జరిపించారు. విలియం కింగ్ తొలుత ఇల్లెందు ప్రాంతంలో బొగ్గు నిక్షేపాలు కనుగొని నిర్ధారించడంతో ఇల్లెందులో దీ దక్కన్ కంపెనీ లిమిటెడ్ పేరుతో 1886లో బొగ్గు గనుల తవ్వకాలు చేపట్టారు. 1889 నుంచి బొగ్గు ఉత్పత్తులు ప్రారంభించిన దక్కన్ కంపెనీకి కేంద్ర కార్యాలయం ఇంగ్లాండ్‌లో ఉండేది. బొగ్గు నిక్షేపాలను సింగరేణి గ్రామ అటవీప్రాంతాల్లో కనుగొనడం వల్ల 1920లో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌గా అవతరించింది. నాటి నుంచి ఉమ్మడి ఖమ్మం, కరీంనగర్, అదిలాబాద్ జిల్లాల్లో బొగ్గుగనుల తవ్వకాలన్నీ సింగరేణి కాలరీస్ పేరుతోనే జరుగుతున్నాయి. భారత దేశంలో మొట్టమొదటి ప్రభుత్వరంగ సంస్థగా సింగరేణి కాలరీస్ కంపెనీ అవతరించగా.. 1975లో జాతీయం చేయబడింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటాధనంతో ముందుకు సాగుతున్న సింగరేణి చరిత్రలో ఎన్నో అద్భుత ఘట్టాలు.. మరెన్నో విషాదాలు...

దుర్భర పరిస్థితుల నుంచి..

సింగరేణి ప్రారంభ దినాల్లో కరెంట్ సౌకర్యం, బ్యాటరీలైట్లు లేకపోవడంతో కార్మికులు 'చిరాకులు' అనబడే కిరోసిన్ దీపాలతో సబ్బలు, పారలు, తట్టలు చేతబట్టి భూగర్భంలోకి వెళ్లి, బొగ్గు తవ్వకాలు చేపట్టి, ఉపరితలానికి తీసుకొచ్చేవారు. భూగర్భంలో బొగ్గు పెళ్లలను కూల్చేందుకు సబ్బల్లతోనే రంధ్రాలు చేసి, అందులో పేలుడు బత్తీలు కూర్చి పేల్చేవారు. ఆ విధంగా రాలిన బొగ్గును తట్టల్లో ఎత్తుకొని వీపులపై మోస్తూ బయటికి తెచ్చేవారు. ఈ క్రమంలో.. నిత్యం ప్రమాదాలు జరుగుతుండేవి. వందలాది మంది మృత్యువాత పడ్డ ఘటనలు, వికలాంగులైన సంఘటనలు ఉన్నాయి. కష్టనష్టాలను అధిగమిస్తూ సింగరేణి పురోగమించింది.

బొగ్గు గనులు.. భవనాలు..

సింగరేణికి జన్మనిచ్చి 41 బొగ్గగనుల తవ్వకాలకు వేదికగా నిలిచిన ఇల్లెందు ఏరియాలో సింగరేణి మ్యూజియం ఏర్పాటు చేయాలని అన్నివర్గాల ప్రజలు ఆశిస్తున్నారు. దీనిద్వారానైనా మళ్లీ సింగరేణికి పూర్వవైభవం లభిస్తుందని భావిస్తున్నారు. బొగ్గు కనుగొన్న కాలం నుంచి ఇల్లెందులో సింగరేణికి దశదిశ నిర్దేశించిన బ్రిటీష్ అధికారులు నివసించిన భవనాలు, పురాతన కాలంనాటి అనేక బొగ్గుగనుల అవశేషాలు నేటికి ఇల్లెందులో కనిపిస్తున్నాయి. దేశం నలుమూలల నుంచి విభిన్న సంస్కృతీ, సంప్రదాయాలకు చెందిన వివిధ రాష్ట్రాల కార్మికులు తరలివచ్చి బొగ్గుగనుల్లో పనిచేసి స్థిరనివాసాలు ఏర్పరుచుకున్నారు.



సింగరేణి కార్మికులు

పాత, కొత్త పనిముట్లు..

నాడు కార్మికులు వినియోగించిన చిరాకుల దీపాలు, సబ్బలతో జరిగిన బొగ్గు తవ్వకాలు మొదలుకొని ఎలక్ట్రికల్ డ్రిల్ మిషన్లు, ఫైర్ ప్రూఫ్ మిషనరీ, రోడ్డు హెడ్డర్స్, సైడ్ డంపర్స్, లాంగ్‌వాల్ యంత్రాలు, డ్రాగ్ లైన్ పనిముట్లు ఎన్నో ఉన్నాయి. ఇంకా.. బ్లాస్టింగ్ గ్యాలరీ విధానం ఇన్‌ఫిట్ క్రషర్, కన్వేయర్స్, సర్ఫేస్ మైనర్స్‌లాంటి అనేక దేశ, విదేశీ యంత్రాలతో సింగరేణి బొగ్గు ఉత్పత్తులు సాగిస్తోంది. 125 ఏళ్ల చరిత్రలో వినియోగించిన పనిముట్లు, యంత్రాల నమూనాలను, బొగ్గుగనుల తవ్వకాల విధానాలను, అండర్‌గ్రౌండ్, ఓపెన్‌కాస్ట్‌ల నమూనాలను ప్రదర్శిస్తూ మ్యూజియం ఏర్పాటు చేస్తే పర్యాటకులను అబ్బురపరుస్తుందని కార్మిక వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. మరి, ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.

మిషన్ మొక్కుబడి..!



వెల్డింగ్ చేసి అమర్చిన పైపు

- అతుకులబొంతగా 'భగీరథ' ప్రధాన పైపులైన్ నిర్మాణం
- వైరా వద్ద అస్తవ్యస్తంగా పనులు
- పటిష్ఠతపై సందేహాలు

వైరా: రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పథక నిర్మాణం వైరాలో అతుకుల బొంతగా జరుగుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ పైపుల పటిష్టతపై సర్వత్రా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నిజంగా అధికారుల పర్యవేక్షణలోనే ఈ పైపులైన్ నిర్మాణం జరుగుతుందా అనే సందేహాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా ప్రస్తుతం వైరా రిజర్వాయర్ కుడికాల్వ హెడ్‌స్లూయిస్ ముందు జరుగుతున్న పైపులైన్ నిర్మాణ తీరుతెన్నులు 'నవ్విపోదురుగాక నాకేంటి' అన్న తీరుగా ఉందని పలువురు ఎద్దేవా చేస్తున్నారు. ఎంతో పటిష్టమైన డక్టయిల్ ఐరన్(డీఐ) పైపులను వాడుతున్నామని, అనేక దశాబ్దాలపాటు ఎలాంటి లీకులు, పటిష్టతకు ఢోకా లేదని ప్రభుత్వం, ఇంజనీరింగ్ అధికారులు చేస్తున్న ప్రకటనలకు ఇక్కడ జరుగుతున్న నిర్మాణానికి ఏమాత్రం పొంతన లేకుండా ఉంది.

నీరుగారుతున్న ప్రభుత్వ లక్ష్యం

వందల కోట్లరూపాయలు వెచ్చించి వచ్చే ఏడాది మధ్యనాటికి ఇంటింటికి మిషన్ భగీరథ ద్వారా తాగునీరు సరఫరా చేస్తామని ప్రభుత్వం ప్రకటిస్తున్న నేపథ్యంలో ఇప్పుడు జరుగుతున్న నిర్మాణంతో ఇది సాధ్యమేనా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. వైరా రిజర్వాయర్ నుంచి మిషన్ భగీరథ పథకం ద్వారా మూడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని 12మండలాలకు తాగునీరు సరఫరా చేసేందుకు ప్రభుత్వం పనులు చేపట్టింది. ఇందుకోసం కొణిజర్ల మండలం తనికెళ్లకు సమీపంలోని ముక్రీహిల్స్‌పై 50ఎంఎల్‌డీ సామర్థ్యంతో నీటిశుద్ధి ప్లాంటును నిర్మించారు. వైరా రిజర్వాయర్ నుంచి రావాటర్ ఈ ఎంఎల్‌డీ ప్లాంటుకు తీసుకువెళ్లేందుకు ప్రస్తుతం ఈ పైపులైన్ నిర్మాణం జరుగుతోంది. వైరా రిజర్వాయర్‌కు వెళ్లే రోడ్డు నుంచి కుడికాల్వ పైనుంచి ఈపైపులైన్ నిర్మాణం చేయాల్సి ఉంది. కుడికాల్వ హెడ్‌స్లూయిస్ ముందు నుంచి కాల్వపై నిర్మించిన ర్యాంపు గుండా ఈ పైపులైన్ నిర్మాణం చేస్తున్నారు. అయితే హెడ్‌స్లూయిస్ ముందు భాగంలో 1999-2000మధ్యలో బోడేపూడి సుజల స్రవంతి జీఆర్‌పీ పైపులైన్ వేసి దానిపై సిమెంట్ కాంక్రీట్ నిర్మించారు. దాంతో ఇప్పుడు మిషన్ భగీరథ డీఐ పైపులైన్ దానిపైనుంచి నిర్మించాల్సిన పరిస్థితి ఏర్పడింది. దాంతో కుడికాల్వ డీప్‌కట్ నుంచి దాదాపు ఏడెనిమిది అడుగుల ఎత్తుతో జీఆర్‌పీ పైపులైన్ పైభాగం నుంచి మిషన్ భగీరథ పైపులైన్ నిర్మిస్తున్నారు. అందుకోసం డీఐ పైపును పైభాగంలోని ఇనుపచువ్వలతో ఉన్న సిమెంట్ పొరలు మొత్తం పగులగొట్టి మిగిలిన ఐరన్ పైపుకు వెల్డింగ్‌లు చేసి డీఐ పైపులకు జాయింట్ చేస్తూ అతుకులబొంతగా హెచ్చుతగ్గులతో ఈ పైపులైన్ నిర్మిస్తున్నారు. అంతేకాకుండా రోడ్డు మధ్యలో ఈ పైపులైన్ ఉండటంతో పైపులైన్ పైభాగంలో 8ఎంఎం సువ్వలను ఉపయోగించి సిమెంట్ కాంక్రీట్ వేస్తున్నారు. వాస్తవంగా కుడికాల్వ హెడ్‌స్లూయిస్, కాల్వపై ఉన్న కాజ్‌వే మధ్యనుంచి జీఆర్‌పీ పైపులైన్‌తో సంబంధం లేకుండా మిషన్ భగీరథ డీఐ పైపులైన్ నిర్మించే అవకాశముంది. కనీసం ఆ విషయాన్ని కూడా పరిగణలోకి తీసుకోకుండా నెలరోజుల నుంచి ఈ అతుకులబొంత పైపులైన్ నిర్మాణం కోసం తంటాలు పడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఈ పైపులైన్ నిర్మాణ పటిష్టత గురించి ఆలోచించి తగు చర్యలు తీసుకోనట్లయితే బ్లోఅవుట్‌లాగా ఏదో ఒక సందర్భంలో ఇక్కడ పైపులైన్లు పగిలిపోవడం తథ్యమనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.



నిజామాబాద్ జిల్లా పోచంపాడ్ వద్ద ఎస్సారెస్పీ 'పునరుజ్జీవ' పనులకు శంకుస్థాపన చేస్తున్న సీఎం కేసీఆర్



పైలాన్‌ను ఆవిష్కరిస్తున్న కేసీఆర్

జన గోదారి

ఎస్సారెస్పీ 'పునరుజ్జీవ' సభ సక్సెస్

అన్నిదారులూ 'సాగర'ం వైపే.. ఎటూ చూసినా జనమే జనం.. వెరసి గోదారి జనసంద్రంగా మారింది. ముఖ్యమంత్రి కేసీఆర్ గురువారం నిజామాబాద్ జిల్లా పోచంపాడ్ వద్ద శంకుస్థాపన చేసిన ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకానికి రాష్ట్ర నలుమూలల నుంచి టీఆర్ఎస్ శ్రేణులతో పాటు అన్నదాతలు లక్షలాదిగా తరలొచ్చారు. అనంతరం నిర్వహించిన సభలో సీఎం కేసీఆర్ ప్రసంగం ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. మొత్తమ్మీద సీఎం 'పునరుజ్జీవ' సభ సక్సెస్ కావడంతో టీఆర్ఎస్ శ్రేణుల్లో నూతనోత్తేజం నెలకొంది.

- ఆంధ్రజ్యోతి, నిజామాబాద్



పోచంపాడ్ సభా వేదికపై ప్రజలకు సీఎం అభివాదం



తండ్రి ప్రసంగిస్తుండగా.. ఫొటో తీస్తున్న తనయ, నిజామాబాద్ ఎంపీ కవిత



ఎస్సారెస్పీ వద్ద భారీగా స్తంభించిన ట్రాఫిక్



సభలో కేసీఆర్‌కు ఆత్మీయ సన్మానం





మాట్లాడుతున్న మంత్రులు హరీశ్‌రావు, పోచారం



ఎండవేడిమికి తట్టుకోలేక పేపర్లను అడ్డు పెట్టుకున్న మహిళలు



థాయ్‌లాండ్‌లోని చియాంగ్ మాయ్ పట్టణానికి సమీపంలో ఉన్న అడవుల్లో ఓ ఏనుగుల సంరక్షణ కేంద్రం ఉంది. దాని పేరు 'మేసా ఎలిఫెంట్ క్యాంప్'. అక్కడ చూస్తే.. ఓ వైపు ఏనుగులు.. ఫుట్‌బాల్‌తో బిజీగా ఆడుకుంటుంటాయి. ఇంకో వైపు గొప్ప కళాకారులకి మల్లే.. కాన్వాస్‌పై అందంగా బొమ్మలేస్తుంటాయి. మరోవైపు సందర్శకులను అంబారీపై కూర్చొపెట్టుకుని అరణ్య సోయగాల్ని చూపిస్తుంటాయి. జలకాలాడుతూ ఆనందించేవి కొన్నయితే.. భారీ దుంగలు మోస్తూ శ్రమించేవి ఇంకొన్ని.

ఎలిఫెంటాస్టిక్ ఆర్ట్

థాయ్‌లాండ్‌కు, ఏనుగులకు మధ్య ఎన్నో ఏళ్ల అనుబంధం! అందుకే థాయ్‌లాండ్ వాసులకు ఏనుగులంటే అమితమైన ప్రేమ. థాయ్‌లాండ్‌లో ఏనుగుల సంఖ్య కూడా ఎక్కువే. వాటి సంరక్షణ కోసం చియాంగ్ మాయ్‌లో 'మేసా ఎలిఫెంట్ క్యాంప్' అనే ఓ సంరక్షణ కేంద్రం ఉంది. అందులో ఏనుగుల బాగోగులు చూడటంతో పాటు, వాటికి రకరకాల విద్యలు నేర్పిస్తారు. మేసా క్యాంప్‌లోని ఏనుగులు ఫుట్‌బాల్ ఆడతాయి, రన్నింగ్ రేసులో పాల్గొంటాయి. ముఖ్యంగా అందంగా బొమ్మలేస్తాయి. సందర్శకులను ప్రేమతో ఆశీర్వదిస్తాయి.



ఒకప్పటితో పోల్చితే థాయ్‌లాండ్‌లో ఏనుగులు సంఖ్య చాలా తగ్గిపోయింది. వాటి సంఖ్యను పెంచాలనే ఉద్దేశంతోనే 'మేసా ఎలిఫెంట్ క్యాంప్' ప్రారంభమైంది. అంతేకాదు వయసు అయిపోయిన, గాయపడిన ఏనుగులకు రక్షణ కల్పించాలన్నది కూడా ఈ క్యాంప్ ఉద్దేశం. ఎన్నో స్వచ్ఛంద సంస్థలు ఈ సంరక్షణ కేంద్రానికి తమ వంతు సాయాన్ని అందిస్తున్నాయి. 'చూచార్ట్ కల్మపిజిత్' అనే పర్యావరణవేత్త 'మేసా ఎలిఫెంట్ క్యాంప్'ను స్థాపించాడు.



'మావటి' కోర్సు

సింహాలను కూడా భయపెట్టే ఏనుగులను.. చిన్న చిన్న సైగలతోనే కంట్రోల్ చేయడమంటే మాటలా? అది 'మావటి'కి మాత్రమే సాధ్యం. ఏనుగులను ఎలా అదుపులో పెట్టుకోవాలి? ఏనుగులకు ఏ వేళల్లో ఆహారం తినిపించాలి? ఎంత వరకు తినిపించాలి? వాటితో ఎలా కమ్యూనికేట్ కావాలి? ఏనుగులను ఎలా చూసుకోవాలి? మొదలైన ఎన్నో అంశాలు తెలుసుకోవాలంటే 'మేసా క్యాంప్'లో నేర్పించే 'బేసిక్ మాహౌట్ కోర్సు'లో చేరాల్సిందే.

- మేసా క్యాంప్‌లో ఉండే దాదాపు ఓ పది ఏనుగులు బొమ్మలు వేయడంలో మంచి పట్టు సాధించాయి. కాన్వాసులపై అవి చకచకా బొమ్మలు గీసేస్తుంటాయ్.
- కళాకారులు వాటికి బొమ్మలు వేయడంతో శిక్షణ ఇస్తారు. వారి సూచనల ఆధారంగా కాన్వాసులపై అందమైన బొమ్మలు వేస్తుంటాయి. కొన్ని ఏనుగులు రంగుల్ని తొండంలో నింపుకుని కాన్వాస్‌పై చిమ్మేస్తాయి. అంతే ఓ 'ఆర్ట్' రెడీ అయిపోతుంది.
- అవి వేసిన చిత్రాలు దాదాపు 17 వేలు మొదలుకొని లక్ష రూపాయల వరకు ధర పలుకుతున్నాయి.
- ఏనుగులు వేసిన చిత్రాలతో అక్కడ 'ద ఎలిఫెంట్ ఆర్ట్ గ్యాలరీ'ని ఏర్పాటు చేశారు. దేశ, విదేశీ సందర్శకులను ఇవి ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. సందర్శకులు వారికి నచ్చిన పెయింటింగ్‌లు వీటితో వేయించుకునే సదుపాయం కూడా ఉంది.
- పెయింటింగ్స్ అమ్మగా వచ్చిన డబ్బులను, ఏనుగుల సంరక్షణ కోసమే వినియోగిస్తారు.
- ప్రకృతి సిద్ధమైన రంగులను ఉపయోగిస్తారు.
- ఏనుగులకు సౌకర్యవంతంగా ఉండే బ్రష్‌లను ప్రత్యేకంగా తయారు చేశారు.
- తొమ్మిది సంవత్సరాల క్రితం చైనాకు చెందిన కళాకారుడు మొదటగా వీటికి శిక్షణ ఇచ్చారు.

జంతర్‌మంతర్

1. శఆయం ▶ ....
2. రుబవు ▶ ....
3. రువత ▶ ....

జంబ్లింగ్ వర్డ్స్

1. BWLO ▶ ....
2. HROE ▶ ....
3. SWET ▶ ....

రంగులు వేయండి



మీకు తెలుసా?

ప్రపంచవ్యాప్తంగా ఎవరి ఫేస్‌బుక్ అకౌంట్ అయినా బ్లాక్ చేయచ్చు... కానీ మార్క్ జుకర్ బర్గ్ ఖాతా మాత్రం ఎవరూ బ్లాక్ చేయలేరు. కావాలంటే ప్రయత్నించి చూడండి.




ఔనా!

మన కనురెప్పలు కంటిగుడ్డుపై సులువుగా కదలాడేందుకు రోజూ కనీసం 5 నుంచి 10 ఔన్సుల ప్రత్యేకమైన ద్రవం ఉత్పత్తి అవుతుంది.



దారి కనుక్కోండి



పదాలు గుర్తించండి



Peter Pan
Captain Hook
Never Land
Shadow
Fairy
Tinkerbell
Flying
Magic

L	Y	N	Y	L	G	H	R	T	V	Z
J	U	U	K	Q	N	Q	T	I	P	Z
C	W	V	O	W	I	H	D	N	J	R
K	A	O	F	A	Y	H	J	K	H	Z
X	W	P	D	Q	L	N	U	E	Y	O
W	A	W	T	A	F	J	Y	R	V	L
C	U	D	K	A	H	R	T	B	N	M
J	D	M	O	J	I	S	Q	E	R	D
S	T	E	M	A	G	N	V	L	M	D
H	V	W	F	V	X	E	H	L	I	W
M	A	G	I	C	R	T	U	O	X	M
A	Q	N	K	L	D	D	U	M	O	Q
O	U	N	A	P	R	E	T	E	P	K
V	N	N	E	O	B	K	C	M	P	G
L	D	A	M	H	O	X	F	E	T	E

చుక్కలు కలపండి



నవ్వుల్ నవ్వుల్

యాచకుడు : అమ్మా! కాస్త అన్నం ఉంటే పెట్టండి తల్లీ!
అక్షిత : వంట పూర్తి కాలేదు. తరువాత రా!
యాచకుడు : తల్లీ! నా మొబైల్ నెంబర్ నోట్ చేసుకో! వంట పూర్తి కాగానే ఒక్క మిస్డ్ కాల్ ఇవ్వమ్మా! క్షణాల్లో వచ్చేస్తాను.
అక్షిత : !!!!!!!!!!!!!!

జవాబులు


చెప్పగలరా? : పగలు జంతర్‌మంతర్ : 1. ఆశయం 2. బరువు 3. తరువు జంబ్లింగ్ వర్డ్స్ : 1. BLOW 2. HERO 3. WEST

తక్షణమే చర్యలు ప్రారంభించాలి

భద్రాచలం: దక్షిణ అయోధ్యగా ప్రసిద్ధి గాంచిన భద్రాచలం వద్ద పవిత్ర గోదావరి కాలుష్య కోరల్లో చిక్కుకోవడంతో భక్తులు ఎంతగానో మనో వేదన చెందుతున్నారు. దీనిపై వరుస కథనాలు ప్రచురిస్తున్న 'ఆంధ్రజ్యోతి'పై పలువురు ప్రశంసల వర్షం కురిపించారు. గోదావరి పరిరక్షణ చర్యలు అధికారులు తక్షణమే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో భద్రాచలానికి చెందిన పలువురు ప్రముఖుల మనోగతాలు..

దక్షిణ అయోధ్య ప్రతిష్టకు భంగం

● సున్నం రాజయ్య, భద్రాచలం శాసన సభ్యులు



భద్రాచలంలో గోదావరి స్నాన ఘట్టాల వద్ద మురుగునీరు కలవడమంటే.. దక్షిణ అయోధ్య ప్రతిష్టకు భంగం కలిగినట్టే. పట్టణ మురుగునీరు గోదావరిలో కలిపే స్లూయిస్‌ను మరో చోట ఏర్పాటు చేయాలని గతంలోనే ప్రభుత్వానికి, అధికారులకు చెప్పినా పట్టించుకోలేదు. ఇప్పటికైనా దక్షిణ అయోధ్య ప్రాశస్త్యాన్ని గుర్తించి ప్రత్యామ్నాయంపై దృష్టిసారించాలి. ఇందు కోసం ప్రభుత్వం, అధికారులపై ఒత్తిడి తెచ్చి పరిష్కారించేలా కృషి చేస్తా.

హైకోర్టును ఆశ్రయిస్తాం

● పీవీ కృష్ణమాచారి, తెలంగాణ ఎన్విరాన్‌మెంట్‌ప్రొటక్షన్ సొసైటీ అధ్యక్షుడు



పరిశ్రమలు, నివాస ప్రాంతాల నుంచి వచ్చే వ్యర్థాలు గోదావరిలో కలుస్తుండటంతో.. జలచరాలు అంతరించి పోతున్నాయి. మరో వైపు ప్రజలకు అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. ఈ సమస్యపై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో సమస్య జటిలమవుతోంది. ఇంతటి ప్రాధాన్యమున్న ఈ సమస్యపై ప్రభుత్వం, అధికారులు స్పందించాలి. లేదంటే హైకోర్టును ఆశ్రయిస్తాం.

అధికారులు సత్వరం స్పందించాలి

● కేఈస్థలశాయి,స్థానాచార్యులు, భద్రాద్రి దేవస్థానం



గోదావరిలో మురుగునీరు కలుస్తుండటం వల్ల సమస్యలు తలెత్తుతున్న విషయంపై ఇప్పటికే చర్చించాం. ఈ విషయాన్ని మాస్టర్‌ప్లాన్‌పై చర్చ జరిగిన సమయంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వద్ద ప్రస్తావించాం. మంత్రి తుమ్మల ఇందుకు సానుకూలంగా స్పందించారు. అధికారులు ఈ సమస్య పరిష్కారానికి సత్వరమే స్పందించాల్సి ఉంది.

భక్తుల మనోభావాలు గుర్తించాలి

● అభినవమొల్ల చక్రవర్తుల లక్ష్మీనర్సమ్మ, భద్రాచలం



మురుగునీరు తేవడం అపరాధమే. ప్రభుత్వం, అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వం స్వచ్ఛ భారత్ పథకం పుణ్యక్షేత్రమైన భద్రాచలంలో అమలవకపోవడం శోచనీయం. మీడియాలో చూడటానికి, పత్రికల్లో చదవడానికే కాకుండా ప్రభుత్వం, అధికారులు గుర్తించి చిత్తశుద్ధితో చర్యలు చేపట్టాలి.

మాస్టర్‌ప్లాన్‌పై చర్చించినప్పుడే సమస్యను గుర్తించాం

కె.ప్రభాకర శ్రీనివాస్, భద్రాద్రి దేవస్థానం ఈవో



భద్రాద్రి మాస్టర్‌ప్లాన్ విషయంపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో చర్చించిన సమయంలోనే ఈ సమస్యను గుర్తించాం. మంత్రి కూడా సాధ్యమైనంత త్వరలో ఈ సమస్యను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. అయితే మాస్టర్ ప్లాన్‌లో ఆలయానికి తీర్థ బిందె కోసం ప్రత్యేక చర్యలు చేపట్టాం. ఈ క్రమంలో సమస్య పరిష్కారానికి నావంతు కృషి చేస్తా.

గోదావరి కాలుష్యంపై...సమగ్ర నివేదిక ఇవ్వండి

● పీసీబీ ఈఈకి కలెక్టర్ ఆదేశం

● 'ఆంధ్రజ్యోతి' కథనాలకు స్పందన

భద్రాచలం వద్ద పవిత్ర గోదావరి కాలుష్య కోరల్లో చిక్కుకుంటున్న వైనంపై 'ఆంధ్రజ్యోతి' వరుస కథనాలను ప్రచురిస్తోంది. ఈ క్రమంలో కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు స్పందించారు. గోదావరి కాలుష్యంపై సమగ్ర నివేదిక అందజేయాలని కాలుష్య నియంత్రణ మండలి(పీసీబీ) ఈఈని ఆదేశించారు. భద్రాచలంలో గోదావరి జల కాలుష్యం తీరుపై క్షేత్రస్థాయి పరిశీలన జరిపి నివేదిక ఇవ్వాలని సూచించామని కలెక్టర్ రాజీవ్ 'ఆంధ్రజ్యోతి'కి వివరించారు. పూర్తిస్థాయి నివేదిక అందిన అనంతరం తదుపరి చర్యల కోసం ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు.

కొరవడిన నిఘా

ఇల్లెందుటౌన్ : పేదల బియ్యం, కిరోసిన్ పెద్దల భోజ్యంగా మారింది. ఫలితంగా ప్రజా పంపిణీ వ్యవస్థ లక్ష్యం నీరుగారుతోంది. అధికారుల నిఘా కొరవడటంతో పేదలకు చేరాల్సిన రూపాయి బియ్యం, కిరోసిన్ పక్కదారిపడుతున్నాయి. కొందరు చౌకధరల దుకాణాల డీలర్లు అక్రమ మార్గంలో బియ్యం, కిరోసిన్ అక్రమంగా తరలిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పేదలకు వచ్చే కోటాను కొందరు డీలర్లు యథేచ్ఛగా ఇతర ప్రాంతాలకు, రైస్ మిల్లులకు తరలిస్తున్నారని తెలుస్తోంది. అక్కడి నుంచి రూపాయి బియ్యం బ్లాక్ మార్కెట్‌కు తరలిపోతున్నాయి. ఇంత జరుగుతున్నా అధికారులు చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇల్లెందు పట్టణంలోని వివిధ బస్తీల నుంచి ప్రతినెలా రూ.లక్షల విలువైన బియ్యం అనుమానం రాకుండా ఆటోల్లో సమీప జిల్లాలకు పక్క రాష్ట్రానికి తరలిస్తున్నారు. గతేడాది ఇల్లెందు మీదుగా మహబూబాబాద్ నుంచి కాకినాడ పోర్టుకు లారీలో తరలిస్తున్న 16టన్నుల రేషన్ బియ్యాన్ని ఇల్లెందు పోలీసులు పట్టుకున్న విషయం తెలిసిందే.

అక్రమానికి కొత్తమార్గం...

కిరోసిన్, బియ్యాన్ని లారీల్లో పెద్ద మొత్తాల్లో తరలిస్తే పట్టుబడతామన్న ప్రమాదాన్ని పసిగట్టిన అక్రమార్కులు బియ్యం, కిరోసిన్ తరలింపునకు కొత్త మార్గాన్ని ఎంచుకున్నారు. రేషన్ బియ్యాన్ని తినలేని కొందరు మధ్యతరగతి కుటుంబాలు బియ్యాన్ని, కిరోసిన్‌ను డీలర్లతోనే విక్రయించడం సర్వసాధారణమైంది. ఇంటింటికి వచ్చి కిలో బియ్యాన్ని రూ. 5 నుంచి రూ. 8 వరకు కొనుగోలు చేసి మిల్లులకు తరలించడం బస్తీలో ప్రతినెలా 15 రోజులపాటు జరిగే తంతుకావడంతో అధికారులు పట్టించుకోకపోవడంతో ఇదే మార్గాన్ని అక్రమార్కులు తమకు అనుకూలంగా మార్చుకున్నారు. కొంతమందితో ఒప్పందం కుదుర్చుకున్న రేషన్ డీలర్లు ఒక్కో ఇంటికి 50 కిలోల నుంచి క్వింటా వరకు అనుమానం రాకుండా కొనుగోలు చేసి అక్కడి నుంచి వారి ఏజెంట్ల ద్వారా దశలవారిగా ఆటోల్లో మహబూబాబాద్‌తోపాటు కాకినాడ పోర్టుకు తరలిస్తున్నారని పలువురు పేర్కొంటున్నారు.



పోలీసులు పట్టుకున్న కిరోసిన్ డబ్బాలు

మిల్లుల్లో పాలిష్ అనంతరం ఇతర పట్టణాలతోపాటు ఇతర రాష్ట్రాలకు సరఫరా చేస్తున్నట్టు స్పష్టమవుతోంది. వివిధ బస్తీల నుంచి ఆటోల ద్వారా సుమారు 50క్వింటాల వరకు దశలవారీగా తరలిస్తున్నట్టు సమాచారం. అంతే కాకుండా పట్టణంలోని కొందరు బియ్యం దుకాణాల యజమానులు గుట్టు చప్పుడు కాకుండా బియ్యం కొనుగోలు చేసి పాలిష్ చేసి అదే బియ్యాన్ని ఎక్కువ ధరలకు అమ్ముతున్నారు. జీసీసీ కేంద్రం నుంచి డీలర్లకు వస్తున్న రేషన్ బియ్యాన్ని కార్డుల ద్వారా కొనుగోలు చేయకుండానే కొంత మంది డీలర్లు మాయాజాలం ప్రదర్శించి ఎక్కువ ధరలకు అమ్మకాలు చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. బియ్యంతో పాటు పేదలకు అందాల్సిన కిరోసిన్‌కూడా నల్లబజారుకే తరలిపోతోంది. ప్రతినెలా తూతూ మంత్రంగా కిరోసిన్ అమ్మకాలు చేసి ఒకరోజుల్లోనే మొత్తం అమ్మినట్లుగా తప్పుడు లెక్కలు సృష్టించి కిరోసిన్‌ను పేదలకు పూర్తిగా ఇవ్వకుండానే ఎక్కువ ధరలకు అమ్ముకుంటున్నారు. డీలర్లతోపాటు కొంత మంది అధికారుల హస్తం, చూసిచూడనట్టు వ్యవహరిస్తుండటంతో ప్రజా పంపిణీ వ్యవస్థ అబాసుపాలవుతోంది. ఇటీవల ఇల్లెందు పట్టణంలో కిరోసిన్ అక్రమ నిల్వలపై పోలీసులు దాడులు నిర్వహించడంతో అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. ఆంబజార్‌లోని రెండు ప్రాంతాల్లో అక్రమ నిల్వలను పోలీసులు స్వాధీనపరుచుకొని కేసులు నమోదుచేశారు. అదే విధంగా బుధవారం రాత్రి కూడా పట్టణంలోని నెం. 2బస్తీలో సలీం ఇంట్లో సుమారు 40 లీటర్ల కిరోసిన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఓ వైపు బియ్యం, మరో వైపు కిరోసిన్ యథేచ్ఛగా.. దర్జాగా నల్లబజారుకు తరలిపోతుంటే నిఘా నిద్రమత్తులో ఉందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ దందాను అరికట్టాలని కోరుతున్నారు.

భూ ప్రక్షాళనకు.. సమాయత్తం

(ఆంధ్రజ్యోతి - కొత్తగూడెం)

ఎన్నోచిక్కుముడులతో.. సంక్లిష్టంగా తయారైన రెవెన్యూ వ్యవస్థతో పాటు.. భూ ప్రక్షాళనకు సిద్ధమైంది రాష్ట్ర ప్రభుత్వం. సమగ్ర భూసర్వేకు యంత్రాంగం సమాయత్తమవుతోంది. ఒక్కో రెవెన్యూ అధికారికి మూడేసి రెవెన్యూ గ్రామాల సర్వే బాధ్యతలను అప్పగించనున్నారు. గ్రామాన్ని యూనిట్‌గా చేసి సర్వే సెటిల్‌మెంట్ కార్యక్రమానికి సంబంధించిన కార్యాచరణ రూపొందించి వీలైనంత త్వరగా సర్వే పూర్తిచేయాలని సీఎం కేసీఆర్ అధికారులను ఆదేశించారు. దీనిపై ఇటీవల ముఖ్యమంత్రి ప్రగతిభవనంలో ఉన్నతస్థాయి సమీక్షను నిర్వహించారు. నిజాం కాలంలో 1936లో చేసిన భూ బందోబస్తు తప్ప మళ్లీ దస్త్రాల ప్రక్షాళన జరగలేదు. దీంతో తరుచూ భూ వివాదాలు తలెత్తి శాంతిభద్రతల సమస్యగా మారుతోంది. వీటికి ముగింపు పలికేందుకు రాష్ట్రంలోని రెవెన్యూ గ్రామాల్లో ఉన్న భూ భాగాన్నంత సర్వే చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. ఏ భూమి ఎంత విస్తీర్ణంలో ఉంది.. ఎవరిపేరు మీద భూములు న్నాయో కూడా తేల్చేందుకు సిద్ధమవుతోంది. దీని కోసం సర్వే ఆఫ్ ఇండియాతోపాటు దేశంలోని వివిధ సర్వే ఏజెన్సీల సహకారాన్ని కూడా తీసుకుని సాంకేతిక పరిజ్ఞానం కలిగిన టెక్నాలజీతో ఉన్న పరికరాలతో ఈ భూ సర్వేలను చేపట్టేందుకు కూడా ప్రభుత్వం సిద్ధమవుతోంది.

సులభతర ప్రక్రియకు కసరత్తు

జిల్లాలో 502రెవెన్యూ గ్రామాలున్నాయి. ఈ గ్రామాల్లో సమగ్ర భూసర్వే నిర్వహించాలంటే మూడు రెవెన్యూ గ్రామాలకు ఒక రెవెన్యూ అధికారి చొప్పున నియమిస్తే మొత్తం 168 మంది అధికారులను సర్వే కోసం నియమించాల్సి ఉంటుంది. సుమారు జిల్లాలో 1.20లక్షలమంది రైతులున్నారు. గిరిజన జిల్లా కావడంతో గతంలో ఉన్న పలు చిక్కుముడులను విప్పి.. పట్టాదార్ పాస్‌పుస్తకాలు, పహాణీ పత్రాలు మరింత సులభంగా ఏర్పాటు చేసేందుకు అధికారులు రంగం సిద్ధం చేస్తున్నారు. తొలుత భూరికార్డుల ప్రక్షాళన జరిగిన తర్వాత ఆ వివరాలన్నింటిని ఆన్‌లైన్‌లో పొందుపరుస్తారు.సర్వే పూర్తయిన తర్వాత కొత్తపాస్ పుస్తకాలు, ప్రతిభూమికి ప్రత్యేక సంఖ్యను కేటాయిస్తారు. అవసరమైతే భూములకు హద్దురాళ్లను కూడా పాతాలని భావిస్తున్నారు. గ్రామస్థాయి రికార్డుల్లో ఉన్న వివరాలే సీసీఎల్‌ఏ వద్ద కూడా ఉండాల్సి ఉంటుంది. ఎక్కడ ఏమార్పు జరిగినా ఆన్‌లైన్‌లోనే అన్నిచోట్ల రికార్డుల్లో మార్చాల్సి ఉంటుంది. అలాగే జరిగిన మార్పు వివరాలను మొబైల్‌ఫోన్లకు మెసేజ్ పంపేలా ఏర్పాట్లు చేస్తున్నారని సమాచారం. అయితే రెవెన్యూ అధికారులు వారికి కేటాయించిన రెవెన్యూ గ్రామాల్లో 15రోజులపాటు సర్వేలు నిర్వహించి ఆ భూముల వివరాలన్నిటిని ఓ కొలిక్కి తీసుకొచ్చి రికార్డు తయారు చేయాల్సి ఉంటుంది. రెవెన్యూ అధికారులకు కలెక్టర్ యంత్రాంగానికిసర్వే నిర్వహించే సమయంలో మిగతా పనులపై దృష్టి పెట్టకుండా కేవలం ఈసర్వేకు పరి మితం చేయాలని ప్రభుత్వం భావిస్తోందని సమాచారం.

'నకిలీ'లకు చెక్‌పడేనా..?

ఈ భూ ప్రక్షాళన జరిగి సమగ్ర భూసర్వే నిర్వహించి రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలను ప్రభుత్వం అందచేస్తే నకిలీ పట్టాదార్ పాస్‌పుస్తకాలకు చెక్‌పడుతుందా..? లేదా..? అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పటికే జిల్లాలోని పలు మండలాల్లో నకిలీ పాస్‌పుస్తకాలను సృష్టించి బ్యాంకు రుణాలను పొందిన వ్యవహారాలు వెలుగులోకి వచ్చాయి. ఈ నేపథ్యంలో కొత్తగా వస్తున్న పట్టాదార్ పాస్‌పుస్తకాలతో అసలు యజమానికి ఇచ్చే హక్కుపత్రాలు సక్రమంగా అందడం వల్ల నకిలీల బెడద అంతరించే అవకాశాలు లేకపోలేదు. అన్నింటిని ఆన్‌లైన్‌లో కంప్యూటరీకరణ చేయడంతో రైతుకు సంబంధించిన కుటుంబ వివరాలు, ఆస్తి వివరాలు సుమారు 13అంశాలతో కూడిన పట్టాదార్ పాస్‌పుస్తకాలు రైతులకు అందించడం వల్ల ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. దీంతో నకిలీల భరతం పట్టేందుకు అవకాశం ఉంటుంది.

ఏజెన్సీలో భూముల కొనుగోళ్లు, అమ్మకాలకు ఇబ్బందులేనా..

జిల్లాలోని 23 మండలాలు పూర్తి ఏజెన్సీ మండలాలు కావడం.. ఇక్కడ 1/70 అమల్లో ఉన్నందున భూముల కొనుగోలు, అమ్మకాలు ఏ మాత్రం జరిగే పరిస్థితి లేదు. ఈ క్రమంలో సమగ్ర సర్వేతో రైతులకు ఏజెన్సీ ప్రాంతంలో ఇబ్బందులు తలెత్తుతాయని ఆందోళన చెందుతున్నారు. ఎప్పుడో తాతల, తండ్రులు క్రయ, విక్రయాలు జరిపిన గిరిజనులు,గిరిజనేతరుల మధ్య ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పుడు పట్టాదార్ పాస్‌పుస్తకాలు రైతుల చేతుల్లో 20ఏళ్ల నుంచి 30ఏళ్లు ఉన్నాయి. కొందరు భూముల్లో వ్యవసాయం చేసుకుంటున్నా.. పట్టాదార్ పాస్ పుస్తకాలు మాత్రం వారి చేతుల్లో లేవు. రికార్డుల్లో ఒకరిపేరు, భూమి మరోకరి పేరుతో స్వాధీనంలో ఉండటంతో అలాంటి భూములకు సమగ్ర భూసర్వే చేపడితే గిరిజన, గిరిజనేతరుల మధ్య కొంత వివాదం ఏర్పడి భూముల రికార్డులు కూడా తారుమారయ్యే అవకాశాలు లేకపోలేదు. ఇప్పటి వరకు జిల్లాలోని పలు మండలాల్లో గిరిజన భూములను గిరిజనేతరులు కొనుగోలు చేసినప్పుడు ఆ భూములకు పట్టాదార్ పాస్‌పుస్తకాలు సక్రమంగా లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. వ్యవసాయ భూములు కూడా ఇటీవలకాలంలో మార్కెట్ ధరకు మించి అధికంగా ధరలు పలకడంతో ఎప్పుడో వారి తాతలు, తండ్రులు అమ్మకాలు చేసుకున్న వారు ప్రస్తుతం కొత్తగా వచ్చే పట్టాదార్‌పాస్‌పుస్తకాలు తమ పేరిట రావాలని కూడా గిరిజనులు కోరుకునే అవకాశాలు లేకపోలేదు. దీంతో ఎంతోకాలంగా తమ స్వాధీనంలో ఉన్న వ్యవసాయ భూములు వారిపేరుతో లేకపోవడం వల్ల ఈ సర్వేవల్ల తమకు నష్టం జరుగుతుందేమోనని కొందరు గిరిజనేతర రైతులు ఆందోళన చెందుతున్నారు. అయితే తెల్లకాగితాలపై మాత్రమేకొందరు భూ విక్రయాలు జరిపినట్లు రాసుకున్నారు. ఇలాంటి భూములపై ఏ రకంగా సర్వేలు జరుపుతారో అధికారులు స్పష్టమైన ప్రకటన చేస్తేనే ఈ ఆందోళన పరిస్థితులు అర్థమవుతుంటాయి. మొత్తంగా ఈ సర్వేతో ఏజెన్సీప్రాంతంలో ఉన్న భూముల ప్రక్షాళన జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.



భక్తులకు సందేశమిస్తున్న స్వామి

న్యాయం, ధర్మం పాటిస్తేనే సార్థకత

● స్వామి త్రిదండి దేవనాథ రామానుజం

పాల్వంచ టౌన్: దేవాలయాలు నిర్మించడం, ఉత్సవాలు జరిపించడం మంచిదేనని, ధర్మం, న్యాయం పాటిస్తేనే సార్థకత లభిస్తుందని హైదరాబాద్ చిన్న జీయర్‌స్వామి ట్రస్ట్ స్వామీజీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్‌స్వామి భక్తులకు బోధించారు. పాల్వంచ భజనమందిర స్థలంలోని రామాలయాన్ని గురువారం ఆయన సందర్శించారు. శ్రీ సీతారామచంద్రస్వామిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ నిర్మాణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. దేవాలయాలు నిర్మాణంతో సమాజం ప్రభావితమవుతుందని, ప్రజలు భక్తి పరులుగా మారి శాంతి నెలకొంటుందన్నారు. ఆనాడు రామరాజ్యం కొరకు శ్రీరాముడు ఆచరించిన మార్గాలను నేటితరం ఆచరించినప్పుడే సమాజం మరింత చైతన్యవంతమవుతోందన్నారు. అటువంటి స్వచ్ఛమైన సుపరిపాలన అందించగలగాలన్నారు. వేదాలు వల్లిస్తే సరిపోదని వాటిని అనుసరించాలన్నారు. సమాజం మనకేమిచ్చిందని ప్రాధాన్యత కాదని సమాజానికి మనమేమిచ్చామన్నదే ప్రతి ఒక్కరు ఆలోచించుకోవాలన్నారు. ప్రతిఫలం కోరుకుంటే పుణ్యం ఉండదన్నారు. అందుకే చెట్లు దైవంతో సమానమని హితోపదేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జలగం వెంకటరావు స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. దేవాలయ అభివృద్ధిని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి రజినికుమారి, ఆలయ కమిటీ చైర్మన్ కొత్తా వెంకటేశ్వర్లు, తహసిల్దార్ గనియా, మునిసిపల్ టౌన్‌ప్లానింగ్ అధికారి తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి వీటీసీ శిక్షణకు ఫీజు మాఫీ చేయాలని వినతి

మణుగూరు రూరల్: సింగరేణి పరిసర ప్రాంతాల్లోని నిరుద్యో యువకులు సింగరేణి సంస్థలో కాంట్రాక్ట్ కార్మికులుగా పనిచేసేం దుకు ముందస్తుగా ఇచ్చే వీటీసీ శిక్షణకు హాజరయ్యే అభ్యర్థులకు శిక్షణ రుసుము మాఫీ చేయాలని సేవా సమితి సభ్యుడు నాజర్ పాషా కోరారు. ఈ మేరకు గురువారం సింగరేణి నిర్వాసిత ప్రాంత యువకులతో కలసి ఎస్వో టు జీఎం నారాయణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బుగ్గ, ఖమ్మంతోగు, పగిడేరు, కూనవరం, విప్పల సింగారం, చెరువు ముందు సింగారం గ్రామాల నిరుద్యోగుల నుంచి శిక్షణ నిమిత్తం వసూలు చేసే రూ. 2400లను మాఫీ చేయాలని, ఏరియా ఆస్పత్రిలో నిచేస్తున్న కాంట్రాక్ కార్మికులకు మెడికల్ రేట్లు తగ్గించాలని కోరారు. కార్యక్రమంలో కుంజా దుర్గా రాణి, నాగేశ్వరరావు, శశికళ, రాంప్రసాద్ పాల్గొన్నారు.

15లోగా ఇన్‌స్పైర్ నామినేషన్లు పూర్తిచేయాలి

● వీడియో కాన్ఫరెన్స్‌లో ఎస్‌సీఆర్‌టీ డైరెక్టర్

కొత్తగూడెం అర్బన్: సైన్స్ ఉపాధ్యాయులు 15లోగా ఇన్‌స్పైర్ నామినేషన్స్ పూర్తిచేయాలని ఎస్‌సీఆర్‌టీ డైరెక్టర్ శేషుకుమారి విద్యా శాఖాధికారులను ఆదేశించారు. గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్, కస్తూర్బా, మోడల్, ఆశ్రమ, గురుకుల పాఠశాలల్లో తప్పనిసరిగా ఇన్‌స్పైర్ నామినేషన్స్ పూర్తిచేయాలని ఆదేశించారు. నామినేషన్స్ పూర్తిచేయని పాఠశాలలపై చర్యలు తీసుకోవలసిందిగా డీఈవోలను ఆదేశించారు. అటల్ ప్రయోగశాలల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎంపికైన ఒక్కో పాఠశాలకు రూ.10లక్షల నుంచి రూ.15లక్షల వరకు మంజూరవుతాయన్నారు. ఆ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య 400 మంది ఉండాలని సూచించారు. సైన్స్ డ్రామాలు, విజ్ఞాన ప్రదర్శనలపై విద్యార్థులకు తర్ఫీదునివ్వాలని సెప్టెంబర్‌లోగా జిల్లా స్థాయి పోటీలు పూర్తిచేయాలని ఆదేశించారు. అనంతరం కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ జి. కిషన్ మాట్లాడుతూ అన్ని పాఠశాలల్లో విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్ అప్‌లోడ్ చేయాలని సూచించారు.

కోల్ఇండియాలో స్వచ్ఛపక్వాడ్

● వీడియో కాన్ఫరెన్స్‌లో కేంద్ర బొగ్గుగనుల శాఖ కార్యదర్శి సుశీల్‌కుమార్ ● సింగరేణిలోనూ నిర్వహిస్తాం: సీఎండీ శ్రీధర్

ఆంధ్రజ్యోతి, కొత్తగూడెం: స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర బొగ్గుగనుల మంత్రిత్వశాఖ ఆగస్టు 16నుంచి పక్షం రోజులపాటు స్వచ్ఛపక్వాడ్ కార్యక్రమాన్ని దేశ వ్యాప్త బొగ్గు పరిశ్రమల్లో నిర్వహించాలని నిర్ణయించిందని, సింగరేణి కూడా పాల్గొనాలని కేంద్ర బొగ్గుశాఖ కార్యదర్శి సుశీల్ కుమార్ పిలుపునిచ్చారు. గురువారం న్యూఢిల్లీ నుంచి ఆయన దేశ వ్యాప్తంగా ఉన్న సుమారు 10 ప్రభుత్వరంగ బొగ్గు పరిశ్రమల ఉన్నతాధికారులతో బుధవారం టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్‌లో హైదరాబాద్ సింగరేణి సీఎండీ శ్రీధర్ పాల్గొన్నారు. స్వచ్ఛ పక్వాడ్ (పరిశుభ్రత- పారిశు ద్యంపై పక్షంరోజులు) కార్యక్రమానికి స్వాతం త్ర్య దినోత్సవాన శ్రీకారం చుట్టి 16 నుంచి అన్ని బొగ్గు గనుల పరిశ్రమల్లో విజయవంతంగా నిర్వహించాలని, ఆయా ఏరియాల్లో దీనికి సంబంధించిన కార్యక్ర మాలపై పోటీలు జరిపి, ఫలితాలను, నివేదికలను తమకు పంపాలని, అత్యుత్తమ కార్యక్రమ నిర్వాహకులకు బహుమతులు అందజేస్తామన్నారు. ఏరియాల్లోని ఆసుపత్రులు, పాఠశాలలు, కాలనీల్లో పరిసరాల పరిశుభ్రత, పారిశుధ్యం, మొక్కలు నాటడం వంటి పలు అంశాలపై స్వచ్ఛ పక్వాడ్‌లో పోటీలు ఉంటాయన్నారు. ఈ సందర్భంగా సీఎండీ శ్రీధర్ మాట్లాడుతూ సింగరేణి ఏరియాల్లో స్వచ్ఛపక్వాడ్‌ను విజయవంతంగా అమలుచేస్తామన్నారు. ఇప్పటికే సింగరేణి వ్యాప్తంగా కోటి మొక్కలు నాటే కార్యక్రమం ఉధృతంగా సాగుతోందని, స్వచ్ఛపక్వాడ్‌లో భాగంగా అన్ని అంశాలపై ఏరియాల వారీగా అవగాహన కలిగించి, పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జీఎం సీడీఎన్ కిషన్‌రావు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న శ్రీధర్

సర్ఫేస్ మైనర్‌ను యాజమాన్యమే నిర్వహించాలి: ఏఐటీయూసీ

ఇల్లెందుటౌన్: కోయగూడెం ఓసీలో యాజమాన్యం ఒప్పందాలకు విరుద్ధంగా ప్రైవేటీకరణకు పూనుకుంటోందని ఏఐటీయూసీ సెంట్రల్ డిప్యూటీ కార్యదర్శి సారయ్య ఆరోపించారు. సంఘం కార్యాలయంలో గురువారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2003లో అనేక ఉద్యమాలు చేసిన ఫలితంగా సర్ఫేస్ మైనర్‌ను యాజమాన్యమే నిర్వహించేలా ఒప్పందం జరిగిందన్నారు. ఫిట్-3లో సర్ఫేస్ మైనర్‌తోపాటు ప్రవేట్ యాజమాన్యానికి ఇచ్చేందుకు యాజమన్యం చేస్తున్న ప్రయత్నాలు విరమించుకోవాలన్నారు. లేని పక్షంలో కోర్టుకు వెళతామన్నారు. గుండాల ప్రాంతంలో 2018లోనే నూతన బావులు తీస్తామని ప్రకటించిన యాజమాన్యం ఇప్పటి వరకు ఆ ఊసే లేదన్నారు. సమావేశంలో ఏఐటీయూసీ నాయకులు వలీ, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సారయ్య

విద్యుత్ ఎన్నికలపై సందిగ్ధం

● విలీన జాబితా లొసుగులు
● కాంట్రాక్టు కార్మికుల ఆందోళన
● తేల్చుకోలేకపోతున్న సంఘాలు

కేటీపీఎస్(పాల్వంచ): విద్యుత్ సంస్థల్లో తొలి సారి నిర్వహించ తలపెట్టిన గుర్తింపు సంఘం ఎన్నికలు సందిగ్ధంలో పడ్డాయి. విద్యుత్ సంస్థల్లో సుమారు 20వేలమంది కార్మికులు పనిచేస్తున్నారు. జెన్‌కోలో సుమారు 4వేలమంది, మిగతా 16వేల మంది కార్మికులు విద్యుత్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీలో పనిచేస్తున్నారు. విద్యుదుత్పత్తి కేంద్రాల కార్మికులకు యాజమాన్యం గుర్తింపు కార్డులు ఇచ్చింది. విద్యుత్ సరఫరా సంస్థల కార్మికులకు నేటికి గుర్తింపు కార్డులు లేవు. ఈ క్రమంలో కార్మికశాఖ విద్యుత్‌సంఘ ఎన్నికలను ప్రకటించింది. ఆగస్టు ఎనిమిదిన ఎన్నికలు నిర్వహిస్తామని షెడ్యూల్ విడుదల చేసింది. అయితే విద్యుత్ కార్మికులు ఓటువేయడానికి నిర్దిష్టమైన గుర్తింపు కార్డులు లేక పోవడంతో పాటు మరిన్ని సమస్యలు ఉత్పన్నమౌతాయని కార్మిక సంఘాలు విద్యుత్ అధికారులకు సూచించాయి. కార్మికశాఖ కమిషనర్ గంగాధర్ నేతల అభిప్రాయాన్ని ఏకీభవించారు. అన్ని సమస్యలను అధిగమించి సెప్టెంబర్ ఎనిమిదిన ఎన్నికలు నిర్వహిస్తామని ప్రకటించారు. కాగా ఇటీవల కాంట్రాక్టు కార్మికులను ఆయా సంస్థల్లో విలీనం చేస్తూ ప్రభుత్వం నిర్ణయం .. రెండురోజుల్లోనే ఉత్తర్వులు వెలువడ్డాయి. విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల్లో పనిచేసే సుమారు రెండు వేలమందిని క్రమబద్ధీకరించాల్సి ఉంది. పలురకాల లోసుగులతో జాబితా విడుదలైందని కార్మికులు ఆందోళన బాట పట్టారు. కేటీపీఎస్‌లో ఆందోళనలు ఉధృతంగా జరిగాయి. ఆందోళనలకు రాజకీయ నేతలు సంఘీభావం తెలిపారు. అప్పట్లోనే ఐదుగురు కాంట్రాక్టు కార్మికులు సైలో ఎక్కి ఆత్మహత్యయత్రం చేయగా ఇద్దరు కార్మికులు కిరోసిన్, పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యకు యత్నించారు. బొల్లోరి గూడేనికి చెందిన కేటీపీఎస్ అయిదోదశ సైలో విభాగం కాంట్రాక్టు కార్మికుడు కేశబోయిన నాగేశ్వర రావు కర్మాగారం ఆవరణలోనే పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడగా విద్యుత్ గుర్తింపు సంఘం ఎన్నికలు సందిగ్ధంలో పడ్డాయి. ఎన్నికలకు 25రోజుల గడువు మాత్రమే ఉన్ననేపద్యంలో కాంట్రాక్టు కార్మికుల సమస్య ప్రధాన చర్చకు దారితీస్తోంది.



కార్మికుల పక్షాన పోరాడాల్సిన నాయకులు ఎన్నికలపై దృష్టిపెడితే కార్మికుల్లో వ్యతిరేకత వచ్చే అవకాశం ఉండటంతో నాయకులు ఎటూతెల్చుకోలేకపోతున్నారు. ప్రధాన కార్మిక సంఘాల నేతలు హైదరాబాద్‌లోనే ఉండి పరిస్థితులను సమీక్షిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో ఎన్నికలు జరుగుతాయో లేదో...అర్థం కావడం లేదని కార్మికులు పేర్కొంటున్నారు.

మధుపై ఉపా, రాజద్రోహం కేసులెత్తేయాలి

● మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య
● ఎన్డీ ఆధ్వర్యంలో ప్రదర్శన

కొత్తగూడెం టౌన్: సీపీఐ (ఎంఎల్) ఎన్‌డీ నాయకుడు ఆవునూరి మధుపై పెట్టిన ఉపా, రాజద్రోహం కేసులను ఎత్తేయాలని మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, జె.సీతారామయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆధ్వర్యంలో గురువారం కొత్తగూడెంలో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఆర్యవైశ్యసత్రంలో జరిగిన సదస్సులో మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, జే. సీతారామయ్య మాట్లాడారు. పోలీసులు గార్ల ప్రాం తంలో మధును పట్టుకుని అనేక చిత్రహింసలు పెట్టి అనేక అక్రమ కేసులను బనాయించారన్నారు. మధుతోపాటు అరెస్టు చేసిన శాంతారావు, కంపాటి ప్రసాద్‌లను సైతంవేర్వేరు పోలీస్‌స్టేషన్లలో తిప్పుతూ విషయాలు చెప్పాలని చిత్రహింసల పాలుజేస్తున్న పోలీసుల దౌర్జన్యాన్ని ఖండిస్తున్నామన్నారు. మహబూబాబాద్ ఎస్పీ దొంగ తుపాకులు, సామగ్రిని పెట్టి ఆయుధాలతో దొరికాడని అసత్య ప్రచారాన్ని చేయడాన్ని ప్రజాస్వామిక వాదులు ఖండించాలన్నారు. తెలంగాణ పోరాటంలో ప్రధానపాత్ర పోషించిన మధును తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం రాజద్రోహిగా సృష్టించడం సిగ్గుచేటన్నారు. అప్పట్లో ఆమరణదీక్ష చేస్తున్న కేసీఆర్‌ను ఖమ్మం తరలిస్తుంటే న్యూడెమోక్రసీ సారథ్యంలో కేసీఆర్‌ను కాపాడుకోవడాన్ని గుర్తుచేశారు. ప్రజాసంక్షేమం కోసం పాటుపడుతున్న నాయకత్వాన్ని ఇలా నిర్బంధించడం సరైంది కాదన్నారు. తక్షణమే మధు, ఇతర సభ్యులపై పెట్టిన అక్రమ కేసులను తక్షణం ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌డీ కొత్తగూడెం డివిజన్ కమిటీ నాయకులు ఎస్‌కె. ఉమర్, పీవోడబ్ల్యు రాష్ట్ర కార్యదర్శి అరుణ, మాచర్ల సత్యం, కందగట్ల సురేందర్, వై. గోపాలరావు, ఎన్. సంజీవ్, సతీష్, గౌని నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పాల్వంచ రూరల్: ప్రజల్లో మమేకమై పనిచేస్తున్న సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ వరంగల్, కొత్తగూడెం రీజినల్ కార్యదర్శి మధుపై పెట్టిన రాజద్రోహం కేసును ఎత్తివేయాలని ఎన్డీ నాయకులు ముద్దాబిక్షం డిమాండ్ చేశారు. పాల్వంచలో గురువారం జరిగిన సమావేశం అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం ఈకార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ ఎన్డీ నాయకులు నూపాభాస్కర్, జి.ప్రభాకర్, కె.కిషోర్, ఎన్.సరోజిని, పద్మ, వేల్పుల రమేష్, ఆర్.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న గుమ్మడి నర్సయ్య

నేడు విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక

అశ్వారావుపేట/దమ్మపేట: విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదికను మండలపల్లి సబ్‌స్టేషన్‌లో శుక్రవారం నిర్వహించనున్నట్లు ట్రాన్స్‌కో సత్తుపల్లి డీఈ టీ.వెంకటేశ్వర్లు గురువారం విలేకరులకు తెలిపారు. వరంగల్ నుంచి అధికారులు హాజరవుతారని అశ్వారావుపేట, దమ్మపేట వినియోగదారులు సమస్యలపై విన్నవించుకోవచ్చన్నారు. సమస్యల పరిష్కారానికి వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నులిపేస్తే ఆరోగ్యం పదిలం

నులిపురుగుల నివారణ దినోత్సవ సదస్సుల్లో వక్తలు ● నియోజకవర్గ వ్యాప్తంగా ప్రదర్శనలు ● పిల్లలకు ట్యాబ్లెట్ల అందజేత

నులిపురుగుల నివారణతో చిన్నారుల ఆరోగ్యం పదిలంగా ఉంటుందని వైద్యులు పలువురు పేర్కొన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా గురువారం నియోజకవర్గ వ్యాప్తంగా కార్యక్రమాలు, ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు ట్యాబ్లెట్లు అందజేశారు.

అశ్వారావుపేట/ అశ్వారావుపేట రూరల్/ టౌన్: మండలంలోని వినాయకపురం, గుమ్మడివల్లి ప్రభుత్వ వైద్యశాలల వైద్యులు హరీశ్, స్వాతి ఆధ్వర్యంలో నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు మాత్రలు వేశారు. ఈసందర్భంగా వైద్యఆరోగ్యశాఖ, ఐసీడీఎస్ సిబ్బంది గ్రామాల్లో ప్రదర్శనలు నిర్వహించారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు కార్యక్రమాన్ని ప్రారంభించారు. వినాయకపురం, గుమ్మడివల్లి ప్రభుత్వ వైద్యశాలల పరిధిలో 17,579మందికి మాత్రలు పంపిణీ చేయాల్సి ఉండగా.. 11,766మందికి మాత్రలు వేశారు. కార్యక్రమాల్లో సర్పంచ్‌లు నార్లపాటి సత్యావతి, కారం ఎర్రయ్య, పొట్టా రాజులు, హెచ్ఎస్ శ్రీను, రమణారావు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


కావడిగుండ్ల పాఠశాలలో విద్యార్థులకు మాత్రలు వేస్తున్న వైద్యసిబ్బంది


ములకలపల్లిలో మాత్రలు వేస్తున్న జడ్పీటీసీ సభ్యుడు అంజి

దమ్మపేట: దమ్మపేట అర్బన్ కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో నులిపురుగుల మందుల పంపిణీ కార్యక్రమం జరిగింది. స్థానిక సర్పంచ్ బాలాజీ, వైద్యాధికారులు డా.సుధీర్, డా.శశిధర్, సీడీపీవో ప్రభావతి కార్యక్రమన్ని ప్రారంభించి మందు మాత్రల వినియోగంపై అవగాహన కల్పించారు.

అన్నపురెడ్డిపల్లి: అన్నపురెడ్డిపల్లిలోని ఉప ఆరోగ్య కేంద్రంలో చిన్న పిల్లలకు నులిపురుగుల నివారణ టాబ్లెట్లను వేశారు. చిన్న పిల్లల్లో నులి పురుగుల నివారించగలిగితే అనేక రుగ్మతలు తొలగి పూర్తి ఆరోగ్యవంతులుగా జీవిస్తారని మెడికల్ ఆఫీసర్ ప్రియాంక తెలిపారు. కార్యక్రమంలో పీహెచ్ఎన్ పూలమ్మ, హెచ్ఈఓ కృష్ణయ్య, ప్రిన్సిపాల్ ఏంజెల్, హెచ్ఎస్ రామారావు, హెచ్‌వి కోటేశ్వరరావు, ఏఎన్ఎం నాగజ్యోతి, పాల్గొన్నారు.

ములకలపల్లి: జాతీయ నులి పురుగు నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో జడ్పీటీసీ బత్తుల అంజి విద్యార్థులకు నులిపురుగు నివారణ టాబ్లెట్స్‌ను పంపిణీని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రతీ విద్యార్థికి ట్యాబ్లెట్లు అందించాలని వైద్య సిబ్బందిని కోరారు. కార్యక్రమంలో వైద్యాధికారిణి ప్రియత, ఎంఈవో శ్రీరామ్మూర్తి, హెచ్ఈవో వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గురుకులాల ఇగ్నైట్ ఫెస్ట్ ప్రారంభం

దమ్మపేట: జిల్లాలో ఉన్న ఏడు గిరిజన గురుకుల జూనియర్ కళాశాలల స్థాయి ఇగ్నైట్ ఫెస్ట్ గురువారం దమ్మపేటలోని అంకంపాలెం గురుకులంలో ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో భాగంగా రెండు రోజుల పాటు వివిధ విభాగాల్లో విద్యార్థులకు పోటీలు నిర్వహించనున్నారు. గురువారం క్విజ్, డిబేట్, ఎస్సే రైటింగ్ తదితర పోటీలు నిర్వహించారు. శుక్రవారం కల్చరల్ యాక్టివిటీస్, యూత్ పార్లమెంటు పోటీలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.


పరీక్ష రాస్తున్న విద్యార్థులు

'పింఛన్ భిక్ష కాదు హక్కు'

సీపీఎస్ రద్దు చేయాలని ఉపాధ్యాయుల ధర్నా

దమ్మపేట: పింఛన్ భిక్ష కాదని ఉద్యోగుల హక్కని ఉపాధ్యాయ సంఘాల నాయకులు అన్నారు. గురువారం దమ్మపేట తహసీల్దార్ కార్యాలయం ఎదుట టీఎస్‌యుటీఎఫ్, టీపీటీఎఫ్‌ల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కాంట్రిబ్యూషన్ పింఛన్ స్కీమ్ (సీపీఎస్) రద్దు చేయాలని ధర్నా నిర్వహించారు. పాత పింఛన్ విధానాన్నే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 1వ తేదీన ఉద్యోగులంతా సామూహిక సెలవులు పెట్టి పోరాటాల్లో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో మాధవరెడ్డి, రామ్‌గోపి, శ్రీనివాసరెడ్డి, కే.సి.వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, వినోద్, రమేష్‌కుమార్ పాల్గొన్నారు.


ధర్నాలో పాల్గొన్న ఉపాధ్యాయులు

అశ్వారావుపేట: సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మాధవరెడ్డి, హాథీరామ్, రాముడు, హన్మ, బాస్కర్, రవిందర్, రాజు పాల్గొన్నారు.

బాధ్యతలు చేపట్టిన ఆర్ఐలు

అశ్వారావుపేట: రెవెన్యూశాఖలో జరిగిన ప్రమోషన్లు, బదిలీల్లో భాగంగా మండలానికి వచ్చిన ఇద్దరు ఆర్ఐలు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆర్ఐ-1గా బి.వెంకటేశ్వరరావు, అశ్వారావుపేట-2గా సోడెం పద్మ తహసీల్దారు వెంకటేశ్వర్లు సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు. మండలంలో పనిచేస్తున్న పలువురు వీఆర్వోలకు స్థాన చలనం కలిగింది. సాధారణ బదిలీల్లో భాగంగా వీరిని మార్చుతూ కొన్ని గ్రామాలకు అదనపు బాధ్యతలు అప్పగించారు.

చండ్రుగొండ: ఇద్దరు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు గురువారం బాధ్యతలు చేపట్టారు. స్థానికంగా పని చేస్తున్న ఆర్ఐ వెంకటేశ్వర్లు బదిలీపై భద్రాచలం వెళ్లారు. ఏన్కూరు, టేకులపల్లి మండలాల్లో పనిచేస్తున్న టి. రాజశేఖర్, జి. చందర్‌రావు పదోన్నతులపై రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లుగా బదిలీ అయ్యారు. గురువారం రిపోర్టులను తహసీల్దార్ కనకదుర్గకు అందజేశారు.

'మరుగుదొడ్లు నిర్మించుకోవాలి'

అశ్వారావుపేట టౌన్ : ప్రజలందరూ బహిరంగ మల విసర్జన చేయకుండా వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని ఎంపీడీవో దేవీ శ్రీలలిత సూచించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో బహిరంగ మల విసర్జన రహిత వారోత్సవాల్లో భాగంగా సిబ్బంది, పాఠశాల విద్యార్థుల చేత ఎంపీడీవో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఓడీఎఫ్‌గా తీర్చిదిద్దేందుకు అచ్యుతాపురం, జమ్మిగూడెం,అనంతారం, బచ్చువారిగూడెం గ్రామ పంచాయతీలను ఎంచుకున్నామన్నారు. అనంతరం కార్యలయ ఆవరణలో ఉన్న చెత్తచెదారాలను తొలిగించి శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఉపాధ్యాయులు, నాయకులు పాల్గొన్నారు.

ములకలపల్లి: స్వచ్ఛ వారోత్సవాలలో మండల స్థాయి అధికారులంతా విధిగా పాల్గొనాలని ఎంపీడీవో బి. నాగలక్ష్మీ పిలుపునిచ్చారు. గురువారం కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశం అనంతరం అధికారులతో ఆమె ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీవో విజయలక్ష్మీ, ఏపీఎం రవి కుమార్, సర్పంచ్ కీసరి లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.


ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

అపహరణ కేసులో ఇద్దరు యువకుల అరెస్ట్

అశ్వారావుపేట రూరల్: బాలికను అపహరించిన కేసులో ఇద్దరు యువకులను గురువారం అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచినట్లు సీఐ రవికుమార్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అశ్వారావుపేటలోని దొంతికుంటకు చెందిన పద్మాలుగేళ్ల బాలిక ఈనెల 3న పాఠశాలకు రాగా అదే ప్రాంతానికి చెందిన పి.రామకృష్ణ అనే యువకుడు అపహరించగా జి.నవీన్ అనే యువకుడు సహకరించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం ఇద్దరు యువకులను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచినట్లు తెలిపారు. బాలికను తల్లిదండ్రులకు అప్పగించారు.

కేసులు ఎత్తివేయాలని ఎన్డీ ప్రదర్శన

చండ్రుగొండ: అజ్ఞాత దళ నేత మధుపై మోపిన అక్రమ కేసులను ఎత్తివేయాలని కోరుతూ గురువారం ఎన్డీ మండల కమిటీ ఆధ్వర్యంలో నాయకులు చండ్రుగొండలో ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్డీ నాయకులు షేక్ ఉమర్, వెంకటరావు, రమేష్, వెంకన్న, చెన్నారావు తదితరులు పాల్గొన్నారు.

అనుమతిలేని అనాథాశ్రమం మూసివేత

ములకలపల్లి: మండల పరిధిలోని పూసుగూడెం పంచాయతీ కొమ్ముగూడెంలో అనుమతిలేని దయానిలయం అనాథ ఆశ్రమాన్ని గురువారం స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమంలో విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించకపోవడం, రికార్డులను సైతం నిర్వహించడంలేదని గుర్తించి ఆశ్రమాన్ని మూయించారు. అనంతరం ఆశ్రమంలోని ఐదుగురిని కొత్తగూడెంలోని అమ్మ అనాథ ఆశ్రమానికి తరలించారు. గతంలో నిర్వాహకుడికి విద్యార్థులకు సౌకర్యాలు, రికార్డులు నిర్వహించాలని సూచించినా ఖాతరు చేయలేదు. దీంతో కలెక్టర్ ఆదేశాలతో ఆశ్రమాన్ని మూసినట్లు దమ్మపేట సీడీపీవో కె. ప్రభావతి తెలిపారు. కార్యక్రమంలో డీసీపీవో శివ కుమార్, సోని, సూపర్‌వైజర్ సీత, గ్రామస్థులు పాల్గొన్నారు.

లారీ డ్రైవర్‌పై కేసు నమోదు

అశ్వారావుపేట: నిర్లక్ష్యంగా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోకుండా రోడ్డుపై లారీని నిలిపి ఒకరి మృతికి కారణమైన ఘటనలో లారీ డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ శంకరరావు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అశ్వారావుపేటలో రాష్ట్రీయ రహదారిపై వ్యవసాయ కళాశాల సమీపంలో రోడ్డుపై నిలిపి ఉంచిన లారీని ఢీకొని వినాయకపురం పీహెచ్‌సీలో పనిచేస్తున్న బార్గవ్ అనే ఉద్యోగి మృతిచెందిన విషయం విదితమే. దీనిపై బాధిత కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు నల్గొండ జిల్లా నారాయణపురం మండలం తరిగెల గ్రామానికి చెందిన లారీడ్రైవర్ యల్లంకి అశోక్‌పై గురువారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ శంకరరావు వివరించారు.

సంక్షిప్తంగా..

● **అశ్వారావుపేట టౌన్:** గణపతి నవరాత్రి ఉత్సవాల పోస్టర్‌ను గురువారం అశ్వారావుపేటలోని శ్రీలక్ష్మి గణపతి ఆలయ కమిటీ సభ్యులు ఆవిష్కరించారు.

● **చండ్రుగొండ:** గ్రామాల్లో పని చేస్తున్న గోపాలమిత్రలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని గురువారం కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతుకు ఆ సభ్యులు వినతి పత్రం అందజేశారు.

● **అశ్వారావుపేట టౌన్:** అఖిలపక్ష పార్టీల నేతల పోరాటంతోనే ఆత్మహత్యకు పాల్పడిన కేటీపీఎస్ కార్మికుడు నాగేశ్వరరావు కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేసిందని సీపీఐ డివిజన్ కార్యదర్శి సయ్యద్ సలీమ్ పేర్కొన్నారు.

కొనసాగుతున్న తనిఖీలు

దమ్మపేట: ఆంధ్రబ్యాంకు నాగుపల్లి శాఖలో నకిలీ పాస్ పుస్తకాలపై గురువారం తనిఖీలు ప్రారంభమయ్యాయి. కలెక్టర్ నియమించిన ప్రత్యేకాధికారి అనిల్‌కుమార్ నేతృత్వంలో స్థానిక డీటీ రామక్రిష్ణ, వీఆర్వోలు రుణాలు మంజూరు చేసిన ఫైళ్లను పరిశీలిస్తున్నారు. తమ పరిశీలనలో ఎటువంటి నకిలీ పాస్ పుస్తకాలేమీ దొరకలేదని అధికారులు తెలిపారు.

సీఐటీయూ మండల కమిటీ ఎన్నిక

అన్నపురెడ్డిపల్లి: అన్నపురెడ్డిపల్లి మండల సీఐటీయూ కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సీఐటీయూ మండల అధ్యక్షురాలిగా కాకా విజయలక్ష్మీ, ప్రధాన కార్యదర్శిగా వీ. బాస్కర్, ఉపాధ్యక్షులుగా అలవాలి బాలయోగి, సాంబయ్య, ఎస్‌కే. షైబు, మరీదు వెంకటరావు, రెక్కల వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శిగా పాండ్య పుల్లయ్య, సహాయ కార్యదర్శిగా మరసకంటి భారతమ్మ, బానోతు భీముడు, చల్లా లక్ష్మణరావు, పెంకే సాయిలును ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

'రెవెన్యూ సభలను సద్వినియోగం చేసుకోవాలి'

చండ్రుగొండ: భూ రికార్డుల మార్పులు, చేర్పుల కోసం నిర్వహించే రెవెన్యూ గ్రామ సభలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ కనకదుర్గ కోరారు. గురువారం పంచాయతీ కార్యాలయంలో జరిగిన గ్రామసభలో మాట్లాడారు. అర్హులు, వారసత్వాలు, పేర్లు మార్పుల కోసం రైతులు పట్టాదారు పాస్ పుస్తకాలు పొందేందుకు దరఖాస్తు చేసుకొని పరిష్కరించుకోవాలన్నారు. సభలో సర్పంచ్ రుక్మిణి, ఎంపీటీసీ లక్ష్మణ్‌రావు, వీఆర్వో రజాక్, ఆర్ఐలు రాజశేఖర్, చందర్‌రావు పాల్గొన్నారు.

What is 'BHARAT 22' ?

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. **A 'PCR' can potentially help banks in credit assessment and pricing of credit as well as in making risk-based, dynamic and countercyclical provisioning. What is PCR?**
a) Computer
b) Public Credit Registry (PCR)
c) Video Game d) Public Telephone
e) None of these

2. **Consequent to the change in the Repo rate, the Marginal Standing Facility (MSF) rate stands adjusted to what per cent (August,2017) ?**
a) 6.25 b) 3 c) 4 d) 9 e) 10

3. **Consequent to the change in the Repo rate, the Reverse Repo rate under the LAF stands adjusted to _____ percent (August, 2017).**
a) 5.75 b) 12 c) 14 d) 18 e) None of these

4. **Repo rate under the Liquidity Adjustment Facility (LAF) is reduced by 25 basis points from 6.25 per cent to _____ per cent (August, 2017).**
a) 3.5 b) 6.0 c) 9 d) 12 e) None of these

5. **Cash Management Bills will have the generic character of which of the following ?**
a) Cheques b) Treasury Bills
c) DDs d) Cash Certificates
e) Gift Cheques

6. **The Reserve Bank of India, in consultation with the Government of India, has issued eight tranches of Sovereign Gold Bonds for a total value of how much till date?**
a) Rs. 5400 crore b) Rs.1000 Crores
c) Rs.500 Crores d) Rs.100 Crores
e) None of these

7. **It is recognised that declaration of a natural calamity is in the domain of the 'Sovereign'. Here 'sovereign' means what ?**
a) Central / State Governments b) NGOs
c) Family Trusts d) Private Companies
e) None of these

8. **Which banks names have been excluded from the Second Schedule to the Reserve Bank of India Act, 1934 recently?**
a) State Bank of Bikaner and Jaipur, State Bank of Hyderabad,
b) State Bank of Mysore, State Bank of Patiala,
c) State Bank of Travancore
d) BharatiyaMahila Bank
e) All the above six banks

9. **Bank Rate stands adjusted by 25 basis points from 6.50 percent to 6.25 percent with effect from which date ?**
a) August 02, 2017 b) 15.8.2017
c) 24.7.17 d) 1.7.2017
e) None of these

10. **Which categories come under 'priority sector' in banks?**
a) Agriculture ; Micro, Small and Medium Enterprises (MSMEs)
b) Export Credit ; Education
c) Housing ; Social Infrastructure
d) Renewable Energy e) All the above

11. **What is 'BHARAT 22' ? Give details ?**
a) It is a new Exchange Traded Fund (ETF)
b) Bharat 22 consists of 22 stocks of CPSE's, PSB's & strategic holding of SUUTI
c) Bharat 22 is a well diversified portfolio with 6 sectors (Basic Materials, Energy, Finance, FMCG, Industrials & Utilities).
d) All the above e) None of these

12. **What is the target under priority sector lending for Small and Marginal Farmers etc.?**
a) 8% b) 12% c) 4% d) 15%
e) None of these

13. **During the first financial year of operation, how much Export Credit will be sanctioned as loan per borrower to units having turnover of up to Rs. 100 crore for classification as priority sector?**
a) Subject to a limit of up to Rs. 25 crore
b) Rs.50 Crores c) Rs.75 Crores
d) Rs.40 Crores e) None of these

14. **Upto which amount, the Educational loans sanctioned to individualswill be eligible for priority sector lending?**
a) upto Rs.10 lakh irrespective of the sanctioned amount
b) Rs.50 Lakhs c) Rs.40 Lakhs
d) Rs.25 Lakhs e) None of these

15. **Government had decided to open six new DRTs at which places ?**
a) Ernakulam (Kerala),
b) Bengaluru (Karnataka),
c) Hyderabad (Telangana),
d) Dehradun (Uttarakhand), Chandigarh (UT) and Siliguri (West Bengal).
e) All the above

16. **Bank loans up to a limit of Rs. 15 crore can be sanctioned to borrowers for which purposes?**
a) Solar based power generators,
b) Biomass based power generators
c) Wind mills, micro-hydel plants and
d) For nonconventional energy based public utilities viz. street lighting systems, and remote village electrification.
e) All the above

17. **Priority sector loans given to which of the following borrowers will be considered under Weaker Sections category?**
a) Small and Marginal Farmers
b) Artisans, village and cottage industries where individual credit limits do not exceed? 1 lakh
c) Scheduled Castes and Scheduled Tribes
d) Distressed farmers indebted to non-institutional lenders
e) All the above

18. **The term "all-inclusive interest" includes which of the following?**
a) Interest (effective annual interest)
b) Processing fees c) Service charges
d) All the above e) None of these

19. **What is currency of South African?**
a) Pound Sterling b) Yuan
c) Rand d) Shilling e) Yen

20. **Banks are allowed, at the time of sanction of project loans, to sanction a 'stand-by credit facility' to fund unforseen project cost overruns, if needed. Such 'stand by credit facilities' are sanctioned at the time of initial financial closure, but disbursed only when?**
a) When there is a cost overrun.
b) When there are floods
c) When there is cyclone
d) When there is earthquake
e) None of these

21. **At present in RBI, how many Dy. Governors are working?**
a) N.S.Vishwanathan
b) Dr. Viral V. Acharya
c) Shri B.P.Kanungo
d) All the above three e) None of these

22. **Hathkargha Samvardhan Sahayata Scheme under which Government of India assists whom?**
a) Textile mill owners
b) Weavers by bearing 90% of the cost of new looms
c) Steel factories d) Zinc miners
e) Coal mines

23. **Under MUDRA scheme, weavers can avail how much loan with no requirement for any security whatsoever?**
a) Rs.20 Lakhs
b) Ranging from Rs. 50,000/- to Rs. 10 lakh
c) Rs.30 Lakhs d) Rs.40 lakhs
e) None of these

24. **What is the prime objective of holding National Handloom Day (2017) in Guwahati?**
a) Environment protection
b) To empower women and girls
c) Girls marriage d) Road transport
e) None of these

25. **Weavers' Service Centres (WSCs) will henceforth serve as a one-stop centre for weavers, providing which services?**
a) Banking, passport,
b) Insurance, PAN card, c) Voter ID
d) AADHAAR e) All the above

BANK PO/ CLERKS EXAM SPECIAL

26. **How many 28 WSCs are there under the Office of Development Commissioner (Handlooms), Ministry of Textiles, functioning in various parts of the country ?**
a) 50 b) 28 c) 100 d) 75
e) None of these

27. **Accepting the request of Dr. Arvind Panagaria to relieve him from the post of Vice-Chairperson, NITI Aayog w.e.f. 31.08.2017, who is appointed in that post?**
a) Rajiv Gauba b) Dr. Rajiv Kumar
c) DurgaShanker Mishra d) NK Sinha
e) Aruna Sundararajan

28. **What is the current grading pattern of NAAC for accreditation?**
a) A++, A+, A, grades
b) B++, B+, B, grades
c) C grade d) D grade e) All the above

29. **As per Reserve Bank of India (RBI), there were 11517 Non Banking Financial Companies (NBFCs) (as of March, 2017) registered with them. What are the different types of NBFCs?**
a) Deposit accepting NBFCs (NBFC-D)
b) Systemically Important Non Deposit accepting NBFCs (NBFC-ND-SI)
c) State run NBFCs d) All the above
e) None of these

30. **Under the 'Indradhanush Plan', the Government of India proposed to make available how much, out of budgetary allocations for four years (upto Financial Year 2018-19)?**
a) Rs.70,000 crores b) Rs.1 Lakh crores
c) Rs.2 Lakh crores d) Rs.3 Lakh cores
e) None of these

31. **1.71 crore assets of MGNREGS have been geo-tagged so far and are in the public domain. 5.5 crore workers are already on the ABPS and the Aadhaar numbers of 9.23 crore workers have been seeded so far in NREGA Soft MIS. What is ABPS?**
a) Income - Tax
b) Aadhaar-based Payment System
c) GST d) Passport e) None of these

Praturi Potayya Sarma

ANSWERS

		9) a	15) e	21) d	27) b
		10) e	16) e	22) b	28) e
1) b	5) b	11) d	17) e	23) b	29) d
2) a	6) a	12) a	18) d	24) b	30) a
3) a	7) a	13) a	19) c	25) e	31) b
4) b	8) e	14) a	20) a	26) b	

JOBS ఉద్యోగాలు

ఎన్ఐఎ

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద(ఎన్ఐఎ)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: లెక్చరర్స్(ద్రవ్యగుణ, ప్రసూతి తంత్ర & స్త్రీ రోగ, శరీర్ క్రియ& శరీర్ రచన, పంచకర్మ వైద్య), పాథాలజిస్ట్, మెడికల్ లేబొరేటరీ టెక్నాలజిస్ట్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్
వయసు: పోస్టును అనుసరించి 35 నుంచి 40 ఏళ్ల మధ్య ఉండాలి
అర్హత: పోస్టును అనుసరించి (పీజీ/ఎండి)(ఆయుర్వేద/పంచకర్మ/ పాథాలజీ)/ డిగ్రీ(మెడికల్ లేబొరేటరీ) పూర్తిచేసి ఉండాలి.
దరఖాస్తు ఫీజు: రూ.2000(ఎస్సీ/ ఎస్టీలకు రూ.1000)
దరఖాస్తు పంపాల్సిన చిరునామా: Director, National Institute of Ayurveda, Jorawar singh Gate, Amer Road, Jaipur- 302002
వెబ్‌సైట్: www.nia.nic.in

ఐఐఎం(కోజికోడ్)

కోజికోడ్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం) - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు: 13**
పోస్టులు: జూనియర్ ఇంజనీర్(సివిల్ 2, ఎలక్ట్రికల్ 1), అసిస్టెంట్ 5, అకౌంటెంట్ 2, చీఫ్ పర్చేజ్ మేనేజర్ 1, చీఫ్ మేనేజర్(హెచ్ఆర్ 1), ఇఆర్‌పి అడ్వైజర్ 1
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 8
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 25
చిరునామా: Senior Administrative Officer(HR), Indian Institute of Management Kozhikode, IIM Kozhikode Campus PO, Kunnamangalam Kozhikode, Kerala - 673570
వెబ్‌సైట్: www.iimk.ac.in

ఎన్‌సిడిసి

నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్(ఎన్‌సిడిసి)- కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు: 13**
పోస్టులు: రీసెర్చ్ అసోసియేట్ 1, మెడికల్ సోషల్ వర్కర్ 6, ల్యాబ్ టెక్నీషియన్ 3, ఫీల్డ్ వర్కర్ 3
అర్హత: పోస్టును అనుసరించి పిహెచ్‌డి(లైఫ్ సైన్స్/ స్టాటిస్టిక్స్/ ఎపిడిమియాలజీ/ పబ్లిక్ హెల్త్)/ డిగ్రీ(సోషల్ వర్క్/ సోషియాలజీ/ ఆంత్రోపాలజీ/ బయోలాజికల్ సైన్స్)/ పీజీ(సోషల్ వర్క్/సోషియాలజీ/ ఆంత్రోపాలజీ/ బయోలాజికల్ సైన్స్)/ ఇంటర్ + డిప్లొమా(మెడికల్ లేబరేటరీ టెక్నీషియన్)/డిఎంఎల్‌టి పూర్తిచేసి ఉండాలి.
వయసు: 28 నుంచి 40 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: స్కిల్ టెస్ట్/ ఇంటర్వ్యూ ద్వారా
అభ్యర్థులు రిజిస్టర్ చేసుకొనే తేదీ: ఆగస్టు 23
చిరునామా: Central Seminar Hall, NCDC, 22- Sham Nath Marg, Civil Lines, Delhi - 54
వెబ్‌సైట్: www.ncdc.gov.in

ఓఎన్‌జిసి

ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఓఎన్‌జిసి), సదరన్ సెక్టర్‌లో పలు పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
భర్తీ చేసే పోస్టులు: టెక్నికల్ అసిస్టెంట్ గ్రేడ్-3 (కెమిస్ట్రీ), జూనియర్ అసిస్టెంట్ టెక్నీషియన్ (డిజీల్), జూనియర్ అసిస్టెంట్ (మెటీరియల్ మేనేజ్‌మెంట్), జూనియర్ మోటార్ వెహికిల్ డ్రైవర్, జూనియర్ ఫైర్‌మ్యాన్, అసిస్టెంట్ గ్రేడ్-3 (మెటిరియల్ మేనేజ్‌మెంట్), జూనియర్ అసిస్టెంట్ (మెటిరియల్ మేనేజ్‌మెంట్).
ఎంపిక: రాత పరీక్ష ఆధారంగా
రాత పరీక్ష తేదీ: సెప్టెంబర్ 17, 2017
దరఖాస్తు: ఆన్‌లైన్ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబర్ 1, 2017
వెబ్‌సైట్: http://www.ongcindia.com/

మిరపకాయల్లో ఘాటుకు కారణమయ్యే రసాయనం?

జనరల్ స్టడీస్ - కెమిస్ట్రీ



వేముల అశోక్
సీనియర్ ఫ్యాకల్టీ

రసాయన పదార్థాలు

1. ఏ రసాయన పానీయాన్ని సేవిస్తే అంధత్వం వస్తుంది?
ఎ) మిథైల్ ఆల్కహాల్ బి) ఈథైల్ ఆల్కహాల్
సి) క్లోరోఫామ్ డి) ఏదీకాదు
2. కాగితం మీద పాత వేలి ముద్రలను అభివృద్ధి పరచేది?
ఎ) బెనెడిక్ట్ ద్రావణం బి) నిన్ హైడ్రిన్ ద్రావణం
సి) టోలెన్స్ ద్రావణం డి) అన్నీ
3. మానవ దేహం తట్టుకొనే గరిష్ఠ ఆల్కహాల్ గాఢత?
ఎ) 20% బి) 10% సి) 0.9% డి) 5%
4. రిసర్పిన్ ఔషధాన్ని దేనికి ఉపయోగిస్తారు?
ఎ) నిద్ర రావడానికి
బి) అధిక రక్తపోటును తగ్గించేందుకు
సి) శరీర ఉష్ణోగ్రతను తగ్గించేందుకు
డి) మత్తు కోసం
5. గాయాలు తగిలినపుడు రక్తస్రావాన్ని ఆపేందుకు దేనిని ఉపయోగిస్తారు?
ఎ) పొటాష్ ఆలం బి) వెనిగర్
సి) రిసర్పిన్ డి) నిన్ హైడ్రిన్ ద్రావణం
6. జిప్సం రసాయన నామం?
ఎ) కాల్షియం క్లోరైడ్ బి) కాల్షియం ఆక్సైడ్
సి) కాల్షియం కార్బొనేట్ డి) కాల్షియం సల్ఫేట్
7. హైపో రసాయన నామం?
ఎ) క్లోరోఫాం బి) సోడియం క్లోరైడ్
సి) సోడియం థయో సల్ఫేట్ డి) ఏదీకాదు
8. కోల్‌తారు, పెట్రోలియం శుద్ధిచేసేందుకు దేనిని వాడతారు?
ఎ) హైడ్రోక్లోరికామ్లం బి) నత్రికామ్లం
సి) ఎసిటికామ్లం డి) సల్ఫ్యూరికామ్లం
9. గ్యాస్ ఆయిల్, దేనికి సమానం?
ఎ) పెట్రోల్ బి) ఇంజనాయిల్
సి) డీజిల్ డి) వంటగ్యాస్
10. ఏ వస్త్రానికి ఎఫ్‌బిఏను అద్దకంగా ఉపయోగిస్తారు?
ఎ) ఉన్ని బి) నూలు సి) నైలాన్ డి) టెర్లిన్
11. అంటు వ్యాధుల నివారిణిగా ఏ ఔషధాన్ని వాడతారు?
ఎ) ఆస్పరిన్ బి) రిసర్పైన్
సి) ఇన్సులిన్ డి) సల్ఫాథయాజోల్
12. మధుమేహ రోగుల మూత్రంలో ఏ పదార్థం ఉంటుంది?
ఎ) లాక్టోజ్ బి) మాల్టోజ్ సి) గ్లూకోజ్ డి) సుక్రోజ్
13. రసాయనికంగా తెల్ల స్పిరిట్ ఒక -----
ఎ) స్వచ్ఛమైన ఈథైల్ ఆల్కహాల్
బి) శుద్ధి చేసిన ఈథనోల్
సి) పెట్రోలియం హైడ్రో కార్బన్‌ల మిశ్రమం
డి) ఏదీకాదు
14. -273.2°C వద్ద పదార్థ రూపం?
ఎ) ద్రవ బి) ఘన సి) వాయు డి) పైవన్నీ
15. గన్ పౌడర్ తయారీలో ఉపయోగించని పదార్థం?
ఎ) చార్‌కోల్ బి) సల్ఫర్
సి) పొటాషియం నైట్రేట్ డి) టీఎన్‌టీ
16. ఆహార పదార్థాలను నిల్వ ఉంచేందుకు వాడే రసాయనం?
ఎ) బెంజోయికామ్లం బి) టార్టారికామ్లం
సి) సోడియం కార్బొనేట్
డి) సోడియం మెటా బై సల్ఫేట్
17. వెల్లుల్లి వాసనకు కారణం?
ఎ) ఎసిటికామ్లం బి) సల్ఫర్ సమ్మేళనం
సి) క్లోరో సమ్మేళనం డి) ఫ్లోరిన్ సమ్మేళనం
18. పెట్రోలియం దొరికే ప్రాంతం?
ఎ) బురద నేల బి) అవక్షేప శిలలు
సి) అగ్ని శిలలు డి) రూపాంతర శిలలు
19. గాసోలిన్ అంటే?
ఎ) పెట్రోల్ బి) ముడి చమురు
సి) సహజవాయువు డి) డీజిల్
20. చక్కెర ద్రావణం కిణ్వ ప్రక్రియలో వెలువడే వాయువు?
ఎ) మీథేన్
బి) సల్ఫర్ డై ఆక్సైడ్
సి) కార్బన్ డై ఆక్సైడ్
డి) కార్బన్ మోనాక్సైడ్
21. మూత్రంలో చక్కెరను కనుగొనడానికి ఉపయోగించే ద్రావణం?
ఎ) ఫెహ్లింగ్ బి) టోలెన్స్
సి) బెనడిక్ట్ డి) ఏదీకాదు
22. నిద్ర మాత్రలుగా ఉపయోగించే రసాయన నామం?
ఎ) పొటాషియం సల్ఫేట్
బి) పొటాషియం బ్రోమైడ్
సి) సిల్వర్ బ్రోమైడ్ డి) సిల్వర్ అయొడైడ్
23. పెయింట్స్‌ను కరిగించే నూనె ఏది?
ఎ) పెట్రోల్ బి) కిరోసిన్ సి) టర్పెంటైన్ డి) డీజిల్
24. కాంతి పడినపుడు మెరిసే పెయింట్‌లో ఏ రసాయనాన్ని వాడతారు?
ఎ) బేరియం క్లోరైడ్ బి) కాల్షియం క్లోరైడ్
సి) బేరియం సల్ఫేట్ డి) కాల్షియం సల్ఫేట్
25. ఇత్తడి పాత్రలకు పట్టే చిలుము రసాయన నామం?
ఎ) బేరియం క్లోరైడ్ బి) ఫెర్రిక్ క్లోరైడ్
సి) కాపర్ సల్ఫేట్ డి) కాపర్ నైట్రేట్
26. ఏ రసాయనాన్ని వాడి వస్త్రాలపై సిరా, తుప్పు మరకలను తొలగిస్తారు?
ఎ) ఎసిటికామ్లం బి) బెంజోయికామ్లం
సి) బోరికామ్లం డి) ఆక్జాలికామ్లం
27. టెలిఫోన్ పెట్టెల తయారీలో వాడే రసాయనం?
ఎ) ఫినోల్ - ఫార్మాల్డిహైడ్ బి) ఎసిటాల్డిహైడ్
సి) కాప్రోలక్టమ్ డి) బెంజాల్డిహైడ్
28. హెయిర్ సాల్ట్ రసాయన నామం?
ఎ) బేరియం క్లోరైడ్ బి) అమ్మోనియం సల్ఫేట్
సి) అల్యూమినియం సల్ఫేట్
డి) అమ్మోనియం క్లోరైడ్
29. ఏ రసాయన పదార్థాన్ని వాడి పొలాల్లో ఆమ్లత్వాన్ని తగ్గిస్తారు?
ఎ) సున్నం బి) అల్యూమినియం
సి) మెగ్నీషియం డి) ఏదీ కాదు
30. ఎక్కువ వేగంతో తిరిగే యంత్ర భాగాలను తయారు చేసేందుకు వినియోగించే ఉక్కు?
ఎ) ఇనుము బి) స్టెయిన్‌లెస్ స్టీలు
సి) టంగ్‌స్టన్ స్టీలు డి) డ్యూరాల్యుమినాన్
31. మైలతుత్తం రసాయన నామం?
ఎ) కాపర్ నైట్రేట్ బి) కాపర్ సల్ఫేట్
సి) కాపర్ క్లోరైడ్ డి) కాపర్ ఆక్సైడ్
32. ముత్యపు చిప్పలు, గవ్వల్లో ఉండే రసాయన పదార్థం?
ఎ) కాల్షియం కార్బొనేట్ బి) కాల్షియం ఆక్సైడ్
సి) కాల్షియం క్లోరైడ్ డి) కాల్షియం నైట్రేట్
33. యూరియా రసాయన నామం?
ఎ) కార్బమైడ్ బి) సోడామైడ్
సి) బెంజమైడ్ డి) ఏదీకాదు
34. LSD అంటే?
ఎ) Lyrergic Acid di ethylamide
బి) Lithium - Sodium devices
సి) Lanthamide Series diatoms
డి) Low Starch drugs
35. Taxol అనే రసాయనం ఒక
ఎ) యాంటి పైరటిక్ బి) యాంటి బయాటిక్
సి) యాంటి కేన్సర్ ఏజెంట్ డి) ఎనాలజిక్
36. యాంటిఫ్రీజ్‌లో ఉపయోగించే రసాయన సమ్మేళనం
ఎ) నీరు బి) ఈథైల్ ఆల్కహాల్
సి) గ్లైకాల్ డి) మిథనాల్
37. సబ్బుల తయారీలో ఉపయోగించే ఆల్కహాల్ ఏది?
ఎ) మిథైల్ ఆల్కహాల్ బి) ఈథైల్ ఆల్కహాల్
సి) డేకనాల్ డి) ఎరైల్ ఆల్కహాల్
38. గ్యాసోల్ తయారీకి గ్యాసోలిన్, ------- మిశ్రమాన్ని వాడతారు
ఎ) మిథైల్ ఆల్కహాల్
బి) టెట్రా ఈథైల్ లెడ్
సి) ఈథైల్ ఆల్కహాల్ డి) బ్యుటేన్
39. సిల్వర్ హాలైడ్‌లను ఫొటోగ్రఫిక్ ప్లేట్లలో ఉపయోగించడానికి కారణం?
ఎ) గాలిలో ఆక్సీకరణం చెందుతాయి
బి) వర్ణరహితం
సి) కాంతితో సులువుగా క్షయకరణం జరుగుతుంది
డి) హైపో ద్రావణంలో సులువుగా కరుగుతుంది
40. లెడ్ సంబంధిత విషపూరితానికి విరుగుడు?
ఎ) నికెల్ బి) సిస్ - ప్లాటిన్
సి) గుడ్డులోని తెల్లసొన
డి) ఈథైల్ డైమైన్ టెట్రా ఎసిటేట్
41. కింది వాక్యాల్లో ఏది సరైనది?
ఎ) ద్రవ రూప సోడియాన్ని న్యూక్లియర్ రియాక్టర్‌లో మితకారిగా వాడతారు
బి) టూత్ పేస్ట్‌ల తయారీలో కాల్షియం కార్బొనేట్‌ను ఉపయోగిస్తారు
సి) బొరిడాక్స్ మిశ్రమంలో సోడియం సల్ఫేట్, లైన్‌లు ఉంటాయి.
డి) జింక్ ఆమ్లాలను పళ్లలో ఏర్పడిన ఖాళీలను పూరించేందుకు వినియోగిస్తారు.
42. కింది మూలకాల్లో వేటి లవణాలు, టపాకాయలకు రంగునిస్తాయి?
ఎ) జింక్, సల్ఫర్
బి) పొటాషియం - పాదరసం
సి) స్ట్రాన్షియం - బేరియం డి) క్రోమియం - నికెల్
43. కింది రసాయనాలను పరిశీలించండి
1. బెంజీన్ 2. కార్బన్ టెట్రా క్లోరైడ్
3. సోడియం కార్బొనేట్ 4. ట్రై క్లోరో ఈథిలీన్
పై వాటిలో డ్రై క్లీనింగ్ రసాయనాలుగా ఉపయోగపడేవి ఏవి?
ఎ) 1 మాత్రమే బి) 2 మాత్రమే
సి) 1, 2, 4 మాత్రమే డి) పైవన్నీ
44. ఆర్డీఎక్స్‌కు మరో పేరు?
ఎ) సయనోహైడ్రిన్ బి) డెక్స్ ట్రాఫ్
సి) సైక్లో హెక్సేన్ డి) సైక్లోనైట్
45. మానవ శరీరంలో, రక్తంలో కాల్షియం ఫాస్ఫేట్స్‌ను క్రమబద్ధం చేసే హార్మోన్?
ఎ) గ్లూకోజన్ బి) వృద్ధి హార్మోన్
సి) పారా థైరాయిడ్ హార్మోన్ డి) థైరాక్సిన్
46. కింది వానిలో ఫార్మా రసాయన ఉత్పత్తుల పరిశ్రమ కానిది?
ఎ) చెవ్రాన్ బి) నికోలస్ పిరమిడల్
సి) ఫైజర్ డి) జెడూస్ కాడిలా
47. కింది వానిలో పేలుడు పదార్థంగా ఉపయోగించేది
ఎ) ఫాస్ఫరస్ ట్రై క్లోరైడ్ బి) మెర్క్యురిక్ ఆక్సైడ్
సి) గ్రాఫైట్ డి) నైట్రో గ్లిసరిన్
48. మిరపకాయల్లో ఘాటుకు కారణమయ్యే రసాయన పదార్థం?
ఎ) అమైడ్‌లు బి) కాప్సిసిన్
సి) సల్ఫర్ డి) ఏదీకాదు
49. అయొడిన్‌లను ఎందుకు ఉపయోగిస్తారు?
ఎ) యాంటి డాండ్రఫ్ బి) బ్లీచింగ్ ఏజెంట్
సి) యాంటి సెప్టిక్ డి) నొప్పిని తగ్గించడానికి
50. ఇథనాల్‌ను వేటి తయారీలో ఉపయోగిస్తారు?
ఎ) తేమకారిణి బి) సువాసనలు
సి) షాంపూ డి) డిటర్జెంట్స్

సమాధానాలు

		15) డి	24) ఎ	33) ఎ	42) సి
		16) ఎ	25) సి	34) ఎ	43) డి
1) ఎ	8) డి	17) సి	26) డి	35) సి	44) డి
2) బి	9) సి	18) సి	27) ఎ	36) సి	45) సి
3) సి	10) బి	19) డి	28) సి	37) డి	46) ఎ
4) బి	11) సి	20) సి	29) ఎ	38) సి	47) డి
5) ఎ	12) సి	21) ఎ	30) సి	39) ఎ	48) సి
6) డి	13) సి	22) బి	31) బి	40) డి	49) సి
7) సి	14) బి	23) సి	32) ఎ	41) ఎ	50) సి

JOBS ఉద్యోగాలు

ఎస్‌జీఎంహెచ్

సంజయ్‌గాంధీ మెమోరియల్ హాస్పిటల్ (ఎస్‌జీఎంహెచ్)- **సీనియర్ రెసిడెంట్** పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 79
విభాగాలవారీ ఖాళీలు: సర్జరీ 7, స్కిన్ 1, ఆర్థోపెడిక్స్ 8, పాథాలజీ 2, ఐ 3, అనెస్థీషియా 14, ఫోరెన్సిక్ మెడిసిన్ 1, రేడియాలజీ 4, మెడిసిన్ 7, పీడియాట్రిక్స్ 13, అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ 19
అర్హత: ఎంబీబీఎస్ ఉత్తీర్ణతతోపాటు పీజీ డిగ్రీ / డిప్లొమా/ డీఎన్‌బీ గానీ రెండేళ్ల అనుభవం కానీ ఉండాలి.
వయసు: ఆగస్టు 21 నాటికి పీజీ డిగ్రీ , డిప్లొమా హోల్డర్స్‌కు 33 ఏళ్లు, పోస్ట్ డాక్టోరల్ డిగ్రీ హోల్డర్స్‌కు 35 ఏళ్లు ఉండాలి.
వేతనం: నెలకు రూ.67,700
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్లో ఇచ్చిన దరఖాస్తు ఫారాన్ని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.
విభాగాలవారీ ఇంటర్వ్యూలు: ఆర్థోపెడిక్, పాథాలజీ, ఐ విభాగాలకు ఆగస్టు 29న; మెడిసిన్, సర్జరీ, స్కిన్ విభాగాలకు ఆగస్టు 30న; పీడియాట్రిక్, అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ విభాగాలకు ఆగస్టు 31న; అనెస్థీషియా, ఫోరెన్సిక్ మెడిసిన్, రేడియాలజీ విభాగాలకు సెప్టెంబరు 1న
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 21
చిరునామా: Medical Superintendent, Sanjay Gandhi Memorial Hospital, MangolPuri, Delhi - 110083
వెబ్‌సైట్: www.health.delhigovt.nic.in

ఐఎస్ఐ

ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్ (ఐఎస్ఐ)- ఫుల్‌టైమ్ పర్మినెంట్ ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
పోస్టులు: అసిస్టెంట్ / అసోసియేట్ ప్రొఫెసర్స్
క్యాంపస్: ఆర్.సి. బోస్ సెంటర్ ఫర్ క్రిప్టాలజీ అండ్ సెక్యూరిటీ ఆఫ్ ద ఇన్‌స్టిట్యూట్, కోల్‌కతా
అర్హత: క్రిప్టాలజీ & సెక్యూరిటీ విభాగంలో నైపుణ్యం ఉండాలి. పీహెచ్‌డీ(కంప్యూటర్ సైన్స్) పూర్తిచేసి ఉండాలి. అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు మూడేళ్లు, అసోసియేట్ ప్రొఫెసర్‌కు ఆరేళ్ల అనుభవం ఉండాలి.
వయసు: 35 ఏళ్లు మించరాదు
ఆసక్తిగలవారు తమ దరఖాస్తును "Head, R.C.Bose Centre for Cryptology and Security, Indian Statistical Institute" at rcbose@isical.ac.in కు పీడీఎఫ్ ఫైల్ రూపంలో పంపుకోవాలి.
వెబ్‌సైట్: www.isical.ac.in/jobs.php

ఎన్‌హెచ్‌డీసీ

ఎన్‌హెచ్‌డీసీ లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 12
పోస్టులు: మెడికల్ ఆఫీసర్ 2, ట్రైనీ ఆఫీసర్(లా 2, కంపెనీ సెక్రటరీ 1, హెచ్ఆర్ 3, ఫైనాన్స్ 3), సూపర్‌వైజర్ (సేఫ్టీ) 1
అర్హత: పోస్టును అనుసరించి ఎంబీబీఎస్/ డిగ్రీ(లా)/గ్రాడ్యుయేషన్ ఇన్ కంపెనీ సెక్రటరీ/ (పీజీ/ పీజీ డిప్లొమా)(మేనేజ్‌మెంట్) / ఎంబీఏ/ పీజీ(సోషల్ వర్క్ - పర్సనల్ మేనేజ్‌మెంట్ & ఇండస్ట్రియల్ రిలేషన్స్ / హ్యూమన్ రిసోర్స్ & ఆర్గనైజేషనల్ డెవలప్‌మెంట్)/ సీఏ/ డిప్లొమా(సివిల్/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ పవర్ సిస్టమ్స్ & హై ఓల్టేజ్/ పవర్ ఇంజనీరింగ్/ మెకానికల్/ ఇండస్ట్రియల్ సేఫ్టీ) పూర్తిచేసి ఉండాలి.
వయసు: జూలై 31 నాటికి 30 నుంచి 33 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
రాత పరీక్ష కేంద్రాలు: భోపాల్, ఢిల్లీ
రిజిస్ట్రేషన్ ఫీజు: రూ.500
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22
వెబ్‌సైట్: www.nhdcindia.com



ర్యాలీలో జాయింట్ కలెక్టర్ రాంకిషన్

ప్రకృతి వనరులను
భవిష్యత్ తరాలకు అందిద్దాం

- జాయింట్ కలెక్టర్ రాంకిషన్
- వినాయక మట్టి విగ్రహాలపై అవగాహన ర్యాలీ
- నేషనల్ గ్రీన్‌కోర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వర్క్‌షాపు

కొత్తగూడెం అర్బన్: ప్రకృతి సంరక్షణలో అందరూ భాగస్వామ్యం కావాలని, మంచి ప్రకృతిని భవిష్యత్‌తరాలకు అందించే బాధ్యత అందరిపై ఉందని జాయింట్ కలెక్టర్ రాంకిషన్ అన్నారు. గురువారం సింగరేణి మహిళా డిగ్రీ కళాశాలలో నేషనల్ గ్రీన్‌కోర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మట్టి వినాయక విగ్రహాలపై వర్క్‌షాపు నిర్వహించారు. అంతకుముందు ర్యాలీని జేసీ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ మన దేశంలోని పండుగలు అన్ని కాలానుగుణంగా ఉన్నాయని, ప్రతి పండుగకు ప్రకృతితో సంబంధం ఉంటుందన్నారు. రసాయనాల వల్ల జరిగే అనర్థాల గురించి వివరించారు. ప్రకృతి, సహజ సిద్ధమైన ఎరువులు ఆరోగ్యకరమైన పంటలు పండిస్తే జీవులన్నీ ఆరోగ్యంగా ఉంటాయన్నారు. జిల్లా విద్యాశాఖాధికారి హయగ్రీవాచారి మాట్లాడుతూ విద్యార్థి దశనుంచే ప్రకృతి పట్ల సరైన అవగాహన కలిగించడానికి ఇలాంటి వర్క్‌షాపులు ఉపయోగపడతాయన్నారు. ప్రతి పాఠశాలలో గ్రీన్‌కోర్ కార్ప్స్ (ఎన్‌జీసీ) కమిటీలు పని చేస్తున్నాయని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శైలజాఝాన్సీ, జిల్లా సైన్స్ ఆఫీసర్ ఎస్. చలపతిరాజు, ఎన్‌సీఎస్‌సీ కో ఆర్డినేటర్ సంపత్‌కుమార్, కళాశాల, పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పర్యావరణంపై అవగాహన కోసమే మట్టి విగ్రహాల వర్క్‌షాప్
ఎన్‌జీసీ రాష్ట్ర పరిశీలకుడు బోస్ కే విద్యాసాగర్

రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలల్లో చదివే విద్యార్థులకు పర్యావరణంపై అవగాహన కలిగించడం కోసం బంక మట్టితో వినాయక విగ్రహాలు తయారీపై వర్క్‌షాప్‌లు నిర్వహిస్తున్నట్టు నేషనల్ గ్రీన్ కోర్ (ఎన్‌జీసీ) రాష్ట్ర పరిశీలకుడు బోస్‌కే విద్యాసాగర్ అన్నారు. గురువారం కొత్తగూడెం వచ్చిన సందర్భంగా ఆయన 'ఆంధ్రజ్యోతి'కి మట్టి విగ్రహాలు, వినాయకుడి పూజలో పత్రిగా ఉపయోగించే ఔషధ మొక్కల గురించి తెలియజేశారు. చెరువుల్లో పూడిక తీయడం వల్ల ఎన్నో ఉపయోగాలున్నాయని, చెరువుల్లో ఎక్కువ నీరు చేరడమే కాకుండా ఆ బంక మట్టితో అనేక ఉపయోగాలున్నా యని తెలిపారు. మట్టితో చేసిన ప్రతిమలను వాడటం వల్ల పర్యా వరణ పరిరక్షణకు ఉపయోగపడు తుందన్నారు. విగ్రహాల తయారీకి సహజసిద్ధమైన రంగులను ప్రకృతిలో లభ్యమయ్యే పత్తి, నార, వంటి పదార్థాలు వినియోగించాలన్నారు. భూమిలో కలవని వ్యర్థాలను చెరువులు, సరస్సుల్లో విలీనం చేయవద్దని కోరారు.



మట్టి విగ్రహాల తయారీని చూపిస్తున్న విద్యాసాగర్

సామాజిక తెలంగాణ కోసం ఉద్యమిస్తాం





అభివాదం చేస్తున్న తెలంగాణ ప్రజా సామాజిక సంఘాల ఐక్యవేదిక నేతలు

- ప్రజాయుద్ధనౌక గద్దర్
- ఖమ్మంలో టీ మాస్ ఫోరం సదస్సు
- పాల్గొన్న రాష్ట్ర నేతలు విమలక్క, తమ్మినేని వీరభద్రం

ఖమ్మం అర్బన్: దొరలపాలనకు వ్యతిరేకంగా పోరాడటం ద్వారా సామాజిక తెలంగాణ సాధిస్తామని తెలంగాణ ప్రజా సామాజిక సంఘాల ఐక్యవేదిక (టీమాస్ ఫోరం) నేతలు ప్రకటించారు. గురువారం ఖమ్మంలోని భక్తరామదాసు కళాక్షేత్రంలో ఫోరం జిల్లా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాయుద్ధనౌక గద్దర్ మాట్లాడారు. దోపిడీ, పీడనకు వ్యతిరేకంగా తెలంగాణ సాధించినప్పటికీ ఆశించిన అభివృద్ధి దక్కడంలేదన్నారు. ముఖ్యమంత్రి నయా దొరపాలన సాగిస్తున్నారని ఆరోపించారు. నీళ్ల, నిధులు, నియామకాలు లేక పోవటంతోపాటు నిరంకుశపాలనకు గురికావాల్సి వస్తోందన్నారు. సబ్బండవర్గాలు పోరాడి తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నా, ఇంకా దొరలపాలనే కొనసాగుతోందని ఆరోపించారు. తెలంగాణలో భూస్వామ్య నిరంకుశత్వం ప్రభుత్వం రూపంలో మార్పుచెందింది తప్ప, ప్రజల పీడన తొలగిపోలేదన్నారు. తెలంగాణ సాధన ముఖ్యమంత్రికేసీఆర్ ఒక్కడి వల్ల సాధ్యం కాలేదన్నారు. ఎందరో వీరుల ఆత్మబలిదానాల పలితంగా కోరుకున్న రాష్ట్రం ఏర్పడిందన్నారు. అయితే రాష్ట్రం ఏర్పడక ముందు చెప్పిన హామీలు ఏవీ నెరవేరకపోగా ప్రజలు పోరాట సంఘాలు గతంలో ఎన్నడూ లేని విధంగా నిర్బంధాలకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. సామాజిక తెలంగాణ సాధనకు టీమాస్ ఉద్యమిస్తుందన్నారు..

సోయిలేని ప్రభుత్వం..: విమలక్క

తెలంగాణ ప్రజలు తీవ్ర నిర్బంధాలు అనేక ఇబ్బందులకు గురవుతున్నా ముఖ్యమంత్రి కేసీఆర్ సోయిలేని పాలన సాగిస్తున్నారని ప్రజాగాయకురాలు టీమాస్ ఫోరం రాష్ట్రనేత విమలక్క ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ఇటీవల చోటుచేసుకున్న నేరేళ్ల ఘటన ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనం అన్నారు.. తెలంగాణ రాష్టం ఏర్పడ్డాక ప్రజల్లో భరోసా కల్పించటంలో సీఎం తీవ్రంగా విఫలం అయ్యారని ఆమె ఆరోపించారు. తెలంగాణ ఏర్పడితే రాష్ట్రంలో ఉద్యమాలు లేని పాలనసాగిస్తానని హామీఇచ్చిన సీఎం, అమలులో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

అనంతరం సీపీఎం రాష్ట్ర కార్యదర్శి, టీమాస్ ఫోరం రాష్ట్ర నేత తమ్మినేని వీరభద్రం మాట్లా డారు. ప్రజలు కోరుకుంటున్న సామాజిక తెలంగాణ సాధనకు రాష్ట్రంలో మరో ఉద్యమం రూపుదిద్దు కుంటోందన్నారు.. కార్యాచరణలో భాగంగా కలిసి వచ్చే సామాజిక శక్తులతో టీమాస్ ఫోరం ఏర్పాటు చేశామన్నారు. అభివృద్ధి అంటే రోడ్లు, భవనాలు మాత్రమే కాదని, ప్రజల జీవనస్థితి గతులు మెరుగుపడాలని అన్నారు. సదస్సులో టీమాస్ ఫోరం చైర్మన్ తిరుమలి, కన్వీనర్ రాష్ట్ర నేతలు జాన్ వెస్లీ, ప్రముఖ అభ్యుదయ కవయిత్రి జ్వలిత, తదితర జిల్లాకు చెందిన కుల, సామాజిక సంఘాల నేతలు పాల్గొన్నారు..

అలరించిన గద్దర్ ఆటపాట

టీ మాస్ ఫోరం జిల్లాసదస్సు సందర్భంగా గురువారం భక్తరామదాసు కళాక్షేత్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రజాయుద్ధ నౌక గద్దర్ వేషధారణతోపాటు ఆయన నిర్వహించిన ఆట, పాట, ఆకట్టుకున్నాయి. గద్దర్ గురువారం ప్యాంటుతో ఇన్‌షర్ట్‌తో కనిపించారు. ఈ సందర్భంగా గద్దర్ నిర్వహించిన మనువాద సంస్కృతి రూపకం, తదితర పాటలు అలరించారు. విమలక్క సైతం పలు అభ్యుదయ గీతాలను ఆలపించారు.





మాట్లాడుతున్న విమలక్క, హాజరైన ప్రజలు

రామయ్యకు ఘనంగా నిత్య కల్యాణం

భద్రాచలం: స్వామివారికి నిత్య కల్యాణ మండపంలో నిత్య కల్యాణం సంప్రదాయబద్దంగా నిర్వహించారు. అంతకు ముందు స్వామి వారిని నిత్య కల్యాణ మండప వేదిక వద్దకు తీసుకురాగా సహస్రనామార్చన తొలుత నిర్వహించారు. అనంతరం నిత్య కల్యాణ ప్రక్రియలో భాగంగా విశ్వక్సేన పూజ, పుణ్యాహావచనం, కంకణదారణ, యజ్ఞోపవీతధారణ, యోక్త్రబంధనం, కన్యాదానం, జీలకర్రబెల్లం, మాంగల్యధారణ, బ్రహ్మముడి, తలంబ్రాలు, వేద ఆశీర్వచనం నిర్వహించారు.



కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

మరుగుదొడ్లు లేకపోతే ప్రభుత్వ పథకాలు నిలిపేస్తాం :ఎంపీడీవో

జూలూరుపాడు: మరుగుదొడ్లను నిర్మించుకోకపోతే ప్రభుత్వ పథకాలను నిలిపివేస్తామని, అందరూ తమ ఇళ్లలో మరుగుదొడ్లను నిర్మించుకోవాలని ఎంపీడీవో బి.భారతి తెలిపారు. తన కార్యాలయంలో గురువారం ఆమె విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వ పథకాలు పొందుతున్న లబ్ధిదారుల ఇళ్లలో మరుగుదొడ్లు లేకుంటే తక్షణమే వారు పొందుతున్న పథకాలను ఆపేస్తామన్నారు. నెలాఖరుకు మాచినేనిపేటతండా, కరివారిగూడెంలో మరుగుదొడ్ల నిర్మాణాలను వందశాతం పూర్తిచేసి బహిరంగ మలవిసర్జన రహిత గ్రామాలుగా ప్రకటించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ నెల 10వ తేదీ నుంచి 15 వరకు గ్రామాలలో స్వేచ్ఛా వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు.

చోరీకి గురైన వడ్లబస్తాలు స్వాధీనం

కొత్తగూడెం క్రైం: చోరీకి గురైన వడ్లబస్తాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. చుంచుపల్లి మండలం గరీబ్‌పేటకు చెందిన బోడ రవి తన ఇంట్లో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు బస్తాల చోరీకి పాల్పడ్డారు. ఈ మేరకు రవి టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. గురువారం అదే గ్రామానికి చెందిన పాశం రమేష్ అనే వ్యక్తి వడ్ల బస్తాలను అమ్మకానికి తరలిస్తుండగా సమాచారం అందుకున్న ఎస్‌ఐ కొండ్రు శ్రీనివాస్ అక్కడికి చేరుకుని 52 బస్తాల వడ్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు రమేష్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐతోపాటు సిబ్బంది ఉన్నారు.

మీజిల్స్‌రుబెల్లా లక్ష్యం 2.66 లక్షలు

- వ్యాక్సిన్ పంపిణీకి 3,595 కేంద్రాల ఏర్పాటు
- ఆర్‌బీఎస్‌కే కో - ఆర్డినేటర్ పోటు వినోద్

జూలూరుపాడు: వైద్యశాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా 2.66 లక్షల మంది చిన్నారులకు మీజిల్స్ రుబెల్లా వ్యాక్సిన్‌ను అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇప్పటికే వాటికి సంబంధించిన ప్రణాళికలను రూపొందించామని ఆర్‌బీఎస్‌కె జిల్లా కో- ఆర్డినేటర్ పోటు వినోద్ తెలిపారు. గురువారం ఆయన జూలూరుపాడు పీహెచ్‌సీని సందర్శించారు. మండలంలో డీవార్మింగ్ డే సందర్భంగా విద్యార్థులకు, యుకుకులకు ఆల్‌బెండోజోల్ మందు బిళ్లలను అందించారా లేదా అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడారు. మిజిల్స్ రుబెల్లా టీకాలను 17న ప్రభుత్వం లాంఛనంగా ప్రవేశపెడుతుందని, తొమ్మిది నెలల నుంచి 15 ఏళ్ల లోపు అందరికీ ఈ వ్యాక్సిన్‌ను అందజేస్తామన్నారు. చిన్నారులకు వ్యాక్సిన్‌ను అందించేందుకు 3,595 కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు. అంగన్‌వాడీ, ప్రభుత్వ పాఠశాలలు, పీహెచ్‌సీలలో ఈ కేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారు. సెప్టెంబర్ 25వరకు ఈ కార్యక్ర మాన్ని నిర్వహిస్తామన్నారు. ఇప్పటికే ఈ కార్యక్రమంపై ఏఎన్‌ఎలకు, హెల్త్ సూపర్ వైజర్లులకు అవగాహన కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో ఇమ్యూనైజేషన్ జిల్లా ప్రోగ్రామ్ అధికారి నాగభూషణం, వైద్యుడు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.


జూలూరుపాడు పీహెచ్‌సీలో వైద్య వివరాలు తెలుసుకుంటున్న వినోద్

బహిరంగ విసర్జన రహితంగా పాల్వంచ

- మునిసిపాలిటీ ఇన్‌చార్జ్ కమిషనర్ భాస్కర్‌గౌడ్

పాల్వంచ టౌన్: స్వచ్ఛ తెలంగాణలో భాగంగా పాల్వంచ పట్టణాన్ని స్వచ్ఛపాల్వంచగా తీర్చిదిద్దే ప్రయత్నంలో భాగంగా పట్టణాన్ని బహిరంగ మల విసర్జన రహిత పట్టణంగా (ఓడీఎఫ్) ప్రకటించినట్లు మునిసిపల్ ఇన్‌చార్జ్ కమిషనర్ బి. భాస్కర్‌గౌడ్ తెలిపారు. మునిసిపల్ కార్యాలయంలో అధికారులతో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ విషయంలో అభ్యంతరాలు, సలహాలు, సూచనలను ఎవరైనా 25 లోగా రాత పూర్వకంగా మునిసిపాలిటికి పంపవచ్చన్నారు. ప్రస్తుతం పట్టణంలో మరుగుదొడ్ల సమస్య లేదని, స్వచ్ఛభారత్ కింద మరుగుదొడ్లు లేని 2,237 గృహాలకు దొడ్లు నిర్మించామన్నారు. ఎల్‌ఆర్‌ఎస్ నిధులు కోటి రూపాయలు, ప్రభుత్వ నిధులు రూ. 1.34కోట్లు మొత్తం రూ. 2. 34కోట్లు ఈ పథకానికి అందాయన్నారు. మరుగుదొడ్లు లేని వారు ఉంటే దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ శ్రీదేవి, టీపీవో వర ప్రసాద్, ఆర్‌వో ప్రకాశ్, సీనియర్ అసిస్టెంట్లు అంకుషావలి, ఎల్‌వి. సత్యనారాయణ, టీపీఎస్ శ్రీనివాస్, సూరిబాబు, శ్రీరామ్, మెప్మా సీవో ఉపేందర్, సీహెచ్. వీరయ్య, ఎ. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న భాస్కర్‌గౌడ్

కార్మిక హక్కులు కాపాడేది మేమే: బీఎంఎస్

ఆంధ్రజ్యోతి, కొత్తగూడెం: సింగరేణిలో కార్మిక సమస్యలు పరిష్కరించడం లోను, వారి హక్కులను కాపాడటంలో పని చేసే ఏకైక సంఘం సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ (బీఎంఎస్) అని జేబీసీసీఐ సభ్యుడు లట్టి జగన్మోహన్ అన్నారు. గురువారం సంఘ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి కార్మికసంఘాలు వ్యక్తిగత ప్రయోజనం కోసం మాత్రమే పని చేస్తున్నాయని ఆరోపించారు. ఎన్నికల సమయంలో మాయమాటలు చెప్పి గెలిచిన తర్వాత కార్మికుల సమస్యలు గాలికొదిలేసి ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కోలిండియాలో కార్మికుల పిల్లలకు, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ చేస్తున్నా సింగరేణిలో గెలిచిన సంఘాలు పట్టించుకోవడం లేదన్నారు. క్యాడర్ స్కీం, మెరుగైన విద్య, వైద్య అన్ని విషయాల్లో గెలిచిన కార్మిక సంఘాలు విఫలం చెందాయన్నారు. ఈ సమావేశంలో బీఎంఎస్ అధ్యక్షుడు చింతల సూర్యనారాయణ, ప్రధాన కార్యదర్శి మాధవ నాయక్, శ్రీనివాస్, బాబురావు, ఓదయ్య, మోహన్‌రావు,కోటి,కుమారస్వామి, చంద్రశేఖర్, కమల్‌సింగ్ పాల్గొన్నారు.

'ఉచిత విద్యుత్‌కు అనుమతించాలి'

పోస్టాఫీస్ సెంటర్: గణేష్ నవరాత్రులు సందర్భంగా ఉత్సవ మండపాల్లో ఉచిత విద్యుత్ వాడకానికి అనుమతివ్వాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతుకు గురువారంవినతి పత్రం అందజేసినట్లు బీజేపీ పట్టణ అధ్యక్షుడు యెర్రా కామేష్ తెలిపారు. ఇందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు ఈ అవకాశాన్ని కల్పించేలా కృషి చేస్తామని హామీనిచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పడాల భాస్కర్, మహేంద్ర శంకర్, ఆదిమూల రాములు, నోముల రమేష్, బంటు నరేందర్, కందుల విష్ణు పాల్గొన్నారు.

బకాయి బిల్లులు చెల్లించాలి: ఏఐటీయూసీ

కొత్తగూడెం టౌన్: అంగన్‌వాడీ కేంద్రాల బకాయిలు తక్షణమే చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కంచర్ల జమలయ్య కోరారు. గురువారం ఐసీడీఎస్ పీడీ కార్యాలయం వద్ద అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆరు నెలలుగా ఆరోగ్య లక్ష్మి, ఇంటి అద్దెలు, గ్యాస్ తదితర బిల్లులు చెల్లించకుండా అధికారులు జాప్యం చేస్తున్నారని, దీంతో సిబ్బంది అప్పులుచేసి కేంద్రాలను నడిపించాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు.ఈ సమావేశంలో అసోసియేషన్ జిల్లా కార్యదర్శి గోనె మణి, నాయకురాళ్లు ప్రమీళ, రూప, కనకమ్మ, సుజాత, కౌసల్య, పద్మ పాల్గొన్నారు.

సినిమాలు

కొత్తగూడెం

- దుర్గా: ఫిదా
- పూర్ణ: గౌతమ్‌నంద
- పరమేశ్వరి: మాయామార్
- విశ్వరూప: వాసుకి
- మహేశ్వరి: దర్శకుడు

పాల్వంచ

- వెంకటేశ్వర ఫిదా
- వేణుగోపాల్ నక్షత్రం
- శాంతి గౌతమ్‌నంద

ప్రధాన ఆసుపత్రి

సూపరింటెండెంట్
డాక్టర్ జనార్దన్ 8008553195
శుక్రవారం డ్యూటీ డాక్టర్
రామ్‌కుమార్

గ్యాస్ సమాచారం

కొత్తగూడెం ఇండియన్ గ్యాస్ గోడౌన్ నుంచి 10న గ్యాస్ బుక్ చేసుకున్న వారికి 17న సిలిండర్ అందజేస్తారు.
గ్యాస్ ఆన్‌లైన్ బుకింగ్
9848824365

రైతు బజార్ ధరలు

కిలోకి (రూ.ల్లో)			
టమోట	50	క్యాబేజీ	30
పచ్చిమిర్చి	50	ఉల్లిగడ్డలు	15
వంకాయ	40	(రైతుబజారు)	
బెండకాయ	40	గోరుచిక్కుళ్లు	30
కాకరకాయ	40	చామగడ్డ	50
బోడకాకర	180	అలుగడ్డ	20
బీరకాయ	30	క్యారెట్	80
దొండకాయ	15	తెల్లవంకాయ	30
చిక్కుళ్లు	40	తోటకూర	4
దోసకాయ	20	కొత్తిమీర	20
సొరకాయ	12	చుక్కకూర	3
		బచ్చలకూర	3

పోలీస్ సమాచారం

- డీఎస్పీ 9440795310
- వన్‌టౌన్ సీఐ 9440795314
- టు టౌన్ సీఐ 9440904304
- త్రీ టౌన్ సీఐ 9440904305
- ఓఎస్‌డీ 9440795302

నులిపురుగుల నివారణతో రుగ్మతలు దూరం

చిన్నారులు, యువతీ,యువకుల్లో నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని గురువారం డివిజన్ వ్యాప్తంగా నిర్వహించారు. మూడు నుంచి 19 ఏళ్ల వయస్సున్న అందరినీ గుర్తించి.. వారికి ఆల్‌బెండజోల్ మాత్రలను అందించారు. ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు ఊరూరా తిరిగి మాత్రలు పంపిణీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అందించారు.




కొత్తగూడెం, జూలూరుపాడు, సీతంపేట బంజరలో నులిపురుగుల నివారణ మాత్రలు వేస్తున్న ఆరోగ్య సిబ్బంది

కొత్తగూడెం టౌన్: చిన్నపిల్లల్లో నులి పురుగులు నివారించగలిగితే రుగ్మతలు తొలగి సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని అంగన్‌వాడీ కేంద్రం టీచర్ శారద పేర్కొన్నారు. ఈ మేరకు కూలీలైన్ అంగన్‌వాడీ కేంద్రం-15లో గురువారం ఆల్‌బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. 13, 26 కేంద్రాల్లోనూ మాత్రలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కవిత, షబానా, ఆయాలు పాల్గొన్నారు.

జూలూరుపాడు: డీ వార్మింగ్‌డేను పురస్కరించుకొని విద్యార్థులకు, యువతి, యువకులకు వైద్యశాఖ ఆధ్వర్యంలో నులిపురుగుల నివారణ మందులను గురువారం పంపిణీ చేశారు. జూలూరుపాడులోని కస్తూర్బా బాలికల పాఠశాలల్లోని బాలికలకు వైద్యురాలు గీత మందు బిల్లలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భోజనానికి ముందు విద్యార్థులు చేతులను శుభ్రంగా కడుక్కొని తినాలని సూచించారు. మళ్లీ 23న మాత్రలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎంలు, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సుజాతనగర్: సుజాతనగర్ పీహెచ్‌సీ పరిధిలో 11, 168 మంది పిల్లలకు నులిపురుగుల నివారణ మాత్రలు అందించామని 12 సబ్ సెంటర్లలో 95శాతం పూర్తి చేసినట్లు వైద్యాధికారి సువర్ణ తెలిపారు. గురువారం అన్ని పాఠశాలలో ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లోని పిల్లలందరికి మందులు అందించామన్నారు. చేతులు శుభ్రంగా కడిగేలా, మరుగుదొడ్లు ఉపయోగించేలా పిల్లలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఇవో దుర్గా ప్రసాద్, హెచ్‌ఎస్. నాగమణి దేవమ్మ, శ్రీనివాస్, హరిసింగ్ తదితరులు పాల్గొన్నారు.

- చిన్న పిల్లల్లో నులిపురుగులను నివారిస్తే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని సీతంపేట బంజర పాఠశాల హెచ్‌ఎం మాలోత్ గునిరాం తెలిపారు. పాఠశాలలో విద్యార్థులకు నులి పురుగుల నివారణకై ఆల్‌బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయిని స్వరూప భవాని, ఎఎన్‌ఎంవీరమ్మ, ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

నిబంధనలను పాటించకుంటే మధ్యాహ్న కార్మికులపై చర్యలు: ఎంఈవో

జూలూరుపాడు: మధ్యాహ్న భోజన ఏజెన్సీలు నిర్వహిస్తున్న కార్మికులు ప్రభుత్వ నిబంధనలు పాటించకపోతే కార్మికులపై చర్యలు తప్పవని ఎంఈవో వెంకట్ అన్నారు. కార్మికులకు వంట నిర్వాహణ పై అవగాహన కల్పించేందుకు గురువారం జూలూరుపాడులోజరిగిన సమావేశంలో భోజనం తయారీ, పరిసరాల శుభ్రత తదితర అంశాలపై ప్రొజక్టర్ ద్వారా అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. నిర్దేశించిన మెనూ ప్రకారం భోజన పదార్థాలను అందించాలన్నారు. ఈ సందర్భంగా కార్మికులు వేతనాలు రాక ఇబ్బందులు పడుతున్నామని, వాటిని నెలనెలా అందిస్తే.. ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యార్థులకు భక్షజన పదార్థాలను అందింస్తామని ఎంఈఓకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం విజయ్‌కుమార్, ఉపాధ్యాయులు భాస్కర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మట్టి విగ్రహాల తయారీలో విద్యార్థుల సృజన

కొత్తగూడెం అర్బన్: మట్టి వినాయక విగ్రహాల తయారీలో విద్యార్థులు సృజన చాటారు. విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీసేందుకు సింగరేణి మహిళా డిగ్రీ కళాశాలలో గురువారం ఏర్పాటు చేసిన బంక మట్టితో వినాయకుల బొమ్మల తయారీ వర్క్‌షాపులో విద్యార్థులు విగ్రహాలు తయారు చేశారు. రాష్ట్ర ఎన్‌జీసీ పరిశీలకుడు బోస్‌కే విద్యాసాగర్, ఎన్‌జీసీ జిల్లా కో ఆర్డినేటర్ ఎస్.. చలపతిరాజు ఆధ్వర్యంలో మట్టి వినాయకుల తయారీపై విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. మట్టి విగ్రహాల ఆవశ్యకతను వివరించారు. పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు వివిధ డిజైన్స్‌తో బంకమట్టితో విగ్రహాలు తయారు చేశారు.


విద్యార్థులు తయారుచేసిన మట్టి విగ్రహాలు

స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్ల పరిశీలన

ఆంధ్రజ్యోతి, కొత్తగూడెం: సింగరేణి కార్పొరేట్ ఆధ్వర్యంలో కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో నిర్వహించే 71వ స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లను గురువారం జీఎం (పర్సనల్-వెల్ఫేర్,సీఎస్ఆర్) మసూద్ ముజాహిద్ పరిశీలించారు. ఈ వేడుకల్లో గౌరవ కవాతు వందనం (మార్చ్ ఫాస్ట్) ఆహూతులను అలరించే సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనలుంటాయన్నారు. సంబంధిత అధికారులకు ఏర్పాట్లు తగు సూచనలిచ్చారు. డీజీఎం (పర్సనల్) బీఆర్. దీక్షితులు, పర్సనల్ మేనేజర్లు ఇ. జేమ్స్, రమేష్, డిప్యూటీ పీఎం వైవీఎల్. వర ప్రసాదరావు, ఎస్ఎస్ఓ వర ప్రసాద్, ఇతర అధికారులు హెచ్. లక్ష్మీనారాయణ,ప్రభాకర్, కె. వర ప్రసాదరావు, డి. సుందర్‌రాజు తదితరులు పాల్గొన్నారు.


ఏర్పాట్లను పరిశీలిస్తున్న అధికారులు

ప్రభుత్వానికి ప్రజాస్వామ్యంపై గౌరవం లేదు

● కేంద్ర మాజీమంత్రి బలరాం నాయక్

పాల్వంచ: ప్రజాస్వామ్యం పట్ల ప్రభుత్వానికి ఏమాత్రం గౌరవం లేదని మాజీ కేంద్ర మంత్రి బలరాం నాయక్ అన్నారు. కేటీపీఎస్ కార్మికుడు నాగేశ్వరరావు ఆత్మహత్య ఆందోళనలో పాల్గొన్న మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావును పోలీసు లు అరెస్టు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. గురువారం పాల్వంచలోని వనమా వెంకటేశ్వరరావు స్వగృహానికి వచ్చి ఆయనను పరామర్శించారు. ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై తిరుగుబాటు తప్పదన్నారు.


బలరాంనాయక్‌తో మాట్లాడుతున్నవనమా

ఆర్ఐలు బాధ్యతల స్వీకరణ

జూలూరుపాడు: ఇద్దరు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు గురువారం బాధ్యతలు తీసుకున్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం నుంచి కళావతి, బంతీరామ్ బదిలీ కావడంతో వారి స్థానంలో చుంచుపల్లి రెవిన్యూ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న ఎం.రవి ఆర్ఐ- 1గా, కూసుమంచి మండలంలో వీఆర్‌వోగా పనిచేస్తున్న వీరభద్రం ఉద్యోగోన్నతిపై ఆర్ఐ-2గా నియమితులయ్యారు. కాగా చుంచుపల్లిలో పనిచేస్తున్న ఆర్ఐ భూక్యా శంకర్‌ను జూలూరుపాడులో సీని యర్ అసిస్టెంట్‌గా నియమించి, బదిలీ చేశారు. శంకర్ బాధ్యతలు తీసుకునేందుకు కార్యాలయానికి వచ్చిన సమయంలో కలెక్టరేట్ నుంచి అందిన సమాచారం మేరకు ఆయన బాధ్యతలు చేపట్టకుండానే వెళ్లిపోయారు.

సీపీఎస్‌ను రద్దు చేయాలని ప్రదర్శన

జూలూరుపాడు: ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇబ్బందిగా మారిన సీపీఎస్‌ను రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని కొనసాగించాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో గురువారం జూలూరుపాడులో ప్రదర్శన నిర్వహించారు. పాపకొల్లు క్రాస్ రోడ్డు నుంచి చంద్రుగొండ క్రాస్ రోడ్డు మీదుగా తహసీల్దార్ కార్యాలయం వరకు సాగింది. తహ సీల్దార్ జక్కని స్వర్ణకు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడారు. ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో పలు పోరాటాలను చేపడుతున్నప్పటికి ప్రభుత్వం, అధికారులు స్పందించకపోవడం శోచనీయమని ఆయన అన్నారు. సీపీఎస్‌ను రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని కొనసాగించే వరకు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు బి.రాజు, ఎస్.వెంకటేశ్వర్లు, జి. నాగేశ్వరరావు, వై.వీరస్వామి, దేవేందర్, హెచ్. నరసిం హారావు, యుగేందర్, హర్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.


ఉపాధ్యాయ సంఘాల ప్రదర్శన

మహిళలకు స్వావలంబన అభినందనీయం

నవభారత్(పాల్వంచ): నవభారత్ ఒకేషనల్ సంస్థ ఆధ్వర్యంలో మహిళలు స్వశక్తితో ఎదిగేందుకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాలు అభినందనీయమని జిల్లా పరిశ్రమల శాఖ అధికారులు అప్పారావు, పృధ్విరాజ్ అన్నారు. శిక్షణతో మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నారు. నవభారత్ ఒకేషనల్ ఆధ్వర్యంలో శిక్షణ పూర్తిచేసుకున్న పలువురికి గురువారం వారు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈకార్యక్రమంలో నవభారత్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్‌మూర్తి పలు వురు అధికారులు పాల్గొన్నారు.

బాల్య వివాహాల నియంత్రణకు కృషిచేయాలి

జూలూరుపాడు: బాల్య వివాహాల నియంత్రణకు అందరూ కృషి చేయాలని ఐసీడీఎస్ కొమ్ముగూడెం సెక్టార్ సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి కోరారు. కాకర్ల అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం గ్రామ స్థాయి బాలల సంరక్షణ కమిటీ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బాల కార్మికులతో వెట్టి చాకిరి, బాల్య వివాహాలపై చర్చించారు. ఎవరైన చిన్నారులను పనిలో పెట్టుకుంటే.. కేసు నమోదు చేస్తామన్నారు. ఈ సమావేశంలో సర్పంచ్ బి.దశరధ, ఏఎన్ఎం రాజమ్మ, అంగన్‌వాడీ టీచర్లు నాగమణి, సుశీల తదితరులు పాల్గొన్నారు.

ఇందిరాక్రాంతి పథం వీవోఏలను గుర్తించాలి: సీఐటీయూ

పాల్వంచ రూరల్: వీవోఏలను ప్రభుత్వం గుర్తించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక స్రీశక్తి భవనం ఎదుట గురువారం ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా సీఐటీయూ పట్టణ కార్యదర్శి గూడెపూరి రాజు మాట్లాడారు. ఇందిరాక్రాంతి పథం లో 20సంవత్సరాల నుంచి గ్రామ దీపికలుగా పనిచేస్తున్న వారున్నారన్నారు. గ్రామ దీపికలను తొలగించేందుకు ప్రభుత్వం పూనుకుంటోందన్నారు. ఆ ఆలోచన విరమించి.. గ్రామదీపికలకు గౌరవ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పనిచేసిన కాలానికి వేతనాలు చెల్లించాలని ఏపీఎంను కోరారు. ఈ కార్యక్రమంలో వీవోఏలు భద్రమ్మ, రోజారాణి, ఉమ, పద్మ, గౌతమి, వెంకట్‌రాజేశ్వరి పాల్గొన్నారు.


ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

ప్రభుత్వ వైద్యుడిగా సోమరాజుదొర

పాల్వంచ రూరల్: పాల్వంచ ప్రభుత్వ వైద్యశాల వైద్యుడిగా ఎస్.సోమరాజు దొర గురువారం విధుల్లో చేరారు. సోమరాజు గతంలో జగన్నాథపురం ప్రభుత్వ వైద్యశాలలో పనిచేశారు. అక్కడి నుంచి ఉస్మానియాలో సర్జన్ పూర్తిచేశారు. కొంత కాలంగా స్థానిక వైద్యశాలలో సర్జన్ లేకపోవడంతో రోగులు ప్రైవేటు వైద్యశాలలను ఆశ్రయిస్తున్నారు. ఇక అటువంటి పరిస్థితి రాదని డాక్టర్ సోమరాజుదొర తెలిపారు.


పరీక్షలు నిర్వహిస్తున్న సోమరాజుదొర

పెద్దమ్మతల్లికి సువర్ణ పుష్పార్చన


అమ్మవారికి సువర్ణపుష్పార్చన చేస్తున్న దృశ్యం

పాల్వంచ రూరల్: పెద్దమ్మతల్లి ఆలయంలో గురువారం 108సువర్ణపుష్పాలతో అమ్మవారికి వైభవంగా పుష్పార్చన చేశారు. అమ్మవారికి హారతి, మంత్ర పుష్పార్చన, నివేదన ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తు లు అమ్మవారిని దర్శించుకుని, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

తిరుమల సంకీర్తనలో పాల్వంచ భక్తులు

పాల్వంచ: విశ్వహిందు ధర్మ ప్రజాపరిషత్, టీటీడీ ఆధ్వర్యంలో తిరుమలలో నిర్వహించిన ఆఖండ నామసంకీర్తనలో పాల్వంచ భక్తులు పాల్గొన్నారు. రెండురోజుల పాటు జరిగిన ఈఆఖండ నామసంకీర్తనకు పాల్వంచ హరే శ్రీనివాస సంకీర్తన భజనమండలి సభ్యులు 15 మంది హాజరయ్యారు. స్వామివారి ప్రసాదాలతో పాటు పారితోషికాన్ని అందజేశారు. కార్యక్రమంలో భజనమండలి అధ్యక్షులు కంచర్ల విమల, గురూజీ బోని లక్ష్మీనారాయణ, సర్వేశ్వ రరావు, పుల్లయ్య, వెంకన్న, దోలత్ రాము, బాబు, పద్మావతి, నవీన్, బాస్కర్,లక్ష్మీ,పద్మావతి పాల్గొన్నారు.

త్రిశక్తి మాతగా ముత్యాలమ్మతల్లి

పాల్వంచ టౌన్: పాల్వంచ గాంధీనగర్‌లో శ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయంలో శ్రావణమాస ఉత్సవాల్లో భాగంగా గురువారం ముత్యాలమ్మ తల్లి భక్తులకు త్రిశక్తి మాతగా దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో హజరై అమ్మవారికి మొక్కులను చెల్లించుకున్నారు. పూజారి జి. భాస్కర్ దాస్ ఆధ్వర్యంలో పూజలను నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త గంగపూరి నాగేశ్వరరావు, కొత్తపల్లి సోమయ్య తదితరులు పాల్గొన్నారు.


మొక్కులు తీర్చుకుంటున్న భక్తులు

ఆంధ్రజ్యోతి ఇల్లెందు
13
శుక్రవారం 11 ఆగస్టు 2017

స్వాతంత్ర్య వేడుకలను విజయంతం చేయాలి

ఇల్లెందుటౌన్: సింగరేణి ఇల్లెందు ఏరియాలో నిర్వహించే 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని ఇల్లెందు ఏరియా జీఎం కందుకూరి లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక జీఎం కార్యాలయంలో ఏరియా అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రతీఒక్క కుటుంబం వేడుకల్లో పాల్గొనాలని కోరారు.

ఇల్లెందు సినిమాలు

కళాంజలి - ఫిదా
లలిత్ కళామందిర్ - జయ జానకి నాయక
శ్రీ సీతారామ - నేనే రాజు నేనే మంత్రి

మూడోరోజూ అదే తీరు..!

● తూతూ మంత్రంగా రెవెన్యూ గ్రామసభలు ● నీరుగారుతున్న లక్ష్యం

ఇల్లెందురూరల్: రెవెన్యూ గ్రామసభలు తూతూ మంత్రంగా కొనసాగుతున్నాయి. అధికారుల ప్రచార లోపం మూలంగా రెవెన్యూ గ్రామసభలకు రైతులు కనబడటం లేదు. ముందస్తుగా సమాచారం ఇవ్వకపోవడంతో గ్రామసభలు వెలవెలబోతున్నాయి. మూడురోజులుగా ఇల్లెందు మండలంలో జరుగుతున్న రెవెన్యూ గ్రామసభలకు స్పందన లేకపోవడంతో గ్రామసభలకు వచ్చిన అధికారులకు పాలుపోవడంలేదు. గురువారం మండలంలో సుదిమళ్ల పంచాయతీ హన్మంతులపాడు, చల్లసముద్రం పంచాయతీ ధనియాలపాడు, రొంపేడ్ పంచాయతీల్లో ముందస్తుగా రెవెన్యూ అధికారులు గ్రామాల్లో టంకా వేయించలేదు. దీంతో రైతులకు గ్రామసభపై సరైన సమాచారం లేకపోవడం గ్రామసభలకు రైతులు హాజరుకావడంలేదని పలువురు ఆరోపిస్తున్నారు. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న భూసమస్యలు, పేర్ల మార్పులు, చేర్పులు, అనేక రకాల సమస్యలు స్థానిక రెవెన్యూ గ్రామసభల్లోనే అధికారులు పరిష్కరించాల్సి ఉంది. రెవెన్యూ అధికారుల తీరుమూలంగా లక్ష్యం నీరుగారుతుందని పలువురు ఆరోపించారు. సుదిమళ్ల పంచాయతీ, చల్లసముద్రం పంచాయతీ ధనియాలపాడు జరిగిన గ్రామసభకు స్థానిక తహసీల్దార్ శ్రీనివాసులు హాజరైన రైతులు తక్కువ మొత్తంలో హాజరుకావడంపై స్థానిక రెవెన్యూ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. తమకు ముందస్తు సమాచారం లేకపోవడంతోనే గ్రామసభలకు రాలేకపోతున్నామని పలువురు రైతులు పేర్కొంటున్నారు. రైతులంతా వ్యవసాయ పనుల్లో బిజీగా ఉన్నారని ముందస్తుగా సమాచారం ఇవ్వాలని పలు పార్టీల నాయకులు కోరుతున్నారు.


రికార్డులు పరిశీలిస్తున్న తహసీల్దార్ శ్రీనివాసులు, అధికారులు

నులిపురుగుల నివారణతో..
పిల్లల ఆరోగ్యం పదిలం

నులిపురుగుల నివారణ దినంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య

టేకులపల్లి: నులిపురుగుల నివారణతోనే పిల్లల ఆరోగ్యం పదిలంగా ఉంటుందని, నివారణ మాత్రలు తప్పనిసరిగా పిల్లలందరికి వైద్య సిబ్బంది అందించాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య సూచించారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా గురువారం మండలంలోని కస్తూర్బా, బీసీ బాలికల గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు నులిపురుగుల మాత్రలు అందించారు. ఈ సందర్భగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నులిపురుగుల మూలంగా చిన్నారులు రోగాల భారీన పడుతున్నారన్నారు. నులిపురుగుల నివారణకు బాల, బాలికలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు లక్కినేని సురేందర్‌రావు, కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపాల్ ఉషా, ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

ఇల్లెందుటౌన్: పట్టణంలోని 9వ వార్డు లోగల మామిడిచెట్ల పాఠశాల విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలను గురువారం ఇల్లెందు ప్రభుత్వ వైద్యశాల వైద్యులు డాక్టర్ రమేష్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పరిశుభ్రత పాటించే విధంగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కృషి చేయాలన్నారు. పలు అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది భిక్షపతి తోపాటు ఏఎన్ఎంలు పాల్గొన్నారు.


విద్యార్థులకు మాత్రలు అందిస్తున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య

మరుగుదొడ్లు నిర్మించుకోవాలి

● స్వచ్ఛ వారోత్సవ కార్యక్రమంలో ఎంపీడీవో కనకదుర్గ ● కొల్లాపురంలో ప్రదర్శన

ఇల్లెందురూరల్: ఇంట్లో మరుగుదొడ్డి ఉంటే రోగాలు దరిచేరవని, నిర్మించుకోవాలని ఎంపీడీవో కనకదుర్గ, సుదిమళ్ల సర్పంచ్ చీమల నాగరత్నమ్మ, ఐకేపీ ఏపీఎం కామిశెట్టి దుర్గారావు పేర్కొన్నారు. గురువారం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఆధ్వర్యంలో కొల్లాపురం గ్రామంలో మహిళలు ఇంటింటికి మరుగుదొడ్డి నిర్మించుకోవాలని ప్రదర్శన నిర్వహించారు. అనంతరం మరుగుదొడ్ల నిర్మాణంలో అందరం భాగస్వాములం కావాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మరుగుదొడ్లు లేకపోవడంతో మల విసర్జన ఆరుబయటే చేయడం మూలాన అనేక రోగాలు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సుదిమళ్ళ గ్రామపంచాయతీ కార్యదర్శి షర్మీల, ఎంపీటీసీ చీమల గోపాల్, వార్డు సభ్యురాలు సుగుణ, సుగుణయ్య, ప్రధానోపాధ్యాయులు నాగు, మండల కో ఆప్షన్ సభ్యులు జానీ, సీసీలు నర్సింహరావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మండలంలోని చల్లసముద్రం, కొమరారం, రొంపేడ్ 21ఫిట్ ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణం, బహిరంగ మల విసర్జన స్వచ్ఛ వారోత్సవాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మహేష్, రజియా, ప్రధానోపాధ్యాయులు పిల్లి శ్రీనివాసరావు, శారద, కోటేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

టేకులపల్లి: ప్రతీ ఇంట్లో మరుగుదొడ్డి తప్పనిసరిగా ఉండాలని జడ్పీటీసీ సభ్యుడు లక్కినేని సురేందర్‌రావు పిలుపునిచ్చారు. బహిరంగ మలవిసర్జన నుంచి స్వేచ్ఛ వారోత్సవం సందర్భంగా గురువారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉంటేనే గ్రామాభివృద్ధి జరుగుతుందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ అంజంరాజు, ఎంపీడీవో వరప్రసాద్, ఏపీవో ప్రమీల, ఈవోఆర్డీ రమాదేవి, గ్రామ పంచాయితీ సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.


ప్రదర్శన నిర్వహిస్తున్న దృశ్యం

సుదిమళ్ల గురుకులంలో ఇగ్నైట్ ఫెస్ట్

ఇల్లెందురూరల్: సుదిమళ్ల గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో విద్యార్థులకు గురువారం జిల్లా స్థాయి పోటీలను నిర్వహించారు. జిల్లాలోని గుండాల, ఇల్లెందు, దమ్మపేట, కిన్నెరసాని, కొత్తగూడెం, మణుగూర్, భద్రాచలం, అన్నపురెడ్డిపల్లి, ఇల్లెందు ఎనిమిది గిరిజన గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్, జనరల్ నాలెడ్జ్, కల్చరల్ తదితర అంశాలపై పోటీలు నిర్వహించారు. జిల్లాస్థాయిలో ఇగ్నైట్ ఫెస్ట్ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులను అందిస్తున్నట్లు ఇల్లెందు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్. పద్మిణి తెలిపారు.


పరీక్ష రాస్తున్న విద్యార్థులు

‘ఓడీఎఫ్’గా మునిసిపాలిటీ

మునిసిపల్ చైర్‌పర్సన్ మడతరమ, కమిషనర్ రవి

ఇల్లెందుటౌన్: ఇల్లెందు మునిసిపాలిటీలో పారిశుధ్య చర్యల్లో భాగంగా స్వచ్ఛభారత్‌లో నిర్మించిన మరుగుదొడ్లు 100శాతం పూర్తయ్యాయని త్వరలోనే స్వచ్ఛ ఇల్లెందుగా ప్రకటించనున్నట్లు మునిసిపల్ చైర్‌పర్సన్ మడతరమా పేర్కొన్నారు. గురువారం మునిసిపల్ కార్యాలయంలో ఓడీఎఫ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూ ఇల్లెందు మునిసిపాలిటీలోని వివిధ వార్డుల్లో సుమారు 1200 మరుగుదొడ్లు నిర్మించినట్లు తెలిపారు. నిర్ణీత కాలంలో మరుగుదొడ్లు పూర్తిచేయడేగాక బిల్లులు కూడా చెల్లించినట్లు తెలిపారు. స్వచ్ఛ ఇల్లెందుగా ప్రకటించేందుకు పట్టణ ప్రజలు సహకరించారని తెలిపారు. ఈ సమావేశంలో మునిసిపల్ కమిషనర్ ఎం. రవిబాబు, ఐసీడీఎస్ సీడీపీవో దయామణి, మునిసిపల్ డీఈ బోజ్యానాయక్, మెప్మా పీఆర్పీ యశోధ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రమ

‘హక్కుల సాధనకు మహిళలు ఉద్యమించాలి’

ఇల్లెందుటౌన్: మహిళలు తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాలని భారత మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీ పిలుపునిచ్చారు. గురువారం ఇల్లెందులో సీపీఐ అనుబంధ మహిళా సమాఖ్య ఇల్లెందు పట్టణ, మండల మహాసభ జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలకు చట్టసభల్లో 50శాతం రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టకుండా పాలకవర్గాలు అడ్డుకుంటున్నాయని ఆరోపించారు. మహిళల హక్కులను కాలరాసే విధంగా ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని వెల్లడించారు. టీఆర్ఎస్ ప్రభుత్వం మహిళా వ్యతిరేక విధానాలనే అవలంబిస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు ఈసం రమ, జిల్లా నాయకులు బోళ్ళ సూవర్ణ, జే. నాగలక్ష్మీ, మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు కీర్తి స్వప్న, శ్రీలక్ష్మీ, దేవరకొండ సుమతి, బందం లక్ష్మీ, మేరిపద్మ పాల్గొన్నారు.



ఆందోళన చేస్తున్న మహిళా నాయకులు

నిందుతులపై చర్యలు తీసుకోవాలి

ఢిల్లీలో ఐఏఎస్ కూతురును కారులో వెంబడించి వేధించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఈసం రమా, మున్నా లక్ష్మీలు డిమాండ్ చేశారు. గురువారం ఇల్లెందు పట్టణంలోని పాతబస్టాండ్ సెంటర్‌లో ప్రభుత్వ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మహిళలపై వేధింపులు, అత్యాచారాలు పెరిగిపోతున్నప్పటికీ ప్రభుత్వాలు, పాలకులు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

‘క్రైస్తవులను ఎస్సీ జాబితాలో చేర్చాలి’

ఇల్లెందుటౌన్: దళిత క్రైస్తవులను ఎస్సీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేస్తూ గురువారం ఇల్లెందులోని ఆర్సీఎం చర్చి, సీఎస్ఐ చర్చిలో క్రైస్తవులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. అనంతరం కొత్తగూడెంలో కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతుకు చర్చి ఫాదర్లు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా చర్చిల ఫాదర్లు ఇషాకర్, కొమరవెల్లి జోసఫ్, సంఘం సభ్యులు గుమ్మడి విద్యాసాగర్, దయాకర్, బాలస్వామి, జోజి, జాన్, ఆగ్నేషమ్మ, రత్తమ్మ, ఏలియా, జీ. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

అనాథాశ్రమం మూసివేత

ములకలపల్లి: ములకలపల్లి మండల పరిధిలోని పూసుగూడెం పంచాయతీ కొమ్ముగూడెంలో అనుమతిలేని దయానిలయం అనాథ ఆశ్రమాన్ని గురువారం స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారులు తనిఖీలు చేసి మూసివేశారు. కార్యక్రమంలో డీసీపీవో శివ కుమారి, సోని, సూపర్‌వైజర్ సీత, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఘనంగా ‘తీజ్’

టేకులపల్లి: లంబాడాల సాంప్రదాయ పండుగ తీజ్‌ను గురువారం మండల కేంద్రంలోని భీంసింగ్ తండాలో నంగారాభేరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొమ్మిది రోజులుగా నానపెట్టి పెంచిన నారు బుట్టలను మహిళలు నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా లాలునాయక్, బాలు, హుస్సేన్, లక్ష్మణ్, పాల్గొన్నారు.


నిమజ్జనానికి తరలి వెళ్తున్న మహిళలు